NEET (UG) - 2023 లో
2115 పైగా మెడికల్ సీట్లు
నారాయణ విద్యాసంస్థలు www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
హైదరాబాద్ : fb.com/vaartha
15-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 135 పేజీలు : 10+4 వెల : 6.50

NEET (UG) - 2023
ఆలిండియా టాప్ మార్కులతో నీట్ చరిత్రను తిరగరాసిన నారాయణ
నీట్ 2023 లో టాప్ మార్కులు సాధించిన నారాయణ విద్యార్థులు
715 720 · 1 ALWAYS NO.1 · 712 720
నారాయణ విద్యాసంస్థలు www.narayanagroup.com

# నారాయణ విద్యాసంస్థలు-ఇండియా

## ప్రతి ముగ్గురులో ఒకరికి మెడికల్ సీటు..
## డాక్టర్ కలలు నెరవేరే ఏకైక చోటు - నారాయణ...

NEET 2023 **1** ALWAYS NO.1

2115 మంది డాక్టర్లని భారతదేశానికి సగర్వంగా అందిస్తోంది నారాయణ

**715** / 720 — ARNAB PATI* App. No. 230410584268

**712** / 720 — SHASHANK* App. No. 230410815258

**710** / 720 — G GIRI VARSHITHA App. No. 230411255763

**710** / 720 — LAKSHMI RASMITHA G App. No. 230411287064

**710** / 720 — SURYA PRATAP MISHRA* App. No. 230410072103

**710** / 720 — ANMOL RAWAT* App. No. 230410334609

**710** / 720 — MEGH DHIRAJ C* App. No. 230410759721

**710** / 720 — PRAGATA GHOSH* App. No. 230410006129

NEET 2023లో **2115** పైగా మెడికల్ సీట్లు

నీట్ 2023 ఫిజిక్స్ & కెమిస్ట్రీలో 99 పర్సెంటైల్ పైగా సాధించిన నారాయణ విద్యార్థులు **472**

నీట్ 2023 బయాలజీలో 99 పర్సెంటైల్ పైగా సాధించిన నారాయణ విద్యార్థులు **396**


## NEET-2023 లో అన్ని కేటగిరిలో 100 లోపు ర్యాంకులు సాధించిన నారాయణ విద్యార్థులు

| Rank | Name | App. No. |
|---|---|---|
| 3 | PIYUSH JHA* | 230410882637 |
| 4 | SHASHANK SINHA* | 230410815258 |
| 7 | PRANJAL SINGH* | 230410699884 |
| 8 | PRAGATA GHOSH* | 230410006129 |
| 8 | ANKITA MANDAL* | 230410416872 |
| 12 | ESWAR VENKAT N | 230410697476 |
| 12 | JORIGE KAVYANJALI | 230410117291 |
| 15 | ARNAB PATI* | 230410584268 |
| 19 | HARIOM GAUTAM* | 230410455222 |
| 19 | BISWAJEET BEHERA* | 230411090083 |
| 19 | ARNAB PATI* | 230410584268 |
| 20 | SHASHANK SINHA* | 230410815258 |
| 24 | BHANUSANKAR M | 230410723870 |
| 25 | SURYA PRATAP MISHRA* | 230410072103 |
| 31 | PRAGATA GHOSH* | 230410006129 |
| 35 | SURYA PRATAP MISHRA* | 230410072103 |
| 37 | G GIRI VARSHITHA | 230411255763 |
| 38 | LAKSHMI RASMITHA G | 230411287064 |
| 47 | MEGH CHHABDA* | 230410759721 |
| 51 | G GIRI VARSHITHA | 230411255763 |
| 51 | NEEHARIKA NAIDU M | 230411226393 |
| 51 | VENKATA SAI SREE Y | 230410624013 |
| 52 | LAKSHMI RASMITHA G | 230411287064 |
| 53 | ANMOL RAWT* | 230410334609 |
| 55 | ALEKHYA DEVI GARA | 230410446645 |
| 56 | KHARCHE RUCHA | 230410003425 |
| 57 | S.SOWRYA SRI SRUTHI | 230411151846 |
| 62 | MEGH CHHABDA* | 230410759721 |
| 68 | SHIVAM KUMAR ROY | 230410001654 |
| 69 | ANMOL RAWT* | 230410334609 |
| 79 | RAVI TEJA ANNEPU | 230410396123 |
| 80 | MOHIT JAIN | 230411398622 |
| 85 | MANI DEEP REDDY CH | 230411100789 |
| 88 | PIYUSH JHA* | 230410882637 |
| 89 | SHIVAM KUMAR ROY | 230410001654 |
| 93 | SYED FARHAT K | 230411125847 |
| 97 | YASHVI GARG* | 230410113603 |




మెడికల్ సీట్లకు అర్హత సాధించిన విద్యార్థుల సంఖ్య
**11259**

గత రెండు సంవత్సరాలలో ఓపెన్ కేటగిరీలో 1000 లోపు నారాయణ ర్యాంకుల వృద్ధి




### MARKS BASED CONCESSIONS FOR LONGTERM 2023 COACHING

| MARKS IN NEET 2022 | % OF CONCESSIONS IN TUITION FEE | MARKS IN NEET 2022 | % OF CONCESSIONS IN TUITION FEE |
|---|---|---|---|
| 460 & Above | 90% | 420-429 | 50% |
| 450-459 | 80% | 410-419 | 30% |
| 440-449 | 70% | 400-409 | 20% |
| 430-439 | 60% | 380-399 | 15% |


## NEET LONGTERM NEW BATCH CLASSES COMMENCE ON 23-06-2023

Call: 1800 102 3344 SUBSCRIBE www.narayanagroup.com

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

drusya

# అన్ని కేటగిరీలలో ఆలిండియా ర్యాంకులు సాధించిన నారాయణ విద్యార్థుల మార్కులు







స్థలాభావం వలన మిగిలిన అందరి మార్కులు ప్రకటించలేకపోతున్నాం

## తల్లిదండ్రుల్లారా గమనించండి ! నారాయణలో చేరకముందు, నారాయణ లాంగ్‌టర్మ్‌లో చేరిన తరువాత మార్కుల వ్యత్యాసాన్ని గమనించండి

| NAME | NEET-2023 నారాయణలో లాంగ్ టర్మ్ తరువాత | NEET-2022 నారాయణలో లాంగ్‌టర్మ్ ముందు | DIFF MARKS |
|---|---|---|---|
| P S KRISHNA AMRUTH | 644 | 241 | 403 |
| C BORRA CHITRA | 600 | 353 | 247 |
| TUSHARA REDDY A | 542 | 308 | 234 |
| A.DURGANANDA REDDY | 555 | 323 | 232 |
| AKUMALLA.ABHIGNA | 553 | 324 | 229 |
| MUKKAMALLA DEVI | 602 | 380 | 222 |
| CHERLAPALLY SANJAY | 550 | 330 | 220 |
| E.VINOD GOUD | 517 | 306 | 211 |
| M LAKSHMIKANTH | 583 | 379 | 204 |
| P.AKSHARA | 531 | 332 | 199 |
| A.ASHOK KUMARA | 627 | 437 | 190 |
| PULI.GAUTAMI | 503 | 313 | 190 |
| B.SRISHARAN | 531 | 345 | 186 |
| G.TEJA CHANDRA REDDY | 521 | 335 | 186 |
| GANDHE DEEKSHITHA | 512 | 336 | 176 |
| BURANI.JAVALI | 521 | 347 | 174 |

| NAME | NEET-2023 నారాయణలో లాంగ్ టర్మ్ తరువాత | NEET-2022 నారాయణలో లాంగ్‌టర్మ్ ముందు | DIFF MARKS |
|---|---|---|---|
| C SHANMUKH AVINASH | 555 | 387 | 168 |
| C ROHITH KUMAR | 557 | 391 | 166 |
| MOIN KHAN MD | 576 | 412 | 164 |
| PURVA DIXIT | 643 | 481 | 162 |
| PONNAM.SHRUTHI | 532 | 370 | 162 |
| MD MUDASSIR | 680 | 520 | 160 |
| ADE.SAI VARDHAN | 519 | 361 | 158 |
| T SOUMYA | 539 | 382 | 157 |
| G.SAHITHI | 563 | 407 | 156 |
| SHAIK MADIHA T | 540 | 385 | 155 |
| P.SURYA SRI | 540 | 385 | 155 |
| CHANDAN REDDY. RAVI | 530 | 377 | 153 |
| NUTHI ESHWAR | 523 | 370 | 153 |
| Y RAMYA YEDURURI | 652 | 506 | 146 |
| DODDAKA JAHNAVI | 561 | 424 | 137 |
| K KEERTHI CHANDANA | 534 | 420 | 114 |

Many More...

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

# నారాయణ విద్యాసంస్థలు-ఇండియా

మెడి'కల' నిజం
NEET లో శ్రీచైతన్య ర్యాంకులు 20,658
మెడికల్ సీట్స్ సాధించగలిగే శ్రీచైతన్య ర్యాంకులు 8973+
శ్రీచైతన్య విద్యాసంస్థలు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 135 పేజీలు : 10+4 వెల : 6.50

IIT-JEE కి గేట్‌వే
శ్రీచైతన్య విద్యాసంస్థలు

Infinity Learn BY SRI CHAITANYA
NEET-2023 ఫలితాలు
38 Years of Excellence 1986-2023

ఒక గొప్ప ప్రణాళిక, క్రమబద్ధమైన శిక్షణ వల్లే
ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1st ర్యాంక్ శ్రీచైతన్యకు సాధ్యమైంది

NTA ప్రకారం.. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 20 లోపు ర్యాంకులు
మన తెలుగు రాష్ట్రాల్లో ఒక్క శ్రీచైతన్యకు తప్ప... మరెవ్వరికీ లేవు!

Sri Chaitanya School Student
720/720 MARKS
"ఫిజిక్స్ పై నాకున్న భయాన్ని పోగొట్టటం వల్లే నాకీ ఫస్ట్ ర్యాంక్ సాధ్యమైంది"
All-India Open Category 1 RANK
B.VARUN CHAKRAVARTHI
H.T. No.1205120175

Sri Chaitanya School Student
715/720 MARKS
"ప్రోగ్రామును, టీచర్ చెప్పింది ఫాలో అవ్వటం వల్లే నాకీ సక్సెస్"
All-India Open Category 9 RANK
VARUN S
H.T. No. 4102030633

715/720 MARKS
"సిల్లీ మిస్టేక్స్ వెంటనే సరిదిద్దారు. అందుకే టాపర్ కాగలిగాను"
All-India Open Category 14 RANK
SHASHANK KUMAR
H.T. No. 3903160532 (DLP)

Sri Chaitanya School Student
715/720 MARKS
"కష్టం లేకుండా చేశారు. ఇష్టాన్ని పెంచారు. అందుకే నాకీ ర్యాంక్"
All-India Open Category 15 RANK
GEYANTH RAGHURAM REDDY KANCHANI
H.T. No. 4201110013

700 మార్కులు ఆపైన సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు 55

NEET-2023 లో శ్రీచైతన్య ర్యాంకులు 20,658

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 200 లోపు 31 ర్యాంకులు

| RANK | Name | H.T. No. |
|---|---|---|
| 37 | SOUMYADEEP MANNA | 3903260232 (DLP) |
| 38 | VANGIPURAM HARSHIL SAI | 1205190286 |
| 40 | KANI YASASRI | 1205070271 |
| 41 | VAIBHAV SINHA | 4404010677 (DLP) |
| 45 | KAVALAKUNTLA PRANATHI REDDY | 1205100411 |
| 49 | BODEDDULA JAGRUTHI | 4201250072 |
| 57 | POTNURU ASHISH | 1205150312 |
| 65 | GILADA PRACHI | 4201050641 |
| 68 | DEVAGUDI GURU SASIDHAR REDDY | 4201170133 |
| 73 | BOKKA RAGHUVEER | 1205030808 |
| 75 | V. VENKATA VINAYA SIMHA REDDY | 1205230198 |
| 89 | SHIVAM KUMAR RAI | 1528040248 (DLP) |
| 102 | ROSHAN ANTO | 4101090087 |
| 105 | TELLA VARUN REDDY | 4219010366 |
| 112 | SINGARI ABHIRAM | 1205110434 |
| 115 | GANTA VYSHNAVI | 1205050775 |
| 119 | MUDE JYOTHILAL CHAVAN | 1205180238 |
| 121 | KAVIYARASU S | 4109060326 |
| 124 | LVNMK AKASH G | 2712310380 |
| 128 | YASHVI GARG | 3903530393 (DLP) |
| 129 | P PAVAN SIDDARTHA | 1205230190 |
| 135 | SAYALI SUNIL MAHINDRAKAR | 3905260379 (DLP) |
| 150 | PRANJAL SINGH | 3903160585 (DLP) |
| 162 | JAKKE SUDHEEKSHA | 4201500008 |
| 165 | G SESHA SAI AJAY | 2712290339 |
| 168 | VEMURI SUHIT | 4201240025 |
| 197 | ARMAN MITTAL | 2001670447 (DLP) |

మెడికల్ సీట్స్ సాధించగలిగే శ్రీచైతన్య విద్యార్థులు 8973+

NEET లాంగ్‌టర్మ్
శ్రీచైతన్య 'వైద్య-2024'
ఇక కఠినమైన ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రశ్నలపై పట్టు సాధిద్దాం రండి!
ప్రోగ్రామ్ ప్రత్యేకతలు
- Long-Term Programలో మొదటి 3 నెలలు Physics, Chemistry లపై Special focus
- Physics, Chemistryలలో numerical solving abilities increase చేయడం కోసం 25 conceptual tests
- NEET Long-Term first phaseలో critical chapters పై deep focus

ADMISSIONS OPEN

ఆలిండియా ఓపెన్ కేటగిరీ 100 లోపు 16 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరీ 1000 లోపు 110 ర్యాంకులు
శ్రీచైతన్య విద్యాసంస్థలు
ఆలిండియా ఆల్ కేటగిరీ 100 లోపు 80 ర్యాంకులు
ఆలిండియా ఆల్ కేటగిరీ 1000 లోపు 439 ర్యాంకులు

For more details & registration: 040-66 06 06 06
www.srichaitanya.net
*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice

వార్త


మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.

-లాస్కీ

# గతి తప్పుతున్న 'కార్తె'లు

వ్యవసాయంలో ఆశించిన దిగుబడులు రావాలంటే ముందన్నకావాలి,మందన్న కావాలి అన్నారు పెద్దలు. ఎంతో అనుభవంతో చెప్పిన మాటలివి. సకాలంలో సాగు చేయాలంటే వర్షాకాలానికి సంబంధించి వరుణదేవుడి దయ ఉండాలి. సకాలంలో వర్షాలు కురిస్తేనే అనుకున్నట్లు సరైన సమయంలో విత్తనాలు వేయడం కానీ, నార్లుపోయడం కానీ జరుగుతుంది. ఖరీఫ్‌సీజన్ రోహిణికార్తెలోనే మొదలవుతుంది. ఆ కార్తెలో వర్షాలు పడితే దుక్కులు దున్నడం, నారుమళ్లు తయారు చేసుకోవడంతో వ్యవసాయ కార్యక్రమాలు ఆరంభమవుతాయి. పంటలకు కార్తెబలం కూడా ఉండాలనేది రైతుల ప్రగాఢనమ్మకం. ఈసారి ఎందుకో ఏమోకానీ పంటలకు నష్టం చేసే అకాల వర్షాలే తప్ప రోహిణిలో వర్షాల జాడ కన్పించలేదు. రోహిణియేకాదు మృగశిరకార్తె కూడా దాటిపోతున్నది. రైతులు ఆకాశంవైపు ఎదురుచూస్తున్నారు. వాతావరణ శాస్త్రజ్ఞులు అదిగోఇదిగో అంటూ కాకిలెక్కలతో కాలం గడుపుతున్నారు. నైరుతి రుతుపవనాల కదలికలపై స్పష్టమైన అంచనాలు కరవవుతున్నాయి. కేరళను తాకినతర్వాత కూడా తెలుగు రాష్ట్రాలకు ఇంకా చేరుకోలేదనే చెప్పొచ్చు.ఈసారి ఖరీఫ్ ఆలస్యమవుతుందనే అంచనాలు వెలువడుతున్నాయి. సాగు ఆలస్యమయ్యేకొద్దీ రోగపీడలు ఎక్కువ అవుతాయి. అందుకే రైతులు ప్రకృతిపై ముందుగా ఎలా ఆధారపడతారో ఆలస్యమయ్యే కొద్దీ తోటిమానవుడిపై ఆధారపడక తప్పదు. అందులోనూ ముఖ్యంగా అవసరమయ్యేది వ్యవసాయానికి మూలం విత్తనాలే. ఆ విత్తనాలే కనీసం ఈసారి అయినా నకిలీ, నాసిరకం ఉండకపోవచ్చునని రైతులు ఎంతగానో ఆశపడ్డారు. ప్రభుత్వం ఆ నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులను మోసం చేయకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎంతో ముందుగానే హెచ్చరికలు జారీచేశారు. నకిలీ,నాసిరకం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులపై ఉక్కుపాదం మోపుతాం, కూకటివేళ్లతో పెకిలించివేస్తాం, పీడీచట్టాన్ని అమలు చేయడానికి కూడా వెనుకాడమని ఎన్ని ప్రకటనలు చేసినా అవేవీ అడ్డుకోలేకపోతున్నాయి. యేడాదియేడాదికి మరింత పెరిగిపోతున్నాయి.ఇప్పటికే ఈసారి భారీఎత్తున కోట్లాది రూపాయల విలువైన నకిలీ, నాసిరకం విత్తనాలు పోలీసుల దాడుల్లో పట్టుబడుతూనే ఉన్నాయి. పంపిణీ అవుతున్న వాటిల్లో పదోవంతు కూడా పట్టుబడడం లేదనేది రైతుల వాదన. ఎక్కడో ఉత్తర భారతదేశంలో తయారు చేసిన విత్తనాలు తెలుగురాష్ట్రాల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సాగుకు యోగ్యంకాదని అమ్మకాలను నిషేధించినా ఏదో ఒక రూపంలో రైతులకు అంటగడుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కూడా భారీ ఎత్తునే ఈ నకిలీ, నాసిరకం పట్టుబడ్డాయి. ఎందరినో అరెస్టుచేశారు. జైలుకు పంపుతున్నారు. అలా పోలీసులకు చిక్కి జైలుకు వెళ్లి తిరిగివచ్చిన వారు అదే వ్యాపారం ఏదో ఒక రూపంలో ఏదో ఒక పేరుతో చేస్తున్నారు. ఈసారి విత్తనాల కొరత ఉండదని పాలకులు ఎంతగాచెప్పున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. కొరత దృష్ట్యా డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని ఇష్టానుసారంగా రేట్లు పెంచుతున్నారు. ముఖ్యంగా పత్తికి సంబంధించి విత్తనాలను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 450 గ్రాముల విత్తనాల ప్యాకేట్‌కు 853 రూపాయలు ధర నిర్ణయిస్తేకొందరు దళారులు గ్రామాలో తిరుగుతూ వెయ్యి రూపాయల నుంచి రెండువేల వరకు విక్రయిస్తున్నారు. వాస్తవంగా ప్రభుత్వ అంచనాల ప్రకారం పత్తివిత్తనాల కొరతలేదు. ప్రస్తుత సీజన్‌లో అరవై లక్షల ఎకరాల వరకు పత్తి సాగు అవుతున్నదని వ్యవసాయశాఖ అధికారులు చెప్పుండగా ఇందుకు దాదాపు యాభైఎనిమిది వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయి. ప్రస్తుత మార్కెట్లో అవసరానికిమించి మొత్తం దాదాపు డెబ్బైఏడు వేల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. అయినా కొందరు కృత్రిమ కొరత సృష్టించి రేట్లు పెంచు కుంటున్నారు. దేశవ్యాప్తంగా చూస్తే భారత్‌లో మూడున్నర కోట్ల క్వింటాళ్ల నాణ్యమైన అన్ని రకాల విత్తనాలను ఉత్పత్తి చేస్తున్నట్టు ప్రచారం జరిగినప్పటికీ అందులో ఐదోవంతు కూడా అంతర్జాతీయ మార్కెట్లో అమ్మలేకపోవడానికి కారణాలు ఏమిటో పరిశీలిస్తే ఎన్నో వాస్తవాలు బయటకు వస్తాయి. అసలు ఈ విత్తనాల కంపెనీలు నాణ్యమైన విత్తనాలను ఎలా ఉత్పత్తి చేస్తున్నాయి?ఎక్కడ చేస్తున్నాయి? వారికున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమిటి? మొత్తం ఉత్పత్తి చేసిన విత్తనాలు ఎన్ని? మార్కెట్లోకి ఏమేరకు విడుదల చేస్తున్నారు? తదితర అంశాలపై సమగ్రమైన పర్యవేక్షణ కానీ, పరిశీలన కానీ జరగడం లేదని చెప్పొచ్చు. దీన్ని ఆసరాగా తీసుకొని కొన్ని కంపెనీలు పెద్దఎత్తున నకిలీ విత్తనాలు తయారు చేసి వాటిని రంగురంగుల ప్యాకెట్లో పెట్టి రైతులకు అంటగడుతున్నారు. ఒకవేళ ఈ ప్యాకెట్లు అంతర్జాతీయ మార్కెట్లోకి పంపితే ఆ దేశాల్లో అమలవుతున్న చట్టాల వల్ల మోసాలు చిటికెలో బయటపడతాయి.చట్టాలు కూడా అక్కడ చాలా కఠినంగా ఉన్నాయి. చైనా లాంటి దేశంలో వందశాతం అధికదిగుబడులు ఇచ్చే వంగడాలు రైతులకు అందుబాటులోకి తెచ్చారు. అక్కడ రైతులను మోసం చేసే నకిలీవిత్తనాల వ్యాపారులు కన్పించరు. అందుకు ఆ దేశంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరే కారణం. కానీ మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. తెలుగు రాష్ట్రాల్లో కొందరు అధికారులు, మరికొందరు నేతలు తమ చిన్న పొట్టకు శ్రీరామరక్ష అన్నట్లు వ్యవహరించడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇప్పటికైనా నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతుల ప్రాణాలు తీస్తున్న దళారులపై మాటల్లో కాకుండా చేతల్లో ఉక్కుపాదం మోపాలి.

తాను చెప్పిన మాటలపై రాజకీయవేత్తకు నమ్మకం ఉండదు కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే అతను ఆశ్చర్యపోతాడు.



చార్లెస్ డిగాల్

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్. ఆల్జర్

## ప్రజావాక్కు



### ఆస్పత్రుల్లో శుభ్రతకు పెద్దపీటవేయాలి

రాష్ట్ర ప్రభుత్వంప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నోచర్యలుతీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వఆస్పత్రిలోని కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరిమూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు,పాములకు విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్యనిమిత్తమై వస్తున్నరోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరక కూపంగా మారుతుండటం కడు శోచనీయం. బీద,బిక్కి నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు నిత్యం ఎంతో దూరప్రాంతాల నుంచి వందలాది మంది వస్తూ ఉంటారు.రోగులకు సరైనవైద్యంఅందించి, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా ఆరోగ్య సిబ్బంది తగుచర్యలు తీసుకోవాలి.

-బి. మాధు, నంద్యాలజిల్లా

### మొక్కలు నాటాలి

ప్రస్తుతం ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగిపోయింది. జనాభాపెరిగిపోవడం వల్లనివాసాలు,పంట పొలాలుఏర్పాటు చేసుకోవడానికి,విలువైన ఖనిజాలకోసం గనుల తవ్వకం మానవుడు తన స్వార్థం కోసం, విలాసాల కోసం చెట్లను నరికి వేయడం వలనఅడవులు కుదించుకుపోతున్నాయి. కొన్ని జీవజాతుల సంఖ్య చాలా తగ్గిపోయి తీవ్ర ముప్పు వాటిల్లి భవిష్యత్‌లో అవి కనుమరుగయ్యే స్థితికి చేరుకున్నాయి. ఐయుసియన్ కనుమరుగయ్యే స్థితిలో ఉన్న చాలా జంతు జాతులను రెడ్‌లిస్ట్‌లో చేర్చింది. ఇలా అడవులు కుదించుకుపోవడం వలన భూతాపం విపరీతంగా పెరిగిపోయి భవిష్యత్‌లో ఈభూమి మీద మానవ మనుగడ కూడా కష్టంఅవుతుంది.ఇలాంటి అనర్థాలు జరగకముందే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా కనీసం ఒక్కొక్కరు వంద మొక్కలైన నాటాలి.

-సురేష్, ఖానాపురం, కర్నూలు

### పెరుగుతున్న నేరాలు

నేరాలు,హత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. తమకి, తమకుటుంబానికి అన్యాయం చేశారనేకారణం వల్ల, ప్రేమ వ్యవహారాల వల్ల హత్యలు చేసి జైళ్లలో మగ్గిపోతున్నారు. కొన్ని కేసుల్లో అక్రమ సంబంధాల వల్ల కూడా హత్యలు చేస్తున్నారు.తమను పోలీసులుపట్టుకోరనేభావనతో హత్యలు చేస్తూఉండవచ్చు.కానీసెల్‌ఫోన్‌లొకేషన్, సిసికెమెరాల సహాయంతో పోలీసులు సులభంగా పట్టుకుంటారనే విషయాన్ని గుర్తించి బతకడం మంచిది.

ఎస్.కె. యాకుబ్‌పాషా, ఖమ్మం

### రైతులపై కేసు వెనక్కి తీసుకోవాలి

ప్రపంచ మొత్తానికి అన్నదాత రైతు. అలాంటి వారైనటువంటి యాదాద్రి జిల్లా రాయగిరికి చెందిన కొందరు రైతులపై ప్రభుత్వం కొన్ని రోజులక్రితం కేసులు బనాయించింది.రీజినల్ రింగ్ రోడ్డు కోసం సర్కారు సేకరిస్తున్న భూమి విషయంలో వీరు కొన్ని నెలలుగా శాంతియుతంగా ధర్నా, నిరసనలు చేయడంతో కేసు పెట్టారు. తాతముత్తాతల నుంచి వారసత్వంగా వస్తున్న కొద్దిపాటి భూమి పోతోందన్న బాధతో చుట్టుపక్కల గ్రామాలతో కలిసి పోరాటం చేశారు. వాళ్లపై కేసులు పెట్టడమంటే ప్రపంచంలోని రైతాంగాన్ని మొత్తం అవమానించడమే. అన్నదాత అభివృద్ధికి కెసిఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందంటూ ఓ పక్క చెబుతూనే రైతులకు సంకెళ్ల వేయడం చాలా బాధాకరం. కొన్ని రోజులు వాళ్లని జైల్లో పెట్టారు. అనంతరం భువనగిరి న్యాయస్థానంలో మంగళవారం హాజరుపరచగా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. వారిపై నమోదు చేసిన కేసును ప్రభుత్వం సహృదయంతో పూర్తిగా వెనక్కి తీసుకోవాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### భయం ఎందుకు?

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, వైఫల్యాలపై పత్రికల్లో అనేక కథనాలువస్తున్నాయి.అబ్బే అదేంలేదు అంతా సవ్యంగానే ఉందంటూ ప్రాజెక్టు అధికారులు వివరణ ఇస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. మరి వాస్తవాలు తెలుసుకోవడానికి ప్రధాన ప్రతిపక్షం ప్రాజెక్టును సందర్శించడానికి వస్తే పోలీసుల చేత వారిపై దౌర్జన్యం చేయించి పోలీసు స్టేషన్‌కు తరలించడం అవసరమా?ఏతప్పు లేకుంటే చూడటానికి అభ్యంతరం ఎందుకు? ఇదేం పారదర్శకత? ఇంకా అధికారులు ఇచ్చే వివరణలు నమ్మేదెలా?పాలకులు తమచేష్టల ద్వారాప్రజావిశ్వాసాన్ని రోజురోజుకు కోల్పోతున్నారని చెప్పక తప్పదు.

-గడ్డిపాటి శ్రీవాణి, పోతునూరు, ఏలూరుజిల్లా

### ఇంతకన్నా సిగ్గుచేటు ఉంటుందా?

ఆరునెలలుగా వేతనాలు అందక, దిక్కుతోచని పరిస్థితుల్లో ఒక మంత్రిగారి పేషీ ఉద్యోగులు, పేషీకి తాళం వేశారంటే రాష్ట్రంలో ఎంత అధ్వాన్న పాలన సాగుతుందో అర్థం చేసుకోవచ్చు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతిప్రభుత్వ శాఖలోనూ ఇలాంటి పరిస్థితేఉంది. కార్యాలయాలఅద్దెలు కూడా చెల్లించకపోవడంతో భవనాల యజమానులు కూడా తాళాలు వేస్తున్నారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ఉద్యోగ సంఘాల నేతలు ముఖ్యమంత్రి భజనలో తరిస్తున్నారు. మంత్రులు మాత్రం ఠంచనుగా జీత భత్యాలు అందుకుంటున్నారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగేనా?

భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగటానికి నీతిఆయోగ్ మరింత క్రియాశీలకంగా పని చేయాల్సిన అవసరం ఉంది. ఫెడరల్ స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో రాష్ట్రాల భాగస్వామ్యం పెరిగినప్పుడే భారత్ ఒక బలమైన దేశంగా ఎదగగలుగుతుంది. ఇప్పటికే భారత్ ప్రపంచ జిడిపిలో 16 శాతం వాటాని కలిగిఉంది. ఈ వాటాను 25శాతానికి పెంచడంతో పాటు అంతర్జాతీయ వ్యాపారంలో ప్రస్తుతం ఉన్న 1.7 శాతం వాటాని పెంచుకోగలిగినప్పుడే నవభారత నిర్మాణం జరుగుతుంది. ఉత్పత్తి వినియోగ ఆధారిత ఆర్థికవ్యవస్థ అయిన భారత్ ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న కొవిడ్, మాంద్య పరిస్థితులను తట్టుకుని నిల బడగలిగింది. కాబట్టి భవిష్యత్తులో భారత్ ఒక బలమైన ప్రపంచ ఆర్థిక శక్తిగా నిలబడే అవకాశం కనిపిస్తుంది.



డాక్టర్ తిరునహరి శేషు

ప్రపంచంలోనే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. చరిత్ర సంస్కృతి పరంగా కూడా భారత్ ప్రపంచంలోనే తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటుంది. ఇప్పుడు 142.86 కోట్ల జనాభాతో చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంగా ఆవిర్భవించింది. కానీ స్వాతంత్య్రం వచ్చిన ఈ 75 సంవత్సరాల కాలంలో భారతదేశం ఆర్థికపరంగా బలమైన దేశంగా ఎదగకపోవడం వలన భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే కల వాస్తవ రూపం దాల్చాక ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగానే మిగిలిపోయింది. భారత్ తరువాత స్వాతంత్య్రం పొందిన చైనా, జపాన్, సింగపూర్ లాంటి దేశాలు సాధించిన ఆర్థిక అభివృద్ధిని కూడా భారతదేశం సాధించలేకపోయిందనేది వాస్తవం. అపరిమితమైన సహజమానవ వనరుల సంపదగల భారతదేశం ఆశించిన స్థాయిలో ఎందుకు అభివృద్ధి సాధించలేకపోయింది? దీనికి ఎవరు బాధ్యులు అనే ప్రశ్నలకు సమాధానాలు రాబట్టలేకపోతున్నాం.ప్రణాళికాయుగంలో హిందూ గ్రోత్‌రేట్ (మందకొడి వృద్ధి) సగటున మూడు శాతం కంటే తక్కువ. వార్షిక వృద్ధిరేటు ఉపాధి రహిత వృద్ధి కొనసాగటమే భారతదేశ వెనుకబాటుతనానికి కారణమని రాజ్‌కృష్ణ లాంటి ఆర్థికవేత్తలు భావించారు.భారతదేశంలో రూపొందించబడ్డ ప్రభుత్వ విధానాలు లక్ష్యమార్గంలోనే ఉన్నప్పటికీ ఆ విధానాలను అమలు చేయడంలో విఫలమవటం వలన లక్ష్యాన్ని చేరుకోలేకపోయామని చెప్పిన మరొక ఆర్థికవేత్త ఎంఎల్ దంతవాలా మాటలలో నిజం లేకపోలేదు. 90వ దశకంలో ప్రపంచవ్యాప్తంగా ప్రారంభమైన స్వేచ్ఛాయుత సరళీకరణ ఆర్థిక విధానాలలో భాగంగా పూర్వపు రక్షణ బంధనాలను తెంచుకొని ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో భారత ఆర్థిక వ్యవస్థ కూడా పోటీపడి పురోగమిస్తున్న తరుణంలో 2047 నాటికి భారత్ కూడా ప్రపంచంలో ఒక బలమైన అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని భారతప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకున్నది. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ ఎనిమిదవ గవర్నింగ్ బాడీ సమావేశంలో భారత ప్రధాన మంత్రి తన సందేశంలో భారత్‌ని అభివృద్ధిచెందిన దేశంగా చూడాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. మరొక 25 సంవత్సరాల తర్వాత భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపడానికి భారత ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ ఇన్నోవేషన్ ఇంక్లూషన్ లాంటి నాలుగు 'ఐ'లతో ముందుకు వెళ్లాలనే వ్యూహాన్ని రూపొందించుకున్నట్లుగా కనబడుతుంది. అభివృద్ధి చెందిన దేశంగా కంటే ముందు భారత్ ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగటమే కాదు ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కూడా ఎదగాలి. 25 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా 18 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అయిన చైనాస్థాయికి భారత్ చేరుకోవాలంటే ఇంకా సుదూరం ప్రయాణం చేయాల్సి ఉందనే విషయాన్ని పాలకులు, ప్రజలు గమనించాలి. రాబోయే 25 సంవత్సరాలలో సంవత్సరానికి భారత్ 7.5 శాతం వృద్ధిరేటు సాధించగలిగితే 2047 నాటికి భారత్ 20ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతుందని ప్రధాన మంత్రి ఎకనామిక్ అడ్వైజర్ కౌన్సిల్ ఛైర్మన్ బిబెక్ దేబరాయ్ అభిప్రాయపడినారు. 142 కోట్ల జనాభాతో చైనాను అధిగమించి అత్యధిక జనాభా గల దేశంగా ఆవిర్భవించిన సందర్భంలో ఐక్యరాజ్యసమితి ప్రతినిధి చెప్పినట్లుగా 142 కోట్ల జనాభాని 142 కోట్ల అవకాశాలుగా మలుచుకునే ప్రణాళికలు భారత్ సిద్ధం చేసుకున్నప్పుడే భారత్ ప్రపంచంలో అత్యున్నత ఆర్థిక లక్ష్యాలను చేరుకునే అవకాశం ఉంటుంది. భారతదేశం భవిష్యత్తులో బలమైన దేశంగా ఎదగడానికి మానవ వనరులపరంగా





25 కోట్ల యువశక్తితోపాటు 15 నుండి 60 సంవత్సరాల మధ్య వయసుగల జనాభా దరిదాపు 65శాతం ఉండటం, సానుకూలమైన అంశంగానే భావించాలి. ప్రపంచీకరణ కొనసాగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ సహకారం లేకుండా ఏ ఒక్కదేశం బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగలేవు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగటానికి ప్రపంచంలోని అనేక దేశాలు తమ పూర్తి సహకారాన్ని అందించే అవకాశాలే కనిపిస్తున్నాయి. చైనా అవలంబిస్తున్న వన్ చైనా పాలసీ వలన అంతర్జాతీయ సహకారానికి ఆ దేశం దూరం జరుగుతుంటే ఇందుకు భిన్నంగా భారత్ అవలంబిస్తున్న తటస్థ విధానం వసుధైక కుటుంబ విధానం ప్రపంచవ్యాప్తంగా భారత్‌ని బలమైన దేశంగా నిలబెడుతుంది.భారత్ లాంటి అతిపెద్ద మార్కెట్ ఉన్న దేశంతో ఆర్థిక ద్వైపాక్షిక సంబంధాలను విస్తృతపరచుకోవడానికి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. రష్యాతో సహా భారత్ రూపీతో అంతర్జాతీయ వ్యాపారం చేయడానికి 18 దేశాలు ఆమోదం తెలపడం మరికొన్ని దేశాలు సిద్ధంగా ఉండటం భారత్‌కి కలిసి వచ్చే అంశమే. రష్యా తక్కువధరకే క్రూడ్ ఆయిల్ సప్లయ్ చేయడం, చౌకగా వస్తువులను తయారు చేసే దేశాలలో భారత్ మొదటిస్థానంలో ఉండటం, గ్లోబల్ ట్రేడ్‌లో ఇండియా బలపడటానికి ఎదగడానికి అవకాశం కల్పిస్తుంది. ఇటీవల జపాన్ పపువా న్యూ గినియా ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా భారత్ ప్రధానికి దక్కిన గౌరవం భవిష్యత్తు సంకేతాలకు నిదర్శనం. కీలకమైన సమయంలో జి20 దేశాల అధ్యక్ష బాధ్యతను భారత్ చేపట్టడం భారత్‌కి ప్రపంచ సహకారంలో మరొక మైలురాయిగా నిలబడుతుంది. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగటం అంటే సంపదను పోగేసుకోవటమే కాదు దేశంలో ఉన్న ఆర్థిక అసమానతలను రూపుమాపాలి. ఆక్స్‌ఫామ్ రిపోర్టు ప్రకారం దేశంలోని 40 శాతం సంపద ఒక శాతం ప్రజల చేతిలో కేంద్రీకృతమైంది. అలాగే దేశంలో బిలియనీర్ల సంఖ్య 102 నుంచి 166కి పెరిగి ప్రపంచంలోనే అమెరికా చైనా తరువాత అత్యధిక బిలియనీర్లు గల మూడో దేశంగా భారత్ నిలబడింది.మానవాభివృద్ధిసూచికలో ప్రపంచ స్థూల సంతోష సూచికలో, ఆహార ఆకలి సూచికలో ప్రస్తుతం ఉన్న ర్యాంకులను స్థాయిలను భారత్ మెరుగుపరచుకోవాలి. కింది వర్గాల ప్రజల ఆదాయాలు ఉపాధి ఉద్యోగాల కల్పన విస్తృతంగా జరిగినప్పుడే భారత్ సంపదలోనే కాదు సంక్షేమంలో కూడా అగ్రగామి దేశంగా ఎదగగలుగుతుంది. వృద్ధిరేటుని పెంచడంతోపాటు (ఐఎంఎఫ్ ప్రకారంగా ప్రపంచంలో అత్యధిక వృద్ధిరేటుని నమోదు చేస్తున్న దేశం భారత్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో 7.4 శాతం వృద్ధిరేటుని భారత్ నమోదు చేసింది) విదేశీ వ్యాపారాన్ని విస్తరించి రూపాయి విలువ పతనాన్ని ఆపి వ్యవసాయ పారిశ్రామిక సేవల రంగాలలో స్థిరమైన సమ్మిళిత వృద్ధిని సాధిస్తే భారత్ తొందరలోనే అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే అవకాశం లేకపోలేదు. భారతదేశం ప్రస్తుతమున్న ఏడువేల డాలర్లకిపైగా ఉన్న తలసరి స్థూల జాతీయోత్పత్తి నుండి 12వేల డాలర్ల స్థూల జాతీయోత్పత్తికి ఎదగటం పెద్ద కష్టమేమీ కాదు. (వరల్డ్ బ్యాంకు ప్రకారంగా 12 వేలడాలర్ల, కంటే ఎక్కువ తలసరి జాతీయ ఉత్పత్తిగల దేశాలను అధికఆదాయ దేశాలుగా భావిస్తారు) మోర్గాన్ స్టాన్లీ రిపోర్టు ప్రకారంగా చివరి దశాబ్దికాలంలో భారతదేశం గణనీయమైన అభివృద్ధిని సాధించింది.జిఎస్టీ లాంటివన్నుల వ్యవస్థ డిజిటల్ విధానం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారత ఆర్థిక వ్యవస్థని బలోపేతం చేశాయి. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగటానికి నీతిఆయోగ్ మరింత క్రియాశీలకంగా పని చేయాల్సిన అవసరం ఉంది. ఫెడరల్ స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో రాష్ట్రాల భాగస్వామ్యం పెరిగినప్పుడే భారత్ ఒక బలమైన దేశంగా ఎదగగలుగుతుంది. ఇప్పటికే భారత్ ప్రపంచ జిడిపిలో 16 శాతం వాటాని కలిగిఉంది. ఈ వాటాను 25శాతానికి పెంచడంతో పాటు అంతర్జాతీయ వ్యాపారంలో ప్రస్తుతం ఉన్న 1.7 శాతం వాటాని పెంచుకోగలిగినప్పుడే నవభారత నిర్మాణం జరుగుతుంది. ఉత్పత్తి వినియోగ ఆధారిత ఆర్థికవ్యవస్థ అయిన భారత్ ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న కొవిడ్, మాంద్య పరిస్థితులను తట్టుకుని నిలబడగలిగింది. కాబట్టి భవిష్యత్తులో భారత్ ఒక బలమైన ప్రపంచ ఆర్థిక శక్తిగా నిలబడే అవకాశం కనిపిస్తుంది. ●

# యుద్ధం ముగింపునకు ప్రపంచం చూపు భారత్ వైపు!

పిన్నింటి బాలాజీరావు

రష్యా-ఉక్రెయిన్ మధ్య హోరాహోరీగా సాగుతోన్న యుద్ధానికి అంతు ఉండట్లేదు. గత సంవత్సరం ఫిబ్రవరి 24వ తేదీన ఆరంభమైన యుద్ధం నెలల తరబడి నిరాటంకంగా కొనసాగుతూనే వస్తోంది.ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌తూర్పు ప్రాంతంలోని పలునగరాలు ధ్వంసం అయ్యాయి.వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అదేస్థాయిలో ఆస్తి నష్టంసంభవించింది. అయినప్పటికీ ఏ దేశం కూడా వెనక్కి తగ్గట్లేదు. సై అంటే సై అంటోన్నాయి. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం గురించి ప్రపంచం మొత్తం ఆందోళన చెందుతోంది. ఈ యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా ఇంధనం, ఆహార మార్కెట్లకు భారీ షాక్ ఇచ్చింది. సరఫరాను తగ్గించి, నిత్యావసరాల ధరలను మునుపెన్నడూ లేని స్థాయికి పెంచింది. క్షిపణిలతో దాడులు చేస్తున్న దేశాన్ని స్మశానంగా మార్చేస్తున్నారు.ఈ యుద్ధం గురించి ఎవరు ఏం చెప్పినా పుతిన్ మాత్రం తగ్గేదేలేదంటున్నారు. మరోవైపు జెలెన్‌స్కీ కూడా అమెరికా, యూరప్ దేశాల సహాయంతో తన శక్తికి మించి పోరాడుతున్నారు. పలు దేశాల్లో తలదాచుకుంటున్నారు. యూరప్ దేశాలు ఉక్రెయిన్ వాసులకు ఆశ్రయం కల్పిస్తున్నాయి. అటు రష్యాపరిస్థితి ఆర్థికంగా అంతకంతకూ దిగజారుతోంది. ఉన్న వనరులన్నింటినీ యుద్ధానికే ఖర్చు పెడుతుండడంతో సగటు రష్యన్ బతుకు భారంగా మారింది. ఇంత వినాశనం కొనసాగుతున్నా యుద్ధ విరమణ ప్రయత్నాలు జరగడం లేదు. యుద్ధం ఎప్పుడు ముగు స్తుందో తెలియక అటు రష్యన్లు,ఇటు ఉక్రేనియన్లు నిరాశా నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్నారు. రెండు దేశాలతోపాటు యుద్ధభారాన్ని మోస్తున్న మిగిలిన ప్రపంచమూ నిర్వేదంలో ఉంది. రష్యాకు అనధికార మిత్రదేశంగాఉన్న భారత్‌కు యుద్ధాన్ని ఆపగలిగే శక్తి ఉందని మిగిలిన ప్రపంచమంతా భావిస్తోంది. భారత్, రష్యా మధ్య ఉన్న చిరకాల సాన్నిహిత్యం రెండు దేశా లకు ఉన్న పరస్పర నమ్మకం పుతిన్, మోడీ కొనసాగించారు. ఈ నేపథ్యం దృష్ట్యా మోడీ చెప్పే పరిష్కారమార్గాన్ని పుతిన్ తప్పకుండా అంగీకరిస్తారు. రష్యాకు, చైనాకుమధ్య కూడా మంచి స్నేహమే ఉన్నప్పటికీ డ్రాగన్‌పై మిగిలిన ప్రపంచానికి నమ్మకం లేదు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీ కూడా జిన్‌పింగ్‌ను నమ్మలేరు.జెలన్‌స్కీకి అమెరికాతో ఉన్న స్నేహం, అమెరికా, చైనాకు ఉన్న విభేదాలు డ్రాగన్ మధ్యవర్తిత్వానికి ఆటంకాలుగా మారాయి.కానీ భారత్‌కు ఈ ప్రతిబంధకాలు లేవు. మనదేశానికి రష్యా,అమెరికా రెండింటితోనూ మంచి స్నేహంఉంది. అందుకే యుద్ధాన్ని ఆపగల శక్తి ఉన్నవ్యక్తిగా ఇప్పుడు ప్రపంచం మొత్తం మోడీ వైపు చూస్తోంది. రెండో ప్రపంచ యుద్ధంలో అణుదాడితో అస్తిత్వాన్నే కోల్పోయి 78ఏళ్లుగా ఆ బాధలను మోస్తున్న హిరోషిమా నుంచే శాంతి సందేశం వినిపించారు ప్రధాని మోడీ. అటువంటి హిరోషిమా వేదికగా ప్రధాని మోడీ రష్యా,ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తానని జెలన్‌స్కీకి హామీ ఇవ్వడం ఇక ఆ యుద్ధానికి ముగింపు కలుగుతుందనే ఆశ కలుగుతోంది. హిరోషిమాలో ఇటీవల జరిగిన జి7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడుజెలెన్‌స్కీ రష్యాతో యుద్ధాన్ని ముగించే శాంతి ప్రణాళికను ప్రధానిమోడీకి అందించారు. దానికి భారతదేశం ఆమోదం కోరారు. ఉక్రెయిన్‌లో పర్యటించాల్సిందిగా మోడీని ఆహ్వానించారు.75ఏళ్ల స్వతంత్ర భారతంలో పాకిస్థాన్, చైనాతో యుద్ధాలు జరిగినప్పటికీ ప్రధానంగా మనది శాంతికాముక దేశం. మిగిలిన దేశాల్లో కూడా మనకు అదే గుర్తింపు ఉంది. భారత్ శాంతినే కోరుకుంటుంది. శాంతియుతంగానే జీవిస్తుంది. యుద్ధాలు జరగకుండా ఉండేందుకు, జరుగుతున్న యుద్ధాన్ని నిలిపివేసేందుకు చేయదగిన అన్ని ప్రయత్నాలు చేస్తుంది.ఈ క్రమంలోనే రష్యా,ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు భారత ప్రధానిమోడీ ప్రయత్నాలు ప్రారంభించారు. వీలైనంత త్వరగా యుద్ధ పరిష్కారాన్ని కనుక్కోవడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అంతర్జాతీయ శాంతిపరిరక్షక ప్రయత్నాలలో ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి మిషన్లలో పాల్గొనడంద్వారా భారతదేశం నిర్మాణాత్మక పాత్ర పోషిస్తూ వస్తోంది. ఐరాస శాంతి పరిరక్షక కార్యకలాపాలకు దళాలను స్థిరంగా అందించిన సుదీర్ఘ చరిత్ర భారత్‌కు ఉంది. పైగా ప్రపంచవ్యాప్తంగా సంఘర్షణ ప్రభావిత ప్రాంతాల్లో శాంతిభద్రతలను నిర్వహించడంలో భారత్ ముఖ్యపాత్రను పోషించింది. భారతదేశం సాంప్రదాయకంగా అంతర్జాతీయ సంఘర్షణలలో అలీనవిధానాన్ని, తటస్థవిధానాన్ని అనుసరిస్తోంది. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న సంఘర్షణపై భారత ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తూ సంక్షోభాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చింది. ●

# వృద్ధుల పట్ల నిర్లక్ష్యం విలువల పతనానికి పరాకాష్ట!

బుర్ర మధుసూదన్ రెడ్డి

విశ్వవ్యాప్తంగా జనాభా పెరగడం, సగటు ఆయుర్దాయం పెరగడంతో వృద్ధుల పట్ల నిర్లక్ష్య ధోరణిలు కూడా దినదినం పెరుగుతూ వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం పడడం, హక్కుల ఉల్లంఘనలు జరగడం, చివరికి దయనీయస్థితుల్లో ప్రాణాలు పోవడం మనం తరుచుగా చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఈ మా'నవ సమాజం' పండుటాకులను పలు రకాలుగా వేధిస్తున్నది. వయోవృద్ధులను వేధించడం, హింసించడం, శారీరకంగా, మానసికంగా గాయపరచడం, నిరాదరణకు గురి చేయడం, వృద్ధుల హక్కులను కాలరాయడం, అమ్మానాన్నల్ని అనాథలుగా ఇంట్లోంచి గెంటేయడం, అనాథాశ్రమాల్లో చేర్పించడం, తిట్లు, చివాట్లు పెట్టడం, అకారణంగా అవమానించడం, వారి గౌరవానికి భంగం కలిగించడం, ఆలనా పాలన చూసుకోకపోవడం, వృద్ధులను కుటుంబ సభ్యులుగా పరిగణించకపోవడం, పలు రకాలుగా బాధించడం లాంటి పలు సన్నివేశాలు మన చుట్టూ నిత్యం జరుగుతూనే ఉన్నాయి. అపార అనుభవాల నిధులైన వయోవృద్ధుల పట్ల సమాజ నిర్లక్ష్యం నేర సమానం.హక్కుల హననం కిందకు వస్తుంది. నేడు ప్రపంచంలో జనాభాతోపాటు సగటు ఆయుర్దాయం పెరగడం, వైద్య ఆరోగ్య వసతులు పెరగడంతో వయోవృద్ధుల జనాభా కూడా క్రమంగా పెరుగుతోంది. 2030 నాటికి ప్రపంచ వయోవృద్ధుల జనాభా 1.4 బిలియన్ల వరకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. పరిశోధనా సంస్థల ఆధారంగా ఆరు శాతం వరకు వృద్ధుల వేధింపులు మాత్రమే రిపోర్టు అవుతున్నాయని, అసలు సంఖ్య అనేక రెట్లు అధికంగా ఉండవచ్చునని అభిప్రాయపడుతున్నారు. ఇండియాలో దాదాపు 13.8 కోట్ల మంది వృద్ధులు (6.7 కోట్ల మంది పురుషులు, 7.1 కోట్ల మంది స్త్రీలు) ఉన్నారని అంచనా. ఇండియాలో దాదాపు 50 శాతానికి పైగా వృద్ధులు ఏదో ఒక రకమైన వేధింపులకు, నిర్లక్ష్యాలకు లోనవుతున్నారని హెల్పేజ్ ఇండియా నిర్వహించిన సర్వే నివేదిక పేర్కొంటున్నది. కొడుకుల వేధింపులకు 35శాతం వృద్ధులు, 21 శాతం కోడళ్ల వేధింపులు, రెండు శాతం ఇరుగుపొరుగు లేదా ఇతర కుటుంబ సభ్యులు వేధిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇండియాలో 46 శాతం మంది వేధింపులకు గురవుతున్న వృద్ధులకు (సెక్షన్స్ 506, 294) చట్టపరమైన వెసులుబాటు రక్షణ పట్ల సరైన అవగాహన లేదని తెలుస్తున్నది. వేధింపులు, నిరాదరణ వలలో చిక్కిన వృద్ధుల పట్ల సమాజానికి దిశ నిర్దేశం చేయడానికి, వారి అంతరంగ ఆవేదనలు విని అర్థంచేసుకోవడానికి, వయోవృద్ధుల హక్కులను కాపాడే అవసరాలను చర్చించడానికి ప్రతి యేటా 15 జూన్ రోజున విశ్వవ్యాప్తంగా ' ప్రపంచ వృద్ధుల వేధింపుల /దుర్వినియోగ /నిర్లక్ష్య అవగాహన దినం' (వరల్డ్ ఎల్డర్ అబ్యూస్



అవేర్‌నెస్ డే) పాటించడం ఆనవాయితీగా మారింది. ఇంటర్నేషనల్ నెట్‌వర్క్ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ ఎల్డర్ అబ్యూస్' అభ్యర్థన మేరకు 2011లో ఐరాస సర్వసభ్య సమావేశం తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం (డబ్ల్యూహెచ్‌ఓ సహకారంతో) నిర్వహించడం జరుగుతున్నది. ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం 2023 నినాదంగా 'క్లోజింగ్ ది సర్కిల్' అడ్రెసింగ్ ది జెండర్ టెస్ట్ వయొలెన్స్ ఇన్ ఓల్డర్ ఏజ్ పాలసీ' లా అండ్ ఎవిడెన్స్ బేస్ట్ రెస్పాన్సెస్ అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. వయోవృద్ధుల పట్ల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, భావోద్వేగ, శారీరక, మానసిక వేధింపులు అనాదిగా జరుగుతూనే ఉన్నాయి. వృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం చొరవ చూపి వారి పట్ల జరుగుతున్న నిర్లక్ష్య ధోరణిల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడం, వేధించిన కుటుంబ సభ్యులను, సమాజాన్ని కఠిన చట్టాల అమలుతో కట్టడి చేయడం, నిరంతరం యజ్ఞంగా కొనసాగాలి. వృద్ధులు అనుభవ నిధులని, పిల్లలకు వారి మార్గనిర్దేశనం రేపటి నైతికత కలిగిన సమాజ నిర్మాణానికి గట్టి పునాది అని మరిచిపోరాదు. వృద్ధాప్యం అంటే మరో బాల్యమని, పసివాళ్ల వలె వృద్ధులను కంటికి రెప్పలా కాపాడాలని, వృద్ధుల అభిప్రాయాలకు విలువ ఇవ్వాలని నేటి డిజిటల్ స్మార్ట్ సమాజానికి అవగాహన కల్పించాలి. నాలుగు గోడల మధ్య నలుగుతున్న పండుటాకులను సంతోషంగా ఉంచడానికి మనందరం పూనుకోవాలి. వృద్ధులు సంపాదించిన స్థిరచరాస్తులను ఆస్తులను అనుభవిస్తూ వారి శక్తికి మించిన పలు పనులను అప్పగిస్తూ తల్లిదండ్రులను సైతం అకారణంగా ధూషిస్తూ, నిరాదరణకు గురిచేస్తూ, అవమానపరుస్తూ, ఒంటరిగా వదిలేస్తూ, అనాథలుగా మార్చడం సర్వసాధారణం అయింది. ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం వేదికగా విద్యాలయాల్లో వృద్ధుల పట్ల అవగాహన కల్పించడం, ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ సమావేశాలు నిర్వహించడం, వృద్ధుల హక్కులను కాపాడే సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ ప్రోత్సహించడం, వృద్ధులను హింసించే వ్యక్తులకు చట్టపరిధిలో శిక్షించడం, మీడియా ద్వారా అవగాహనను కల్పించడం,వృద్ధులకు అవసరమైన చేయూతనివ్వడం, వృద్ధుల సంరక్షణకు సంబంధించిన మౌలిక శిక్షణలు ఏర్పాటు చేయడం లాంటి పలు చర్యలు,కార్యక్రమాలు నిర్వహించాలి. పిల్లల పెంపకంలోని సంస్కారాలే వృద్ధులకు రక్షణగా నిలుస్తాయి. పిల్లల పట్ల అవ్యాజమైన ప్రేమలే వృద్ధాప్యంలో వారికి శాపంగా మారుతున్నాయి. తల్లిదండ్రుల్ని వదిలించుకోవడానికి సంతానం దురాలోచనలు చేస్తున్నది. కడదాకా కళ్లల్లో పెట్టుకొని పోషించాల్సిన కన్న కొడుకులు కాదుపొమ్మనే రోజులు వచ్చాయని వృద్ధ తల్లిదండ్రులు కూడా గమనించాలి. రెక్కలు వచ్చాక ఆస్తిపాస్తులను తీసుకొని ముసలి అమ్మానాన్నల్ని అనాథలుగా చేసి ఎగిరిపోయే సంతాన విష సంస్కృతి పెరగడం సమాజానికి శాపంగా మారుతున్నది. తండ్రిని చూసి ఆడ కూతురు, తల్లిని చూసి సుపుత్రుడు సంస్కార సుగంధాలు నేర్చుకుంటారు. అమ్మలా ఎవరూ ప్రేమించరని, నాన్నల ఎవ్వరూ కాపాడలేరని తెలుసుకొని మన వయోవృద్ధులకు మనమే ఊతకర్రలవుదాం. కడదాకా వారిని పువ్వుల్లో పెట్టి కాపాడుకుందాం. ●


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 135 పేజీలు : 10+4 వెల : 6.50


**మణిపూర్‌లో ఆగని హింస.. మరో 11 మంది మృతి** 9లో

**రాహుల్‌పై కర్ణాటకలో** పరువునష్టం కేసు

# భారీగా ఐటి దాడులు

## బిఆర్‌ఎస్ ఎంపిలు, ఎమ్మెల్యేల ఇళ్లలో ఐటి సోదాలు

ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శేఖర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు

60 బృందాలుగా వచ్చిన ఐటి అధికారులు

**జెసి బ్రదర్స్ షోరూంలోనూ విస్తృతంగా సోదాలు**



భువనగిరిలో బుధవారం ఐటి అధికారులు సోదాలు చేస్తున్న ఇల్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్14:** తెలంగాణలోని ఐటీ దాడులు కలకలం రేపుతున్నాయి. బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు లక్ష్యంగా ఈ దాడులు కొనసాగుతున్నాయి. బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేల ఇళ్లు,వ్యాపారా కార్యాలయాల్లో ఐటీ అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. బుధవారం ఉదయం ఐదు గంటల నుంచి మొత్తం 60 బృందాలతో ఐటీ అధికారులు 60 వేర్వేరు ప్రాంతాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. భువనగిరి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్‌రెడ్డి ఇల్లు,వ్యాపార కార్యాలయాల్లో ఐటీ అధికారులు సోదాలు చేశారు. నాగర్‌కర్నూల్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి చెందిన జేసీ బ్రదర్స్‌లో మాల్స్‌లోనూ,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి నివాసం, కార్యాలయాలపైనా ఐటీ అధికారులు తనిఖీలు జరిపారు. కొండాపూర్‌లోని లుంబిని ఎస్ఎల్ఎన్ స్ప్రింగ్స్ విల్లాస్‌లో ఎంపీ ఉండే ఇంటితో పాటు కార్యాలయాలపైన ఐటీ అధికారులు సోదాలు జరిపారు. సెంట్రల్ ఫోర్స్ బందోబస్తు మధ్య ఈ సోదాల ప్రక్రియ కొనసాగింది. ఫైళ్ల శేఖర్‌రెడ్డి నివాసం ఉంటున్న కొత్తపేట గ్రీన్‌హిల్స్ కాలనీలోని ఇల్లు,కార్యాలయంలో ఐటీ సోదాలు కొనసాగాయి. శేఖర్‌రెడ్డి తీర్థ గ్రూప్ పేరుతో రియల్ ఎస్టేట్, మైనింగ్,సోలార్ ఎనర్జీ, లిథియం బ్యాటరీల వ్యాపారాలు ≫7

# వైద్యానికి భారీగా నిధులు

## రెండు వేల నుంచి 12 వేల కోట్లకు పెంచాం

**నిమ్స్‌లో 'దశాబ్ది బ్లాక్'కు శంకుస్థాపన చేసిన సిఎం కెసిఆర్**



బుధవారం నిమ్స్‌లో దశాబ్ది బ్లాక్‌కు శంకుస్థాపన చేస్తున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్14:** వైద్యారోగ్య శాఖ అనేది చాలా ముఖ్యమైందని, వైద్యానికి మానవ జీవితానికి ఎడతెగని సంబంధం ఉందని, మానవజాతి ఉన్నంతకాలం వైద్యులు ఉంటారని ముఖ్యమంత్రి కల్వకంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. అప్పు ఇచ్చువాడు ఉండాలి, వైద్యులు ఉండాలని గతంలో కవులు చెప్పారని, తెలంగాణ వచ్చాక వైద్యారోగ్య శాఖ అనేది ఎంతో కీలకం అని భావించామన్నారు. 2014లో ఆరోగ్యశాఖ రూ.2100 కోట్లు కేటాయించామని, 2023-24లో రూ.12,367 కోట్లు కేటాయించామని,వైద్య రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యానికి ఇది నిదర్శనమని చెప్పారు. రెండు వేల పడకల సామర్థ్యంతో నిమ్స్‌లో నిర్మించనున్న కొత్త బ్లాక్ బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. రూ.1571 కోట్లతో 32 ఎకరాల విస్తీర్ణంలో కొత్త బ్లాక్ నిర్మాణం చేపట్టనున్నారు. కొత్త బ్లాక్ 38 విభాగాల సేవలు అందుబాటులోకి వస్తాయి. కొత్త బ్లాక్‌ను దశాబ్ది బ్లాక్‌గా నామకరణం చేశారు. వైద్య ఆరోగ్య శాఖకు సహజంగా విమర్శలే ఎక్కువగా ఉంటాయని, ప్రశంసలు తక్కువన్నారు. వైద్య శాఖ సేవలపై మరింత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యారోగ్య రంగంపై చక్కటి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గతంలో ఉస్మానియా,గాంధీ ,నిలోఫర్ వంటి దవఖానాలే దిక్కని, ఇప్పుడు వరంగల్‌లో ప్రపంచంలో లేని అద్భుతమైన హెల్త్ సిటీని కడుతున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో మరో నాలుగు హాస్పిటళ్లు కడుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజలకు ఉత్తమ సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని, కరోనా సమయంలో గాంధీ దవఖానా అద్భుతమైన సేవలు అందించిందని పేర్కొన్నారు. ప్రైవేటు హాస్పటళ్లు చేతులెత్తేసినా కరోనా రోగులను గాంధీ వైద్యులు కాపాడారని గుర్తు చేశారు. ప్రభుత్వ దవాఖానాలో సామర్థ్యానికి మించి రోగులు వచ్చినా డాక్టర్లు వైద్యం అందిస్తున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో పనిచేసే ≫7

# పోటిపడి తిర్పూర్‌లా ఎదగాలి

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 14, ప్రభాతవార్త:** వస్త్ర పరిశ్రమ బాగుకోసం...నేత కార్మికుల ఉపాది కోసం పోటీ ప్రపంచంలో ప్రపంచంతో పోటీ పడి ఒక తిర్పూర్‌లా ఎదగాలని మంత్రి కెటిఆర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బుధవారం మంత్రి కెటిఆర్, టిటిడి చైర్మన్ వైవిసుబ్బారెడ్డితో కలిసి పర్యటించారు. సిరిసిల్ల పట్టణంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ సుబ్బారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం సిరిసిల్ల పట్టణంలో చేనేత వస్త్ర వ్యాపార సంఘం నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో ఎంత మార్పు వచ్చిందో మన కండ్ల ముందు కనిపిస్తోందన్నారు. టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డితో హైదరాబాద్ నుంచి హెలిక్యాప్టర్‌లో వస్తుండగా కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్, శ్రీ రాజరాజేశ్వర జలాశయలు వాటి కింద ఉండే కాలువలు, కుంటలు, చెరువులు నిండిఉండడం చూసి తెలంగాణ సాధించిన తరువాత కెసిఆర్ ఎంత పేరువచ్చిందో... తెలంగాణను సస్యశ్యామలం చేయడంతో అంతకన్న ఎక్కువ పేరు వస్తుందని అన్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం కాటన్ సంక్షభంలో ఉందని యజమానులు చెబుతున్నారని ప్రస్తుతం పోటి ప్రపంచంలో ప్రపంచంతో పోటి పడి తిర్పూర్‌లా ఎదగాలని ఆయన అన్నారు. ఇరత రాష్టాలలో కాటన్ కేంద్రాలను యజమానులు సందర్శించి మంచి ప్రతిపాదనలు ఇవ్వాలని దీనికి అయ్యే ఖర్చు ప్రభుత్వం భరిస్తుందన్నారు. గంభీరావుపేటలో కెజీ టూ పిజీ క్యాంపస్‌ను అభివృద్ధి చేసిన మాదిరే ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ స్కూల్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలలను మన ఊరు మన బడి కార్యక్రమం కింద అభివృద్ధి చేస్తున్నామన్నారు. పక్షం రోజుల్లో మల్కపేట రిజర్వాయర్‌ను సిఎం కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంబించనున్నట్లు మంత్రి తెలిపారు. టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా హిందుదర్మ ప్రచారంలో బాగంగా కొత్త ఆలయాలను నిర్మించడం, పునరుద్దణ లాంటి కార్యక్రమాలను టిటిడి గత నాలుగేళ్లుగా చేస్తుందన్నారు. కరీంనగర్‌లో 20 కోట్లతో శ్రీ వెంకటేశ్వర ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

**గుడులు.. బడుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం**

**పక్షం రోజుల్లో మల్కపేట రిజర్వాయర్‌ను ప్రారంభించనున్న సిఎం: మంత్రి కెటిఆర్**



ఎల్లారెడ్డిపేటలో బుధవారం ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కెటిఆర్, సుబ్బారెడ్డి



# పోలీసు వలలో 'కబాలి' నిర్మాత

**కొకైన్ విక్రయిస్తూ పట్టుబడిన ఎస్‌కెపి చౌదరి**

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** టాలీవుడ్‌కు చెందిన మరో ప్రముఖుడు మాదకద్రవ్యాలు అమ్ముతూ పోలీసులకు దొరికిపోయాడు. ఇంతకు ముందు అనేక మార్లు చిన్న స్థాయి నటులు లేదా ఇతర వర్గాల వారు మాదకద్రవ్యాల కేసులో అరెస్టవగా ఈసారి ఏకంగా సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన కబాలి సినిమాకు నిర్మాతగా వ్యవ హారించిన నిర్మాత సుంకర కృష్ణప్రసాద్ చౌదరి అలియాస్ ఎస్‌కెపి చౌదరి 82.75 గ్రాముల కొకైన్‌తో పట్టుబడ్డాడు. దీంతో పాటు రెండు లక్షల ఐదువేల రూపాయల నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, ఒక ఖరీదైన కారును కూడా పోలీసులు పట్టుకున్నారు. ≫7

## సచివాలయం, కమాండ్ కంట్రోల్, యాదాద్రికి

# అంతర్జాతీయ అవార్డులు

**16న లండన్‌లో పురస్కార ప్రదానం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్14:** తెలంగాణలో ఐదు ప్రతిష్ఠాత్మక నిర్మాణాలకు అవార్డులు దక్కాయి. ఐదు నిర్మాణాలకు ఇంటర్నేషనల్ బ్యూటిఫుల్ బిల్డింగ్స్ గ్రీన్ యాపిల్ అవార్డులు దక్కాయి. అండన్‌కు చెందిన గ్రీన్ ఆర్గనైజేషన్ సంస్థ ఈ మేరకు అవార్డులు ప్రకటించింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జీ,పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, మొజాంజాహీ మార్కెట్, యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి అవార్డులు లభించాయి. ఈ అవార్డులు రావడం పట్ల సిఎం కెసిఆర్ హర్షం వ్యక్తం చేశారు. పునరుద్దరణ విభాగంలో ఎంజే మార్కెట్‌కు, వినూత్న నమూనాతో వంతెన కేటగిరీలో దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జ్‌కు అంతర్జాతీయ గుర్తింపు దక్కింది. సుందర నమూనా,వర్క్ స్పేస్ బిల్డింగ్ విభాగంలో ≫7

# విదేశీ కంపెనీ చేతుల్లోకి తెలంగాణ డేటా

## ధరణి లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ జరగాలి

**పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, జూన్ 14 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్‌ను అసెంబ్లీలో చెట్టుకు ఉరితీసినా, గల్ఫ్‌దేశాల్లో మాదిరిగా రాళ్లతో కొట్టిన తప్పులేదని అని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ రైతులందరూ కెసిఆర్, కెటిఆర్‌లను చెట్టుకు కట్టేసి, రాళ్లతో కొట్టినా తప్పు లేదంటూ తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి మాటలు అనటానికి తాము ఏ మాత్రం భయపటడం లేదన్నారు. 75 సంవత్సరాల ఏ రాజకీయ పార్టీ, రాజకీయ నాయకుడు కెసిఆర్ మాదిరిగా దోపిడికి పాల్పడటలేదన్నారు. కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ సైబర్ నేరగాళ్ల మాదిరిగా ధరణి పేరుతో తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకుంటున్నారన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశాలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ధరణి పోర్టల్ తెలంగాణ ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిందన్నారు. ధరణిపోర్టల్ వెనుకాల దొరలు, రాజులు ఉన్నారని, కెసిఆర్ దోపిడి, దొంగతనానికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని ఆరోపించారు. ధరణి దోపిడిపై శోధిస్తున్న కొద్ది కొత్త విషయాలు బయటకు వస్తున్నాయన్నారు. ప్రభుత్వ దగ్గరుండాల్సిన రెవెన్యూ రికార్డులను ధరణి పేరుతో పూర్తిగా ప్రైవేటు కంపెనీ ఐఎల్ అండ్ ఎస్ఎస్‌కు కట్టబెట్టారన్నారు. రాష్ట్రంలో భూ లావాదేవీలన్ని ధరణి పోర్టల్ ద్వారా ఐఎల్ అండ్‌ఎఫ్ఎస్ నిర్వహిస్తుందన్నారు. ఈ సంస్థ వాస్తవానికి దివాళా తీసిన కంపెనీ అన్నారు. గతంలో 90వేల కోట్లు అప్పులు చేసి బ్యాంకులను నిండా ఉంచిందన్నారు. దివాళా తీసిన కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని, ఇది ప్రభుత్వం చేసిన మొదటి తప్పు అన్నారు. ధరణి నిర్వహణపై ఐఎల్ఎఫ్ సంస్త రూ.150 కోట్ల ఒప్పందం చేసుకుందన్నారు. ఐఎల్ఎఫ్ సంస్థకు చెందిన 99శాతం వాటాను టెరాలసిసి టెక్నాలజీ అనే సంస్థ కొనుగోలు చేసిందన్నారు. 70లక్షల భూ యజమానుల వివరాలను ఐఎల్ఎఫ్ సంస్థకు విక్రయించిందన్నారు. శ్రీదర్‌రాజుకు కెటిఆర్ ఉన్నంబంధం ఏమిటని ప్రశ్నించడం లేదన్నారు. సత్యరామలింగరాజు కుమారులకు శ్రీధర్‌రాజుకు ఉన్న సంబందాన్ని కూడా ప్రశ్నించడం లేదన్నారు.
సిఎం కెసిఆర్ మూడేళ్ల కష్టపడి రూపొందించిన అంటున్నారు. ఒడిశా ప్రభుత్వం2008లో ఈ ధరణి పేరుతో ఈ ప్రాజెక్టును లాంచ్‌చేసింది. దీని నిర్వహణ కూడా ఇదేసంస్థచేపట్టిందన్నారు.ధరణి పోర్టల్‌ను ఉయోగిస్తే అంతా తప్పులతడకగా ఉందని కాగ్ రిపోర్టు ఇచ్చిందని రేవంత్‌రెడ్డిఅన్నారు. ధరణిలో ఇప్పటి వరకు 25లక్షల లావాదేవీలు జరిగాయని, దీని ద్వారా రూ.50వేల కోట్లు లావాదేశీలు జరిగినట్లు అంచనా. ఇవన్నీ ప్రభుత్వ ఖాతాలోకి వెళ్లడం లేదు, శ్రీధర్‌రాజు కంపెనీ ఖాతాల్లోకి వెళ్తున్నాన్నారు. ఓఆర్ఆర్ టెండరు వ్యవహారంలో అరవింద్‌కుమార్ పంపిన లీగల్ నోటీసులపై రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. అరవింద్‌కుమార్ లీగల్ నోటీసులను రిజిస్ట్రర్ పోస్టు ద్వారాగానీ పర్సన్ ద్వారా గానీ పంపాలన్నారు. కానీ పబ్లిక్ డొమైన్‌లో ఎలా పబ్లిష్ చేస్తారు? అని ప్రశ్నించారు. మీడియాకు ఎలా విడుదల చేస్తారన్నారు. ఉద్దేవ్యపూర్వకంగానే అరవింద్‌కుమార్ నా ప్రతిష్టను తగ్గించేలా వ్యవహరించారన్నారు. రాజకీయంగా ఇతర పార్టీలకు లాభం చేకూరేలా ప్రవర్తించారు. .
సికింద్రాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నోముల ప్రకాష్‌గౌడ్ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీభవన్‌లో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకాష్‌గౌడ్ సేవలను ఉపయోగించుకుని వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కార్యకర్తలు బస్తీ బాట పట్టి ప్రజలకు చేరువ కావాలన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించి పార్టీకి పూర్వవైభవం తీసుకొద్దామన్నారు. కాగా ఆర్ఆర్ఆర్ బాధిత రైతులకు బేడిలు వేసి భువనగిరి కోర్టుకు తీసుకొచ్చిన ఘటనపై రేవంత్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఆడబిడ్డలపై ఆకృత్యాలు చేసే దుర్మార్గులపై చర్యలు ఉండవు, మత్తు పదార్థాల మాఫియాకు శిక్షలు ఉండవు, భూ కబ్జాలు చేసేవారిపై శిక్షలు ఉండవు, బుక్కెడు బువ్వ పెట్టిన రైతుల చేతికి సంకెళ్లా? సిగ్గు అనిపించడం లేదా అంటూ ట్వీట్ చేశారు.

# ధరణి పేరుతో పేదల భూములు గుంజుకుంటున్నారు

**సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**

**ప్రభాతవార్త, నల్లగొండ:** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మనకు భవిష్యత్ లేకుండా పోయిందని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం కనగల్ క్రాస్ రోడ్డులో జరిగిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా ప్రజా సమస్యలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ధరణి పేరుతో పేద ప్రజల భూములను గుంజుకుంటున్నారని విమర్శించారు. ఇంత ఎండలో గుండెల నిండా ప్రేమతో స్వాగతం పలికిన మీకందరికి ధన్యవాదాలని తెలిపారు. నేను రాజకీయ ఉపన్యాసం చెప్పడం లేదని, మీతో మాట్లాడాలని చెబుతున్నానన్నారు. ఆదిలాబాద్ నుండి వెయ్యి కిలోమీటర్లు పాదయాత్ర చేసుకుంటూ వచ్చాను. మీలాగా అనేక మంది రైతులను, విద్యార్థులతో ఆడబిడ్డ లోనూ, అడవిలోని ఆదివాసీలతో, గిరిజనులతో, మైనార్టీలతో మాట్లాడానన్నారు. కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నామని, వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో మాకు భవిష్యత్తే లేకుండా పోయిందన్నారు. మాట్లాడాలంటే, అడగాలంటే భయం. ధరణి పేరు మీద భూమి గుంజుకుంటున్నారని విమర్శించారు. పోడు భూమి చేసుకుంటున్న గిరిజన భూమిని లాక్కుంటున్నారని గిరిజనులు పాదయాత్రలో చెపుకుంటున్నారని స్పష్టం చేశారు. ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తుంటే ఉద్యోగాలు రావడం లేదని, ఎక్కడా ఇల్లులేదు, వాకిలిలేదు, ఉపాధి పనులు చేసుకునే ≫7

# భారీ వర్షాల కారణంగా ఖమ్మం సభ వాయిదా

**బండి సంజయ్‌కుమార్**

**హైదరాబాద్, జూన్ 14 ప్రభాతవార్త:** గుజరాత్, మహారాష్ట్రలో భారీ ఎత్తున వర్షాలు వస్తుండడంతో బహిరంగ సభను వాయిదా వేసినట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ వెల్లడించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. గురువారం జరగాల్సిన ఖమ్మం ≫7



బిపర్జాయ్ తుఫాన్ ప్రభావంతో బుధవారం ముంబయి తీరంలో ఎగసిపడుతున్న అలలు

# ఐదు రాష్ట్రాలను ఊపేస్తున్న బిపర్జాయ్

**తుఫాన్ నేడు కచ్, సౌరాష్ట్ర తీరాన్ని దాటే అవకాశం**

**150 కి.మీ వేగంతో పెనుగాలులు**

**పాక్, యెమెన్, ఒమన్‌కు సైతం తాకిడి**

**47 వేల మంది సురక్షిత ప్రాంతాలకు తరలింపు**

**న్యూఢిల్లా, జూన్ 14:** బిపర్జాయ్ తుపాను అల్లకలల్లోం సృష్టిస్తోంది. 15వ తేదీనాటికి కచ్, సౌరాష్ట్ర తీరాలను దాటుతుందని గంటకు 150 కిలోమీటర్ల వేగంతో తుపాను గాలులు వీచేప్రమాదం ఉందని లోతట్టుప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాని అటు కేంద్ర హోంశాఖ రాష్ట్ర అదికారులకు ఆదేశాలిచ్చింది. ప్రధానిమోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాల ఎప్పటికప్పుడు వీటిని పర్యవేస్తున్నారు. కాగా బిపార్జాయ్ తుపాను రానురాను ఢిల్లీ, పంజాబ్, హర్యానా, వాయవ్య ఉత్తరప్రదేశ్‌లలో ఈ తుపాను ప్రభావం తీవ్రంగా ఉంటుందని అధికారులు వెల్లడించారు. తేలికపాటినుంచి ఒకమోస్తరు వర్షాలతోపాటు గంటకు 30నుంచి 40కిలోమీటర్ల వేగంతో కూడిన గాలులువీస్తాయని స్కైమెట్ వాతావరణ సంస్థ హెచ్చరించింది. క్రమేపీ అరేబియా సముద్రంలో యెమెన్, ఒమన్ దేశాలవైపు దూసుకుపోతుందని స్పష్టంచేసింది. అలాగే పాకిస్థాన్‌తోపాటుభారత్‌లోని పశ్చిమ తీరప్రాంతాన్ని ఈ తుపాను అతలాకుతలం చేస్తుందని కూడా హెచ్చరించింది. అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపర్జాయ్ తుపాన్ తీరం దిశగా ముంచుకు రావడంతో పాటు పాకిస్తాన్‌ను సైతం ≫7



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ప్రభాకర్ రెడ్డి

## ఎన్నికల ముందు బదనాం చేయడానికే..

### ఐటి సోదాలకు స్పందించిన మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక, జూన్ 14, ప్రభాతవార్త :** దుబ్బాక మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సం సందర్భంగా మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడారు. 1986 నుంచి వ్యాపారం చేసుకుంటు పది మందికి సేవ చేస్తున్నామన్నారు.ఐటి దాడులకు భయపడే వారిమి కాదు ప్రజల మధ్యఉ ంటూ వారి మనుసులను గొలిచినోళ్లమన్నారు. నా ఇంటిపై ఐటి దాడులు కొండను తవ్వి ఎలుకను పట్టిన విధంగా ఉందన్నారు. ఇవ్వన్ని ఎన్నికల ముందు మమ్మలని బదనాం చేయడానికే కొంతమంది కుట్ర పన్నుతున్నారే తప్ప మరేమి లేదని ఆరోపించారు. ఇది కేవలం బురదచల్లే ప్రయత్నం అని సమాధనం చెప్పారు.

### సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో సిఐడి మరో రికార్డు

## రెండు నెలల వ్యవధిలో 2028 ఫోన్లు బాధితులకు అందజేత

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** సెల్‌ఫోన్ల చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో, బాధితులకు న్యాయం చేకూర్చడంలో సిఐడి మరో ఘనతను అందుకుంది. కే ంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ సహకారంతో దేశ వ్యాప్తంగా ఏర్పాటైన సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ (సిఈఐఆర్)ను వాడి రెండు నెలల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు వేలకు పైగా సెల్‌ఫోన్ చోరీల మిస్టరీని ఛేధించడంతో వాటిని బాధితులకు అందచేసింది. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ మహేష్ భగవత్ బుధవారం మీడియాకు వెల్లడించారు.తెలంగాణ వరకు వస్తే ఈ పోర్టల్ గత ఏప్రిల్ నెల 13వ తేదీన ప్రారంభం కాగా దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 31 పోలీసు యూనిట్లలోని 780 పోలీసు స్టేషన్లకు సిఈఐఆర్ యూజర్ ఐడిలను ఏప్రిల్ 18వ తేదీన అందజేశారు. ఈ సందర్భంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఎంపిక చేసిన వారికి దీని అమలుకు సంబంధించి శిక్షణ ఇచ్చారు. కాగా సిఈఐఆర్ పోర్టల్‌కు రాష్ట్ర వ్యాప్త నోడల్ అధికారిగా సిఐడి చీఫ్ మహేష్ భగవత్‌వ్యవహరిస్తున్నారు. కాగా గత ఏప్రిల్‌నెల నుంచి జూన్ నెల 13వ తేదీ వరకు సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 31,292 సెల్ ఫోన్లు చోరీ లేదా మిస్సింగ్ అయినట్లు గుర్తించారు. ఇందులో గుర్తించేందుకు అవకా శం వున్నవి 5442గా తేలింది. ఇదే సమయంలో 2028 ఫోన్లను ఆయా ప్రాం తాలలో స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. మొత్తం మీద సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా సెల్‌ఫోన్ చోరీ లేదా మిస్సింగ్ కేసుల పరిష్కారం 37.26 శాతంగా వుంది. మొత్తం సెల్‌ఫోన్ రికవరిలో సైబరాబాద్‌లో 272 వుండగా, వరంగల్‌లో 163,కామారెడ్డిలో 119 వున్నాయి. కాగా సిఈఐఆర్ పోర్టల్ రాష్ట్రంలో సమర్థవంతంగా అమలులో సెక్యూరిటీ డిడిజి కె.రాజశేఖర్, డైరక్టర్ మురళీకృష్ణ, అదనపు డైరక్టర్ రాఘవరెడ్డి, సైబర్ క్రైం ఎస్‌పి లావణ్య జాధవ్ కీలకంగా వ్యవహరించారు. రాష్ట్రంలో సిఈఐఆర్ పోర్టల్ పక్కాగా అమలవుతున్నందుకు డిజిపి అంజనీ కుమార్ సిఐడి బృందాన్ని అభినందించారు.



గ్రే హౌండ్స్ రూపశిల్పి నారాయణ్ సింగ్ భాటి భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న డిజిపి అంజనీ కుమార్. చిత్రంలో గ్రే హౌండ్స్ అదనపు డిజి విజయ్ కుమార్ తదితరులున్నారు

## అధికార లాంఛనాలతో గ్రే హౌండ్స్ రూపశిల్పి భాటి అంత్యక్రియలు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** దేశంలోనే అత్యుత్తమ పోలీసు విభాగంగా గుర్తింపు పొందిన గ్రే హౌండ్స్ రూపశిల్పి నారాయణ్ సింగ్ భాటి భౌతిక కాయానికి బుధవారం అధికార లాంచానలతో మహా ప్రస్థానంలో అంత్యక్రియలు జరిగాయి. ఉమ్మడి ఎపి హయాంలో వామపక్ష తీవ్రవాదంపై పోరాటం కోసం ఏర్పాటైన గ్రే హౌండ్స్ విభాగానికి అప్పటి ఐపిఎస్ అధికారి కె.ఎస్.వ్యాస్ రూపకర్త కాగా ఆయన కుడి భుజంగా వున్న భాటి దీనికి రూపశిల్పిగా వున్నారు. గ్రే హౌండ్స్ విభాగం సాధించిన విజయాల వెనుక భాటి వ్యూహాలు ఎంతో వున్నాయి. సహస్ర సీమా బల్‌లో డిఐజిగా, యుద్ధ నిపుణుడుగా పనిచే సిన భాటిని గ్రే హౌండ్స్ ఏర్పాటు సమయంలో వ్యాస్ పిలిపించి ఈ విభాగంలో కన్సల్టంట్‌గా నియమించారు. ఈ క్రమంలోనే గ్రే హౌండ్స్‌ను అత్యుత్తమ పోరాట దళంగా రూపొందింది. అప్పటి నుంచి మూడు దశాబ్దాల పాటు ఆయన గ్రే హౌండ్స్‌కు కన్సల్‌టంట్‌గా వ్యవహరించారు. 93యేళ్ల భాటి మంగళవారం హైదరాబాద్‌లో వృద్ధాప్య సమస్యల కారణంగా మరణించారు. కాగా పోలీసు శాఖకు భాటీ చేసిన సేవలకుగానూ కేంద్రం ఆయనకు పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. తెలంగాణ డిజిపి అంజనీ కుమార్ సహా అనేక మంది సీనియర్ ఐపిఎస్‌లు ఇతర పోలీసు అధికారులు భాటీ వద్ద యుద్ధ తంత్రంలో గెరిల్లా యుద్ధంలో తర్ఫీదును పొందారు. కాగా భా టీ భౌతిక కాయానికి డిజిపి అంజనీ కుమార్ మాజీ డిజిపి మహేందర్ రెడ్డి ఎపి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ విశ్రాంత ఐపిఎస్ అధికారి అయిన గౌతం సావంగ్, గ్రే హౌండ్స్ అదనపు డిజి విజయ్‌కుమార్ సహా తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు సీనియర్ పోలీసు అధికారులు నివాళులు అర్పించారు. అనంతరం వారు భాటి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**సిఎం కెసిఆర్ సంతాపం:** ఇదిలావుండగా గే హౌండ్స్ రూపశిల్పి భాటి మృతి పట్ల సిఎం కెసిఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.వామపక్ష తీవ్రవాదంపై పోరుకు ఏర్పాటైన గ్రే హౌండ్స్‌ను అత్యుత్తమ పోరాట దళంగా తీర్చిదిద్దడం వెనుక భాటి కృషి ఎంతగానో వుందని సిఎం తెలిపారు. భాటి కుటుంబ సభ్యులకు సిఎం ప్రగాడ సానుభూతి తెలిపారు.

## విద్యుదాఘాతంతో ఇద్దరు మృతి

### పొలంలో బోరు మోటారు మరమ్మతు చేస్తుండగా ఘటన

**నిజామాబాద్, జూన్ 14, ప్రభాతవార్త :** నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండలం రేకులపల్లిలో విషాదం చోటుచేసుకుంది. పొలంలో బోరుబావికి ఉన్న విద్యుత్ మోటారు మరమ్మత్తు చేస్తుండగా షాక్ తగిలి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. వర్షాకాలం ప్రారంభం కానుండటంతో సాగుకు సన్నద్ధం అవుతున్నారు. ఇందులో భాగంగా రేకుల పల్లి గ్రామానికి చెందిన గజలక్ష్మి లక్ష్మణ్ (55) అనే రైతు తన పొలంలో బోరు మోటారు మోరాయించింది. దీనితో బోరు మోటారు మరమ్మత్తులు చేసేందుకు గ్రామపంచాయితీలో ప్రైవేటు ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్న ధరావత్ రమేష్(35)ను మంగళవారం రాత్రి తన పొలానికి తీసుకువెళ్లాడు. మరమ్మత్తుల కోసం సబ్ స్టేషన్ నుంచి ఎల్‌సీ కూడా తీసుకున్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్టార్టర్ డబ్బా తొలగిస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ ప్రసరించింది. దీనితో రమేష్, లక్ష్మణ్‌లు ఇద్దరూ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో రేకులపల్లిలో విషాదం అలుముకుంది.

# బిసిలను మోసం చేసిన పార్టీలు

### మోడీ వచ్చిన తరువాతే ఎన్‌సిబిసికి రాజ్యాంగ హోదా: ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, జూన్ 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్, ఇతర పార్టీలన్నీ బిసిలను మోసం చేశాయని, మోడి ప్రభుత్వ వచ్చాక 2014 తరువాతే ఎన్‌సిబిసికి రాజ్యాంగ హోదా వచ్చిందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ పేర్కొన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ బిసిల చాంపియన్స్ అని చెప్పే పార్టీలు, యుపిఎ, కాంగ్రెస్‌కు మద్దతును ఇచ్చి మోసం చేశాయన్నారు. 2017లో కూడా కాంగ్రెస్ పార్టీతో పాటు ఎన్‌సిబిసి బిల్‌కు వ్యతిరేకంగా ఓటేశాయన్నారు. కేంద్ర విద్యాలయాల్లో కూడా బిసిలకు రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత మోడి సర్కారుదే అన్నారు. గత ప్రభుత్వాలు బిసిలకు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్నారు. విదేశాల నుంచి వచ్చిన ముస్లింలకు బిసి హోదా బెంగాల్‌లో ఇచ్చారని, ఇది ఎన్‌సిబిసి గుర్తించిందన్నారు. హిందూ బిసిలను తాకట్టు పెట్టి ముస్లిం ఓట్ల కోసం రాజకీయాలు చేయడం కదా బిసి హోదా కోసం మత మార్చుకునే దుస్థితి వచ్చింది. వ 70 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎందుకు కులగణన చేయలేదన్నారు. కెసిఆర్ సమగ్ర కుటుంబ సర్వేచేశారని, దాన్ని అసెంబ్లీలోఎందుకు పెట్ట లేదన్నారు. ప్రజలకు సమా ధానం చెప్పాలన్నారు. ఓబిసిల మద్దతుతోనే తెలంగాణలో కూడా బిజెపి సర్కారులోకి వచ్చి ఓబిసిలకు న్యాయం చేస్తా మన్నారు. బిసి బంధు ఎందుకు ఇవ్వ లేదన్నారు. బెంగాల్, తెలంగాణ సర్కారులు హిందూ, బిసిల వ్యతిరేక మైనదని నిరూపణ అయిందన్నారు.

## తగ్గిన ఎరువుల ధరలు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:**ఎరువుల ధరల్లో తగ్గుదల చోటు చేసుకుంది. అంతర్జాతీయ విపణిలో ముడి పదార్థాల ధరలు తగ్గుతుండటమే ఇందుకు కారణం. ఇప్పటికే కాంప్లెక్స్ ఎరువులు తగ్గాయి. 20-20-0-13 కాంప్లెక్స్ ఎరువుల ధల 125 రూపాయలు తగ్గింది. జనవరి నెలలో ఈ ఎరువు బస్తా 1,450 రూపాయలు ఉండగా, ప్రస్తుతం 1,200 రూపాయలకు తగ్గింది. అలాగే రానున్న రోజుల్లో మరింత తగ్గే అవకాశం ఉందని కంపెనీలు చెబుతున్నాయి. ముడి పదార్థాల ధరలు తగ్గడంతో ఆ మేరకు కేంద్రం ఎరువులు ఉత్పత్తి కంపెనీలతో చర్చలు జరిపింది. ముడి పదార్థాల రేట్లు దిగిరావడంతో అందుకు అనుగుణంగా ఎరువుల ధరలను తగ్గించాలని విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలో ఎరువుల ధరలను తగ్గిస్తూ వాటి ఉత్పత్తి కంపెనీలు నిర్ణయించాయి. దీనికి సంబంధించి డీలర్లకు సైతం తగ్గిన ధరల ప్రకారం ఎరువులను విక్రయించాలని సూచించాయి.

## కూరగాయల ధరలకు రెక్కలు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** మార్కెట్లలో కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. ఒకవైపుఎండలు మండుతున్నట్లుగా మరోవైపు మార్కెట్‌లో కూరగాయల ధరలు కూడా మండిపోతున్నాయి. పెరుగుతున్న ధరలు మధ్యతరగతి ప్రజలను ఠారెత్తిస్తున్నాయి. నిత్యావసరాల ధరలు పెరగడంతో సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. వేసవి ఎండలతో పోటీపడుతూ కూరగాయలు, మాంసం, నిత్యావసర సరుకులధరలు మండిపోతున్నాయి. మార్కెట్‌లో క్యారెట్, బీరకాయ, బెండకాయ, టమాట, పచ్చిమిర్చి, చిక్కుడు, దొండకాయలు, వంకాయలు కిలోకు 70 రూపాయల పైనే ధరలు పలుకుతున్నాయి. బీన్స్ అయితే కిలోకు 100 రూపాయలు పలుకుతోంది. ఇక బీరకాయ, మిరపకాయలు కిలోకు 120 రూపాయలు, అల్లం, వెల్లుల్లి కిలో 200 రూపాయలకు చేరుకున్నాయి. అకాల వర్షాలు, అధిక ఉష్ణోగ్రతలు, డిమాండ్‌కు సరిపడా కూరగాయల లేకపోవడం వంటి కారణాలతో ధరలు పెరిగాయని వ్యాపారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

## అకాల వర్షాలతో.. రైతులకు పంట పరిహారం చెల్లింపు

### ఖాతాల్లో ఎకరానికి రూ.10 వేలు జమ

### 1.31లక్షల మంది రైతులకు రూ.151.46 కోట్ల విడుదల

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతాంగానికి తెలంగాణ సర్కార్ నష్ట పరిహారాన్ని చెల్లిస్తోంది. ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. గత మార్చి నెలలో 16వ తేదీ నుండి 21వ తేదీ వరకూ రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులకు వరి, మొక్కజొన్న, జొన్న, మిర్చి, వేరుశెనగ, పత్తి, కూరగాయలు, మామిడి తోటలు తదితర పంటలు భారీగా దెబ్బతిన్నాయి. ఈ మేరకు వ్యవసాయ శాఖ సర్వేలు నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో 1,30,988 మంది రైతులకు చెందిన 1,51,645 ఎకరాల మేర వివిధ పంటలకు నష్టం వాటిల్లిందని లెక్క తేల్చింది. ఈ విధంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో దెబ్బతిన్న పంటలకు 151.46 కోట్ల రూపాయల మేర పరిహారం విడుదల చేసింది. ఈ నిధులను జిల్లాల వ్యవసాయ శాఖ జిల్లాల వారీగా ఆ శాఖ సంయుక్త సంచాలకులకు పంపించింది. వీటిని పంట నష్టాలపై సర్వే చేసి ఎంపిక చేసిన రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయాలని వ్యవసాయ శాఖ సూచించింది. గతంలో పంట నష్ట పరిహారంగా చెక్కులను అందచేయగా, ఈ ప్రక్రియ జాప్యం అవుతున్నందున ప్రభుత్వం నగదు బదిలీకి ఆదేశించింది. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లాలో 12,684 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో మంగళవారం, బుధవారాల్లో పరిహారం జమ చేశారు. మిగిలిన జిల్లాల్లో రెండు మూడు రోజుల్లో జమ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

## తెలంగాణలో భారీగా పెరిగిన ఎరువుల వినియోగం

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:**తెలంగాణలో వ్యవసాయ తదితర అవసరాలకు ఎరువు వినియోగం భారీగా పెరిగింది. రాష్ట్రంలో సాగుకు విస్తీర్ణం పెరుగుతుండగా, అదే సమయంలో ఎరువుల వాడకం కూడా పెరుగుతోంది. 2021-21 సంవత్సరంలో తెలంగాణలో అన్ని ఎరువులు కలిపి 36.87 లక్షల టన్నుల వాడకం జరుగ్గా, 2021-22లో 37.06లక్షల టన్నులు, 2022-23 సంవత్సరంలో 41.22 లక్షల టన్నులకు ఎరువుల వినియోగం పెరుగుదల నమోదైంది. ఒక్క యూరియానే 2015-16 సంవత్సరంలో 12.53 లక్షల టన్నుల వినియోగం జరుగ్గా, 2021-22 సంవత్సరం నాటికి 5 లక్షల టన్నులు పెరిగి 17.53 లక్షల టన్నులకు చేరడం విశేషం. అన్ని రకాల ఎరువులూ కలిపి 2014-15 నుండి 2021-22 సంవత్సరాల మధ్య కాలంలో వీటి సరఫరా 46 శాతం చొప్పున 11.70 లక్షల టన్నులు పెరిగింది. 2018-19లో 28 లక్షల టన్నులు ఉండగా, 2021-22 సంవత్సరం నాటికి అది 37 లక్షల టన్నులకు పెరిగింది.

## పంట బకాయిలకు ధాన్యం సొమ్ము జమ

### బ్యాంకుల అడ్డగోలు వ్యవహారం

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త :** ప్రస్తుతం వానాకాలం సాగు ప్రారంభించిన రైతాంగానికి పెట్టుబడి కోసం తిప్పలు తప్పడం లేదు. ఒక పక్క రైతు బంధు సొమ్ములు విడుదల కాక, బ్యాంకులు రుణాలు ఇవ్వక పోగా, ధాన్యం అమ్ముకున్న సొమ్మును కూడా ఇవ్వకుండా బకాయిలకు జమ చేసుకోవడంతో అన్నదాతల పరిస్థితి వర్ణనాతీతంగా ఉన్నాయి. యాసంగి ధాన్యం అమ్మగా వచ్చిన డబ్బులను తీసుకునేందుకు బ్యాంకులకు వెళుతున్న అధికారులు షాక్ ఇస్తున్నారు. ఖాతాలు ఫ్రీజ్ చేసి పంట రుణాలు కడితేనే డబ్బులిస్తామని మెలికపెడుతున్నారు. ఈ విధంగా కామారెడ్డి జిల్లా లింగంపేట్‌లోని ఒక బ్యాంకు లో రైతులకు సంబంధించిన ఖాతాల్లో ధాన్యం అమ్మిన సొమ్ములు జమ అయ్యాయి. వానాకాలం సాగుకు పెట్టుబడి నిమిత్తం దాదాపు 50 మందికి పైగా రైతులు 15 రోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగతున్నా ధాన్యం సొమ్ములు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. రుణ మాఫీ కాకపోవడంతో పంట రుణాల బకాయిలు ఉండిపోయాయని, వాటిని కడితేనే ధాన్యం సొమ్ములు ఇస్తామని బ్యాంకు అధికారులు స్పష్టం చేయడంతో దిక్కుతోని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇదే విధంగా వివిధ జిల్లాల్లో బ్యాంకులు అడ్డగోలుగా వ్యవహరిస్తూ ధాన్యం సొమ్ములు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి.

## దశాబ్ది ఉత్సవాలు సరే , హామీల అమలెక్కడ?

### రైతు స్వరాజ్య వేదిక

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** సాధారణంగా 10 ఏళ్ల నిండినప్పుడు దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవడం ఆనవాయితీ అని, అయితే 9 ఏళ్లకే నిర్వహించడం చూస్తే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆనవాయితీకి భిన్నంగా ఆడంబరంగా ఉత్సవాలను నిర్వహించడం సరికాదని రైతు స్వరాజ్య వేదిక అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు రైతు స్వరాజ్య వేదిక నేతు కన్నెగంటి రవి, విసా కిరణ్‌కుమార్‌లు ఒక ప్రకటనలో దశాబ్ది ఉత్సవాలు సరేకాని ఇచ్చిన హామీల అమలు ఎక్కడని ప్రశ్నించారు. 2014, 2018లో రెండు సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని, ఈ సమయంలో ప్రజలకు అనేక రాతపూర్వక హామీలు అధికార పార్టీ ఇచ్చిందన్నారు.ఇవికాకుండా ఎన్నికల బహిరంగసభల్లో, ఇతర ప్రచార కార్యక్రమాల్లో ఇంకా అనేక వాగ్దానాలు చేసిందని తెలిపారు. ప్రధానంగా రాత పూర్వకంగా ఇచ్చిన హామీల అమలు ఏ మేరకు చేశారో చెప్పాలని నిదీశారు. వాస్తవ గణాంకాల ప్రాతిపదికన ప్రభుత్వ పాలనా తీరును ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

## హైదరాబాద్ ప్రయాణీకులకు ఆర్టీసీ షాక్

### టీ-24 టికెట్ ధర పెంపు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** వివిధ పనులపై పలు రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది ప్రయాణీకులు హైదరాబాద్ వస్తుంటారు. వీరంతా హైదరాబాద్ నగరంలో తమ పనులు చూసుకునేందుకు వీలుగా 24 గంటల పాలు ప్రయాణించేందుకు ఆర్టీసీ టీ-24 టికెట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. తాజాగా ఈ టికెట్ రేటును పెంచాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. దీనికి సంబంధించి ఉత్తర్వులను జారీ చేసింది. సాధారణ ప్రయాణీకులకు టికెట్ ధర ప్రస్తుతం 90 రూపాయలు ఉండగా, దాన్ని 100 రూపాయలకు పెంచింది. సీనియర్ సిటిజన్లకు టికెట్ ధర 80 రూపాయలు ఉండగా, అది 90 రూపాయలుగా నిర్ణయించింది. ఈ పెంచిన ధరలు ఈ నెల 16వ తేదీ నుండి జూలై 31 వరకూ అమల్లో ఉంటాయని ఆ ఉత్తర్వుల్లో వెల్లడించింది.

## సింగరేణి గుర్తింపు సంఘానికి ఆగస్టులో ఎన్నికలు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:**సింగరేణి కాలరీస్‌లో ఎట్టకేలకు ఎన్నికల ముహర్తం కుదిరింది. సింగరేణిలోని గుర్తింపు పొందిన సంఘం ఎన్నికలు అగస్టు నెలలో నిర్వహించేందుకు సంస్థ యాజమాన్యం అంగీకరించింది. హైదరాబాద్‌లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో కార్మిక సంఘాలు, సింగరేణి అధికారుల మధ్య చర్చలు జరిగాయి. గుర్తింపు సంఘం ఎన్నికలను ప్రతీ రెండేళ్లకు ఒకసారి జరపడం వల్ల దాని ప్రభావం బొగ్గు ఉత్పత్తిపై తీవ్రంగా పడుతోందని సింగరేణి అధికారులు ఆందోళన వ్యక్తం చేశాయి. ఎన్నికలకు నాలుగేండ్ల కాలానికి ఉండాలని చేసిన ప్రతిపాదకు మెజార్టీ కార్మిక సంఘాలు అంగీకారం తెలిపాయి. దీనికి సంబంధించిన అనుమతి విషయమై చీఫ్ లేబర్ కమిషనర్‌తో సంప్రదించాలని ఉభయ వర్గాలు ఒక నిర్ణయానికి వచ్చాయి.

## ఉద్యాన శాస్త్రవేత్త స్రవంతికి ఉత్తమ జాతీయ అవార్డు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** తెలంగాణలోని బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో ఉద్యాన శాస్త్రవేత్తగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న డాక్టర్ యు స్రవంతికి జాతీయ అవార్డు దక్కింది. ఉత్తమ యువ శాస్త్రవేత్త జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో గ్లిసియర్ జనరల్ రీసెర్చ్ పౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ అవార్డ్ ఆఫ్ ఎక్సెలన్స్-2023 గ్లోబల్ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ నిర్వహించిన టీచింగ్, రీసెర్చ్, పబ్లికేషన్స్ విభాగంలో ఉత్తమ యువ శాస్త్రవేత్తగా స్రవంతి జాతీయ అవార్డును అందుకున్నారు.

ఈ అవార్డు రావడం మరింత బాధ్య తలను పెంచిందని ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు.

## సర్పంచ్ నుంచి సిఎం వరకు ఎవరూ ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లడం లేదు: బూరనర్సయ్య గౌడ్

**హైదరాబాద్, జూన్ 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సర్పంచ్ నుంచి సిఎం వరకు ఎవరూ ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లడం లేదని మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్ ధ్వజమెత్తారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోన ప్రభుత్వ వైద్య వెలుగులు జిమ్మితే పంటి, కంటి నొప్పికి సిఎం కెసిఆర్ ఢిల్లీకి ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రం లోని ప్రైవేటు ఆసుపత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారయన్నారు. 56వాతం డెలివరీలు ప్రైవేటు ఆసుపత్రులలో ఎందుకు జరగుతున్నాయని ప్రశ్నించారు. రాష్ట్రంలోన ఆయుష్మాన్ భారత్‌ను ఎందుకు అమలు చేయడం లేదన్నారు. కెసిఆర్ కిట్స్, న్యూట్రిషన్ కిట్స్ నిధులు కేంద్ర ప్రభుత్వానివే అన్నారు. వరంగల్ నిమ్స్ ఆసుపత్రుల కోసం భూములను కుదువపెట్టారన్నారు. తెలంగాణ స్టేట్ సూపర్ స్పెషాలిటీ కార్పోరేషన్ ఏర్పాటు చేసి భూములు కుదువపెట్టి రాష్ట్ర ప్రభుత్వం అప్పులు తీసుకుంటుందన్నారు.

## రూ.12లక్షల అక్రమ మద్యం పట్టివేత: ఐదుగురు నిందితుల అరెస్టు

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 14, ప్రభాత వార్త:** దాదాపు 12 లక్షల విలువైన మద్యాన్ని గోవా నుండి తెచ్చి నగర శివారులో అక్రమంగా విక్రయిస్తున్న ఐదుగురు ముఠా సభ్యులను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్న సంఘటన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. నారపల్లిలోని ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎక్సైజ్ డీసీపీ డేవిడ్ రవికాంత్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ నెల 13 వ తేదీన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు బోడుప్పల్‌లోని బంగారు మైసమ్మ దేవాలయం వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా టీవీఎస్ జూపిటర్ స్కూటీపై వెళ్తున్న ఆలగండ జగదీశ్వర్ (54) తనిఖీ చేయగా రెండు లీటర్ల సామర్థ్యంగల పది సిగ్నేచర్ వీస్కీ మద్యం బాటిళ్లు లభ్యమయ్యాయి.విచారణ చేపట్టగా మరి కొందరు పేర్లను వెల్లడించాడు. దీంతో బోడుప్పల్‌లో నివాసం ఉంటున్న పున్న బాల్‌రాజ్‌తో పాటు సిద్దిపేట్‌కు చెందిన తాళ్లపల్లి హారికృష్ణను అదుపులోకి పోలీసులు తీసుకొని ప్రశ్నిచగా బోడుప్పల్‌లో నివాసంఉంటున్న బాలరాజ్ వద్ద ఐ 20 కారులో ఐదు బ్యాగుల్లో మద్యం బాటిళ్లు లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. విలేకరుల సమావేశంలో మల్కాజ్‌గిరి ఎక్సైజ్ అధికారి అరుణ్‌కుమార్, అసిస్టెంట్ అధికారి ముకుంద్ రెడ్డి, సీఐ మల్లయ్య, ఎస్సై ఆకుల శ్రావణి, కానిస్టేబుళ్లు ఎన్. అశోక్, మక్బూల్, ఎన్. వెంకట్ రెడ్డి, పి. రాఘవేందర్, డి. రాజేశ్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.



పట్టుబడిన ముఠా సభ్యులు. చిత్రంలో ఎక్సైజ్ డీసీపీ డేవిడ్ రవికాంత్ తదితరులు



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సింగిరెడ్డి, కలెక్టర్ తేజస్

## పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం

### వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,జూన్14,ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తూ వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంన్‌రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యదినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్‌తోకలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో మెడికల్ కళాశాల, ఎంసీహెచ్ ఏర్పాటు చేసి వైద్య సేవలను విస్తృతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 900 మందికి ఒక డాక్టర్ చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని ఇది శుభపరిణామం అని ఆయన అన్నారు. వనపర్తి మెడికల్ కళాశాలలో 150మంది విద్యార్థులు మొదటి సంవత్సరంలో వైద్య విద్యను అభ్యసిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల మంజూరు చేసినందుకు మంత్రికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ఎంసీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర కుమార్, మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ సునందిని, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిశంకర్, డాక్టర్ రాజ్‌కుమార్ జిల్లా అధికారులు వైద్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిసిల సమస్యలను కింది స్థాయిలోకి తీసుకెళ్తాం

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హానుమంతరావు

**హైదరాబాద్, జూన్ 14 ప్రభాతవార్త:** బిసి సమస్యలను కింది స్థాయిలోకి తీసుకుని వెళ్లి పోరాటం చేయనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత వి.హానుమంతరావు పేర్కొన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జూన్ 19న రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా అన్ని కులాల రాహుల్‌గాంధీకి పాలాభిషేకం చేయాలన్నారు. బిసి గర్జనను పెడుతున్నామని, సిద్దరామయ్యను బిసి గర్జనకు పిలుపునిస్తున్నామని, రాహుల్‌గాంధీకి కూడా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేసిన పాదయాత్రతో రైతులు, బడుగు, బలహీన వర్గాల సమస్యలు తెలుసుకున్నారన్నారు. కుల జనాభా లెకకలు చేస్తామని రాహుల్‌గాంధీ చెప్పారన్నారు. కుల జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలన్నారు. కెసిఆర్ బిసి బంధు అంటున్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక గెలుపుతో కాంగ్రెస్ వేవ్ స్టార్ అయిందన్నారు. పొంగులేటి చేరిక ఖాయమన్నారు. ఎలాంటి కండిషన్ లేకుండా పార్టీలో చేరుతున్నారని,అన్ని సీట్లు పొంగులేని వర్గానికి అనేది అవాస్తవం, అలా ఇస్తే ముందు నుంచి కష్టపడిన నేతలు ఏం కావాలన్నారు. వాళ్లు వచ్చిన తరువాత పనితీరును బట్టే టికెట్లు ఉంటాయన్నారు.ఇదంతా కెసి వేణుగోపాల్ చూసుకుంటారన్నారు.



టిఎస్ఆర్‌టిసి తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆందోళన నిర్వహించిన దృశ్యం

## ఆర్టీసి కార్మికులకు రెండు వేతన సవరణలు విడుదల చేయాలి

### బస్‌భవన్ వద్ద తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆందోళన

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 14 ప్రభాతవార్త:** ఆర్టీసి కార్మికులకు రెండు వేతనసవరణలు(2017-2021) వెంటనే విడుదల చేయాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్(టిజెఎంయు) ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు మూదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం నుంచి ర్యాలీగా ఛలోబస్‌భవన్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కె.హనుమంతు మూదిరాజ్ మాట్లాడుతూ టిఎస్ఆర్‌టిసిలో సుమారు 7 సంవత్సరాల నుంచి కార్మికులకువేతనాలు పెంచకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, కార్మిక చట్టాలను కాలరాస్తూ, యూనియన్లను రద్దు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కెసిఆర్ రాచరికపాలన కొనసాగిస్తున్నారన్నారు. ఆర్టీసి ఎండి సజ్జన్నార్ కార్మికసమస్యలపై ఏరోజు కూడా దృష్టిసారించకుండా కొత్తకొత్త సంస్కరణల పేరుతో ఆర్టీసిని నిర్వీర్యం చేస్తున్నారని, చిత్తశుద్ధి ఉంటే వెంటనే సమస్యలను సిఎంతో చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు టి.సుధాకర్, ముఖ్య ఉపాధ్యక్షులు డివికె.రావు, సలహాదారు కృష్ణ, సంయుక్త కార్యదర్శులు పి.శీనయనయ, వి.స్వాములయ్య, కోశాధికారి పిఎస్ఎస్.రావు, నాయకులు ఆర్ఎన్.రావు, నంరేందర్‌తోపాటు జిల్లా నాయకులు, డిపో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## లోక్‌సభలో టిఆర్ఎస్ పార్టీ పేరు బిఆర్ఎస్‌గా మార్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్14:** లోక్‌సభలో ఇక నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత్ రాష్ట్ర సమితిగా మార్పు చేస్తూ లోక్‌సభ సచివాలయం ఉత్తర్వులు జారీ చేసిందని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. పార్టీ అధినేత కెసిఆర్ అభ్యర్థన మేరకు భారత ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిపికేషన్ మేరకు లోక్‌సభ సచివాలయం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. తాజా ఆదేశాల మేరకు లోక్‌సభలో పార్టీ ఫ్లోర్‌లీడర్‌గా కొనసాగనున్నట్లు నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఆదేశాల ఉత్తర్వు అందిందని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ లోక్‌సభలో బలమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని,పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రజల గొంతుకను బిఆర్ఎస్ వినిపిస్తుందని స్పష్టం చేశారు.

## నిజామాబాద్ కుట్ర కేసులో పిఎఫ్ఐ కీలక నేత అరెస్టు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన నిజామాబాద్ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) కుట్ర కేసులో ఆ సంస్థకు చెందిన కీలక నే త మహమ్మద్ యూనిస్‌ను జాతీయ దర్యాప్తుసంస్థ (ఎన్ఐఎ) అధికారులు కర్ణాటకలో బుధవారం అరెస్టు చేశారు. నిజామాబాద్‌లో గత ఏడాది వెలుగు చూసిన పిఎఫ్ఐ ఉగ్రవాద శిబిరం, ఇతరవర్గాలపై దాడులకు వ్యూహాలు పన్నడం సంచలనం రేపడం తెలిసిందే. ఒక పథకం ప్రకారం పిఎఫ్ఐ ఒక వర్గం యువకులను ఆత్మరక్షణ పేరిట మార్షల్ ఆర్ట్ శిక్షణ ఇచ్చే నెపంతో రప్పించి వారిని ఉగ్రవాదులుగా మారుస్తున్న వైనాన్ని స్థానిక పోలీసులు రట్టు చేయడం విదితమే. అనంతరం ఈ కేసు విచారణను ఎన్ఐఎ చేబట్టి పిఎఫ్ఐకి చెందిన 16 మందిని అరెస్టు చేసి ఉగ్రవాద సాహిత్యాన్ని జప్తు చేసింది. అప్పట్లో అరెస్టయిన 16 మందిపై ఎన్ఐఎ అధికారులు నా ంపల్లి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయగా దీనిపై విచారణ జరుగుతోంది. ఇదేసమయంలో నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు కర్ణాటకలోని బళ్లారిలో తలదాచుకు న్న యూనిస్‌ను తాజాగా అరెస్టు చేశారు. కాగా ఇంతకు ముందు యూనిస్ ఎపిలోని నంద్యాలలో తన సోదరుడికి చెందిన ఓ దుకాణంలో పనిచేయగా అనంతరం నిజా మాబాద్‌లో కుట్ర వెలుగు చూడడంతో బళ్లారికి పారిపోయి అక్కడ తన పేరును బషీర్‌గా మార్చుకున్నాడు. బళ్లారిలో ప్లంబర్‌గా పనిచేస్తున్న యూనిస్‌ను అక్కడ కూడా దేశంలోని పలు ప్రాంతాలలో వున్న పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులతో కోడ్ భాషలో మాట్లాడుతున్నట్లు తేలింది. కాగా ఎన్ఐఎ అధికారుల ఎదుట తన నేరాన్ని యూనిస్ అ ంగీకరించాడు. మరో ఉగ్రవాది షేక్ ఇలియాస్‌తో కలిసి తెలుగు రాష్ట్రాల్లో ఉగ్రవాదాన్ని పెంచేందుకు యూనిస్ ప్రయత్నించినట్లు వెలుగు చూసింది. కాగా ఈ కేసులో ఇలియాస్ పరారీలో వున్నాడు. ఇతని కోసం ఎన్ఐఎ అధికారులు గాలిస్తున్నారు.



బుధవారం నిమ్స్ ఆసుపత్రిలో కిట్లను అందజేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్. చిత్రంలో మంత్రి హరీష్ తదితరులు

# వైద్యానికి భారీగా నిధులు

>> వైద్యులకు ప్రత్యేక సౌకర్యాలు అందిస్తున్నారని వెల్లడించారు. గతంలో దవాఖానాలో 30శాతం డెలివరీలు జరిగేవని,ఇప్పుడు 70శాతానికి పెరిగాయన్నారు. 550 టన్నుల సొంతంగా ఆక్సిజన్ ఉత్పత్తి ప్లాంట్లను అందుబాటులోకి తీసుకొచ్చామని, రాబోయే రోజుల్లో కరోనాను మించిన వైరస్‌లు వస్తాయని నిపుణులు చెప్పారని పేర్కొన్నారు. వైద్య రంగం బలంగా ఉన్న చోట తక్కువ నష్టంతో బయటపడతారని చెప్పారని,అందుకే వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. పిల్లల పెరుగుదలలో సమస్యలు ఉండకూడని న్యూట్రిషన్ కిట్లు అందిస్తున్నామని చెప్పారు. న్యూట్రిషన్ కిట్ ఇవ్వడం వెనుక చాలా ఆలోచన ఉందని సిఎం అన్నారు. ఈ కిట్లతో ఒక తరం ఆరోగ్యకరంగా ఉంటుందని వెల్లడించారు.

న్యూట్రిషన్ కిట్లు పంపిణీని ప్రారంభించిన సిఎం కెసిఆర్

మాతాశిశు సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించారు. నిమ్స్‌లో ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఆరుగురు గర్భిణులకు సిఎం కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. గర్భిణుల్లో పోషకాహార లోపం, రక్తహీనత లేకుండా కాపాడేందుకు కెసిఆర్ కిట్‌కు అనుబంధంగా వీటిని అందజేస్తున్నారు. బిడ్డ పుట్టినప్పుడు కెసిఆర్ కిట్ ఇచ్చినట్లుగానే బిడ్డ కడుపులో ఉండగానే కెసిఆర్ న్యూట్రిషన్ కిట్స్ ఇస్తున్నారు. నిమ్స్‌లో నూతన బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు హరీశ్‌రావు,తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్, ప్రభుత్వ ప్రధాన కారనయదర్శి శాంతికుమారి పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ఖమ్మం సభ వాయిదా

>> బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా 24గంటల పాటు పర్యవేక్షించాల్సిన అవసరం ఉన్నందున బహిరంగ సభకు రాలేకపోతున్నారన్నారు. ఎన్‌డిఆర్ఎఫ్ దళాలను ఇప్పటికే తుఫాన్ బాధిత ప్రాంతాలకు పంపించారన్నారు. రైళ్లన్ని రద్దు చేశారు. దాదాపు 50వేల మంది మందిని ఆ ప్రాంతాల నుంచి తరలించారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని పరిస్థితులను అంచావేసి రద్దు చేసినట్లు తెలిపారు. ఈ విపత్కర సమయంలో బహిరంగ సభ నిర్వహించం సముచితం కాదని నిర్ణయించామన్నారు. పార్టీ సీనియర్ నేతలు అందరూ అక్కడే మకాం వేశామని, పెద్ద ఎత్తున వచ్చేందుకు జనం కూడా సిద్ధమయ్యామన్నారు. అతి త్వరలో ఖమ్మంలో బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. కార్యకర్తలు ఎవరూ నిరాశపడవద్దన్నారు. అతి త్వరలోనే బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - SINGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 253481
2nd Prize Rs.7000/- 43517
3rd Prize Rs.3500/-
01944 07514 37046 38189 50967
60975 62237 70051 70359 77769
4th Prize Rs.200/-
0344 1123 2129 2867 3512 3682 4611
5521 7166 9976
5th Prize Rs.100/-
0239 0594 3078 4753 6221 7361 7573
8220 8440 9105
6th Prize Rs.50/-
0019 2075 3610 4902 5746 7682 8975
0334 2084 3634 4965 5770 7687 9038
0503 2096 3712 4969 5808 7783 9081
0631 2265 3787 5082 6033 8085 9175
0820 2427 3790 5241 6060 8100 9264
0881 2689 3850 5255 6082 8103 9532
0940 2705 3860 5280 6195 8143 9561
1043 2905 4133 5307 6309 8167 9764
1318 2934 4176 5381 6430 8202 9821
1358 3044 4313 5421 6538 8234 9907
1406 3119 4437 5440 6710 8267
1518 3128 4538 5452 6752 8457
1537 3310 4615 5462 7400 8496
1728 3374 4665 5509 7416 8673
1900 3515 4724 5518 7667 8789

DAY - KUIL SERIES Dr No:191
1st Prize Rs.100000/- 468534
2nd Prize Rs.7000/- 77593
3rd Prize Rs.3500/-
12333 19895 32160 34990 39196
46559 65292 70516 79053 98065
4th Prize Rs.200/-
1572 1817 4192 5540 6156 6157 6188
6770 8254 8406
5th Prize Rs.100/-
2427 3258 5028 5822 6667 8550 8672
8724 9032 9179
6th Prize Rs.50/-
0016 1826 2970 4461 6298 8117 9403
0068 1841 2994 4534 6313 8128 9415
0268 1861 3079 4801 6565 8382 9517
0278 2004 3278 4893 6631 8508 9550
0448 2050 3539 5017 6870 8573 9731
0602 2082 3645 5156 6902 8628 9816
0752 2100 3714 5418 6920 8780 9907
0764 2263 3757 5479 6972 8978 9910
0769 2295 3937 5766 7000 9052 9963
1003 2487 4100 5819 7005 9103 9982
1110 2594 4103 6013 7100 9137
1491 2612 4155 6043 7333 9217
1691 2754 4198 6081 7456 9305
1720 2756 4223 6097 7584 9353
1731 2851 4356 6154 7725 9386

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - ROSA SERIES Dr No:191
1st Prize Rs.100000/- 599826
2nd Prize Rs.7000/- 18235
3rd Prize Rs.3500/-
11422 27797 40652 53850 69480
71033 79905 84871 88123 90907
4th Prize Rs.200/-
1169 3143 3400 3403 4263 4551 5545
8398 8721 8819
5th Prize Rs.100/-
0015 0248 0417 0951 1127 1706 2332
3417 8433 8750
6th Prize Rs.50/-
0089 2039 3103 3981 5482 7158 9216
0363 2075 3259 4131 5642 7462 9217
0375 2164 3324 4168 5736 7573 9388
0529 2256 3407 4648 5947 7624 9507
0587 2369 3436 4692 6102 7709 9574
0615 2469 3536 4808 6121 7755 9751
0666 2584 3544 5036 6239 8259 9804
0910 2602 3565 5116 6472 8303 9815
0996 2642 3594 5190 6581 8407 9927
1031 2794 3596 5198 6619 8416 9987
1483 2822 3616 5319 6709 8527
1713 2874 3683 5367 6752 8868
1841 3057 3707 5399 6845 8903
1994 3077 3871 5409 6869 9019
2033 3086 3966 5412 7137 9075

DAY - DEAR SERIES Dr No:191
1st Prize Rs.100000/- 574872
2nd Prize Rs.7000/- 31126
3rd Prize Rs.3500/-
04458 18019 31074 61289 61804
66989 74600 85584 86420 99219
4th Prize Rs.200/-
0862 1775 1779 2919 3043 3431 5782
6544 6777 9226
5th Prize Rs.100/-
0507 2069 3413 4039 4312 5242 5601
6417 8259 9809
6th Prize Rs.50/-
0097 2149 3360 4983 6737 7652 9201
0197 2201 3378 5177 6769 7693 9306
0239 2404 3428 5203 6773 7694 9458
0400 2438 3610 5567 6836 7891 9546
0505 2459 3673 5700 6882 8047 9688
0683 2528 3707 5832 6896 8161 9696
0687 2696 3876 5958 6970 8208 9755
0936 2736 3997 5970 6983 8223 9859
1017 2804 4214 6054 7058 8299 9887
1374 2810 4391 6101 7140 8306 9950
1579 2887 4582 6127 7192 8476
1805 3002 4589 6249 7297 8623
1847 3192 4677 6393 7386 8646
1941 3219 4829 6670 7424 8703
2032 3268 4881 6705 7534 8830

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - THANGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 828125
2nd Prize Rs.7000/- 19506
3rd Prize Rs.3500/-
40965 57797 64429 64648 81685
81717 82830 83225 87406 88089
4th Prize Rs.200/-
0175 3181 3616 4006 4289 4915 5812
7713 8857 9192
5th Prize Rs.100/-
1815 1840 4766 4818 5372 6371 6433
6771 7975 8698
6th Prize Rs.50/-
0072 1979 3844 4784 5821 7897 9444
0077 2112 4020 4813 5828 8176 9452
0165 2142 4047 4938 6142 8184 9470
0481 2384 4104 4943 6307 8263 9498
0527 2471 4129 4951 6358 8289 9517
0730 2480 4130 4974 6718 8739 9624
0745 2733 4224 5044 6825 8740 9749
0832 2926 4280 5174 7016 8762 9824
0888 3195 4311 5210 7077 8813 9844
0992 3228 4364 5226 7121 8985 9865
1028 3266 4475 5254 7309 9010
1226 3328 4524 5368 7314 9099
1535 3404 4525 5492 7485 9106
1886 3680 4602 5765 7496 9187
1974 3736 4693 5795 7506 9376

DAY - VAIRAM SERIES Dr No:50
1st Prize Rs.50000/- 328797
2nd Prize Rs.7000/- 76193
3rd Prize Rs.3500/-
17540 20870 38139 40788 42512
64946 75628 89542 94621 98821
4th Prize Rs.200/-
0655 3521 3918 4703 7158 7441 7534
9838 9866 9911
5th Prize Rs.100/-
0392 0988 2562 2923 4050 4930 5814
7574 9224 9338
6th Prize Rs.50/-
0058 1444 3128 4992 6561 8026 9375
0186 1456 3515 4998 6596 8105 9395
0243 1525 3647 5002 6664 8126 9493
0323 1538 3668 5251 6752 8201 9503
0466 1760 3749 5334 6761 8345 9543
0506 1887 3847 5420 6820 8458 9679
0592 2312 3922 5426 7052 8514 9740
0800 2355 3934 5466 7080 8877 9809
0883 2501 4003 5473 7104 9071 9848
0890 2630 4102 5476 7180 9075 9984
1212 2666 4608 5679 7269 9181
1227 2741 4611 6113 7279 9186
1251 2894 4685 6234 7307 9217
1394 3061 4696 6302 7439 9242
1411 3102 4875 6356 7912 9322

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - NALLANERAM SERIES Dr No:191
1st Prize Rs.50000/- 353483
2nd Prize Rs.7000/- 96346
3rd Prize Rs.3500/-
06260 29359 39288 48603 56214
60259 77131 90087 90840 91099
4th Prize Rs.200/-
2282 2283 2316 2464 3125 4329 4937
7872 8720 9398
5th Prize Rs.100/-
0213 0738 1167 2099 3201 6306 6556
7917 8631 9783
6th Prize Rs.50/-
0009 1926 3322 5384 6807 8539 9441
0160 1987 3333 5487 7088 8577 9444
0212 2023 3423 5508 7117 8586 9507
0791 2225 3682 5524 7269 8593 9594
0842 2256 3687 5641 7432 8649 9595
0883 2474 3701 5703 7441 8746 9637
0895 2563 3725 5785 7685 8814 9788
0939 2589 3803 5794 8030 8873 9790
0964 2629 4008 6126 8073 8959 9882
1168 2882 4225 6128 8124 8988 9895
1302 2975 4550 6172 8137 9014
1342 3005 4602 6594 8259 9249
1463 3016 4816 6612 8384 9339
1505 3097 5082 6719 8458 9362
1878 3245 5231 6769 8517 9403

DAY - MANI SERIES Dr No:50
1st Prize Rs.50000/- 637959
2nd Prize Rs.7000/- 97757
3rd Prize Rs.3500/-
10557 16021 17179 27678 30805
38328 41157 52840 82290 98090
4th Prize Rs.200/-
0898 2025 2085 2405 3848 5297 5566
6653 7277 8189
5th Prize Rs.100/-
1347 1782 2013 3015 3179 4520 8747
8836 9138 9233
6th Prize Rs.50/-
0229 1394 2771 4195 5885 7173 8976
0241 1423 2877 4433 5966 7189 9053
0281 1574 3079 4571 6059 7252 9073
0470 1599 3137 4603 6085 7269 9117
0476 1619 3167 4631 6298 7458 9151
0587 1632 3324 4662 6402 7510 9198
0599 1918 3330 4799 6415 7564 9343
0673 2006 3333 4871 6430 7792 9548
0705 2017 3384 5237 6431 8046 9763
0729 2105 3443 5423 6441 8047 9818
0969 2173 3716 5557 6537 8073
1224 2278 3763 5631 6576 8587
1233 2412 3787 5641 6727 8597
1255 2636 3851 5671 7051 8712
1259 2767 4016 5751 7122 8859

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - KUMARAN SERIES Dr No:191
1st Prize Rs.50000/- 429425
2nd Prize Rs.7000/- 65397
3rd Prize Rs.3500/-
00040 07290 15381 23554 29754
35637 44912 55705 57763 98135
4th Prize Rs.200/-
2460 2622 2819 4328 5220 6024 6305
6736 8137 8367
5th Prize Rs.100/-
1973 2488 3540 4489 4708 6652 6920
7405 7550 9375
6th Prize Rs.50/-
0033 1819 3208 4781 6072 7906 9217
0134 1840 3279 4840 6095 7972 9235
0329 2285 3401 5050 6117 8200 9310
0410 2289 3622 5064 6241 8277 9312
0572 2314 3663 5201 6450 8301 9381
0713 2535 3714 5326 6725 8397 9673
0837 2561 3738 5396 6741 8473 9683
0842 2568 3883 5481 6802 8494 9794
1113 2700 3934 5515 6821 8550 9869
1147 2897 4298 5565 7088 8959 9984
1149 2931 4355 5581 7223 8961
1234 3050 4406 5655 7307 9000
1384 3082 4495 5915 7694 9048
1576 3128 4681 5943 7802 9186
1639 3155 4770 6007 7869 9210

DAY - VISHNU SERIES Dr No:191
1st Prize Rs.50000/- 984301
2nd Prize Rs.7000/- 75638
3rd Prize Rs.3500/-
02942 08700 12003 13714 17032
18001 41845 64011 89637 98972
4th Prize Rs.200/-
0420 2665 3343 3645 4103 6342 8151
8188 9581 9618
5th Prize Rs.100/-
1403 2440 2859 2912 3255 4549 6558
8244 8797 9419
6th Prize Rs.50/-
0054 1528 2646 4209 6210 7893 8942
0065 1687 2703 4333 6256 7978 8944
0211 1719 2753 4394 6341 8011 9042
0309 1796 2945 4452 6353 8018 9244
0386 1804 3026 4542 6399 8212 9372
0474 1858 3128 4562 6424 8292 9612
0494 1874 3164 4579 6428 8332 9747
0719 1883 3286 4612 6894 8347 9854
0760 1940 3287 4707 6938 8428 9855
0792 2022 3655 4758 6970 8596 9899
0946 2044 3902 4967 7006 8666
1011 2146 3915 5276 7122 8691
1040 2166 3934 5778 7135 8709
1256 2363 3967 5995 7445 8722
1494 2366 4030 6140 7813 8764

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:14/06/23

SWARNALAXMI SERIES Dr No:191
1st Prize Rs.50000/- 139726
2nd Prize Rs.7000/- 85132
3rd Prize Rs.3500/-
17789 39311 41603 52501 63569
63906 74242 74628 85717 96873
4th Prize Rs.200/-
0126 2832 4341 4484 4765 6868 8973
9515 9741 9809
5th Prize Rs.100/-
1349 2026 2974 2996 4565 6278 6456
7675 7766 9136
6th Prize Rs.50/-
0180 1334 2984 4806 5973 7799 9001
0256 1382 3087 4899 5981 7887 9427
0382 1582 3189 5060 6129 7921 9585
0421 1885 3234 5273 6144 8053 9700
0446 1888 3253 5314 6375 8054 9701
0452 2010 3264 5382 6385 8088 9708
0496 2254 3298 5417 6414 8194 9800
0559 2288 3300 5450 6720 8235 9879
0587 2365 3447 5454 6750 8283 9939
0597 2485 3675 5556 6797 8310 9982
0622 2667 4047 5570 6884 8472
1013 2799 4063 5649 7011 8511
1083 2931 4210 5763 7258 8583
1161 2959 4250 5793 7396 8735
1207 2980 4625 5797 7450 8744

DAY - LION SERIES Dr No:50
1st Prize Rs.50000/- 816850
2nd Prize Rs.7000/- 73441
3rd Prize Rs.3500/-
16282 27215 38368 49414 51159
62388 62967 73986 84544 95285
4th Prize Rs.200/-
0521 1562 1710 2286 3114 5129 5376
5592 8733 8911
5th Prize Rs.100/-
0811 2185 2922 3489 3809 4487 5458
5843 8674 9332
6th Prize Rs.50/-
0016 1705 2982 4853 6288 7693 9232
0207 1803 3123 5034 6343 7815 9407
0310 1882 3229 5072 6362 7855 9453
0315 2141 3603 5082 6375 7889 9461
0515 2152 3664 5171 6461 7954 9713
0801 2157 3688 5234 6493 7955 9718
0974 2217 3721 5252 6511 7977 9777
1004 2539 3777 5488 6559 8036 9808
1028 2622 3795 5538 6814 8543 9885
1041 2631 3839 5657 6985 8656 9908
1055 2663 3966 5706 6999 8737
1246 2732 4335 5746 7216 8868
1247 2792 4495 5790 7336 9106
1467 2832 4648 6067 7518 9153
1653 2864 4766 6173 7565 9158

## మనీలాండరింగ్ కేసులో డెక్కన్ క్రానికల్ ఛైర్మన్ సహా ముగ్గురి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** మనీలాండరింగ్ కేసులో డెక్కన్ క్రానికల్ అధినేత తిక్కవరపు వెంకట్రామిరెడ్డి సహా పికె మణి అయ్యర్, ఉమెన్ అనే వ్యక్తులను ఈడీ



అధికారులు బుధవారం అరెస్టు చేశారు. పలు జాతీయ బ్యాంకుల నుంచి 8800 కోట్ల రూపాయల రుణం తీసుకున్న వెంకట్రామిరెడ్డి వాటిని తిరిగి చెల్లించడంలో విఫలం కావడంతో పాటు ఆ నిధులను దారి మళ్లించినట్లు ఈడీ గుర్తించింది. దీనిపై గతంలోనే సిబిఐ కేసు నమోదు చేయగా ఆ కేసు నేపథ్యంలో రంగంలో దిగిన ఈడీ అధికారులు బ్యాంకుల నుంచి తీసుకున్న నిధులను మనీలాండరింగ్‌కు దారి మళ్లించినట్లు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి బుధవారం ఉదయం ఈడీ అధికారులు వె oకట్రామిరెడ్డితో పాటు ఆయన సన్నిహితులు పికె మణి అయ్యర్, ఉమెన్‌లను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

# పోలీసు వలలో 'కబాలి' నిర్మాత

>> దీనికి సంబంధించిన వివరాలను రాజేంద్రనగర్ జోన్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి బుధవారం నాడు మీడియాకు వెల్లడించారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలానికి చెందిన ఎస్‌కెపి చౌదరి బిటెక్ పూర్తిచేసి కొంత కాలం మహారాష్ట్రలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో ఆపరేషన్స్ డైరక్టర్‌గా పనిచేశాడు. 2016లో ఈ ఉద్యోగానికి రాజీనామ చేసి సినీ రంగంలో దిగాడు. తెలుగుతో పాటు తమిళ సినీ రంగంలో పలు సినిమాలకు ఇతను డిస్ట్రిబ్యూటర్‌గా వున్నాడు. రజనీకాంత్ నటించిన కబాలి సినిమాతో పాటు పవన్ కల్యాణ్ నటించిన సర్దార్ గబ్బర్ సింగ్, మహేష్ బాబు, వెంకటేష్ నటించిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె పువ్వు, అర్జున్ సురవరం సహా మరో రెండు సినిమాలకు ఇతను డిస్ట్రిబ్యూటర్‌గా వున్నాడు. ఈ క్రమంలో సినీ రంగంలో ప్రముఖులతో చౌదరికి పరిచయాలు ఏర్పడ్డాయి. అయితే తాను డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేసిన సినిమాలు ఆశించిన స్థాయిలో లాభాలు తెచ్చిపెట్టక పోవడంతో ఇతను గోవాకు మకాం మార్చి అక్కడ ఓహెచ్‌ఎం క్లబ్ పేరిట ఓ పబ్‌ను స్థాపించి దీని కేంద్రంగా మాదకద్రవ్యాల సరఫరా ప్రారంభించాడు. ఈ క్రమంలో నైజీరియాకు చెందిన పెటిట్ ఇబుజర్ అలియాస్ గాబ్రియల్ అనే వాంటెడ్ నేరగాడితో పరిచయం ఏర్పడి మాదక ద్రవ్యాల సరఫరాలో రాటుదేలాడు. గోవాలోని తన క్లబ్‌కు టాలీవు డ్‌తో పాటు తమిళ రంగానికి చెందిన ప్రముఖులను రప్పించి వారికి డ్రగ్స్‌ను అందించేవాడు. అయితే గోవాలోని ఇతని పబ్‌లో కూడా ఊహించినంతగా కస్టమర్లు రాకపోవడంతో చౌదరి తన మకాంను గత ఏప్రిల్ నెలలో హైదరాబాద్‌కు మార్చాడు.

గోవా నుంచి హైదరాబాద్‌కు వచ్చే సమయంలో చౌదరి గాబ్రియల్ నుంచి వంద ప్యా కెట్ల కొకైన్ ఖరీదు చేశాడు. ఇందులో పదింటిని చౌదరి వాడగా మిగతా 90 ప్యాకెట్లు (వీటిలో 82.75) తన వద్ద వుంచుకుని సినీ రంగంలో ప్రముఖులకు అమ్మేందుకు యత్నించసాగాడు. కాగా చౌదరి గోల్‌మాల్ కార్యకలాపాలపై నిఘా వుంచిన మాదాపూర్ ఎస్‌ఒటి పోలీసులతో పాటు రాజేంద్రనగర్ పోలీసులు బుధవారం ఉదయం రాజేంద్రనగర్ పరిధిలోని కిస్మత్‌పూర్ వద్ద కాపుకాశారు. ఈ సమయంలో చౌదరి బెంజ్ కారు (నంబర్ డిఎల్ 2సిఎటి 503)లో రాగా పోలీసులు అడ్డగించి కారును సోదాచేయగా 90 ప్యాకెట్ల కొకైన్‌తో పాటు నాలుగు సెల్‌ఫోన్లు, రెండులక్షల ఐదు వేల రూపాయల నగదు లభ్యమయ్యింది. పట్టుబడ్డ సామాగ్రి విలువ 78 లక్షల 50 వేల రూపాయలు వుంటుందని తేలింది. నిందితుడిపై మాదకద్రవ్యాల చట్టం కింద కేసు నమోదు చేసి, రిమాండుకు తరలించారు. కా గా మాదకద్రవ్యాల గురించి స మాచారం వుంటే 100 లేదా ఎన్‌డి పిఎస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెల్ 7901105423 లేదా సైబరాబాద్ వాట్సాప్ నంబర్ 9490617444 కు తెలియపరచాలని డిసిపి జగదీశ్వర్ రెడ్డి కోరారు.

# భారీగా ఐటి దాడులు

>> చేస్తున్నారు. హైదరాబాద్‌తో పాటు కర్ణాటకలో పలు రెసిడెన్షియల్,కమర్షియల్ ప్రాజెక్టులను తీర్థ గ్రూప్ పూర్తి చేసింది. సౌత్ ఆఫ్రికాలో మైనింగ్ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఐటీ అధికారులు హిల్‌ల్యాండ్ టెక్నాలజీస్ కంపెనీ,మెయిన్ ల్యాండ్ డిజిటల్ టెక్నాలజీస్‌తో కూడా సోదాలు చేస్తున్నారు. ఈ రెండు కంపెనీలకు డైరెక్టర్‌గా శేఖర్‌రెడ్డి భార్య వనిత కొనసాగుతున్నారు. ఐటీ అధికారులు ఏకకాలంలో 12 చోట్ల సోదాలు చేశారు. ఇన్‌కం టాక్స్ చెల్లింపులో అవకతవకలపై ఐటీ అధికారులు ఆరా తీస్తున్నారు. తీర్థ గ్రూప్‌కు పైళ్ల శేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులు మెంబర్స్,డైరెక్టర్స్‌గా ఉన్నారు. అంతకు ముందు పైళ్ల మామయ్య మోహన్‌రెడ్డి గ్రామంలోనూ అధికారులు తనిఖీలు జరిపారు. అక్కడ దొరికిన డాక్యుమెంట్స్ ఆధారంగా పైళ్ల నివాసంలో ఐటీ బృందాలు సోదాలకు దిగాయి. బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్రలో భాగంగానే ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నివాసంపై ఐటి అధికారులు దాడులకు దిగారని ఎమ్మెల్యే అనుచరులు ఆరోపిస్తున్నారు. గ్రీన్‌హిల్స్ కాలనీలోనే ఎమ్మెల్యే నివాసం వద్ద ఐటి అధికారులు దాడులు నిర్వహిస్తున్న సమయంలో ఎమ్మెల్యే అనుచరులు ఆయన నివాసం ముందు ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఉదయం ఐదు గంటలకు ఐటీ అధికారులు దాడులు నిర్వహించి విచారణ పేరిట తనిఖీలు చేశారని తెలిపారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని వెంటనే బయటకు తీసుకువచ్చి తమకు చూపించాలని ఎమ్మెల్యే అనుచరులు డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓర్వలేకనే అకారణంగా దాడులు నిర్వహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచి ఎమ్మెల్యే జడలేదని వెంటనే ఆయనను తమకు చూపించాలని అనుచరులు ఆందోళనకు దిగారు. బిజెపి, ప్రధాన మంత్రి మోడీకి వ్యతిరేకంగా బిఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి నివాసం వద్ద ఎమ్మెల్యే అనుచరులు ఆందోళనకు దిగడంతే పెద్దఎత్తున పోలీసులు మోహరించారు. జూబ్లీహిల్స్‌లోని రోడ్డు నంబర్ 36లోని మర్రి జనార్దన్‌రెడ్డి ఇంటికి వెళ్లి ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. జనార్దన్‌రెడ్డికి సంబంధించి దిల్‌సుక్‌నగర్ జెసి బ్రదర్స్ షోరూంలో ఐటి అధికారులు తనిఖీలు చేపట్టారు. జెసి బ్రదర్స్ ది ఫ్యామిలీ షాపింగ్ మాల్‌లో ఉదయం నుండి ఐటి అధికారులు తనిఖీలు నిర్వహించారు. షోరూంలోని సిబ్బంది అందరినీ బయటకు పంపించి సుమారు 10 మంది ఐటి అధికారులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సమయంలో సెంట్రల్ పోలీసు బలగాలు బందోబస్తు నిర్వహించాయి. కేపీహెచ్‌బీ కాలనీలోని జేసీ బ్రదర్స్‌లో ఐటీ శాఖ తనిఖీలు చేపట్టింది. అతని బంధువులు డైరెక్టర్లుగా కొనసాగుతున్నారు. వ్యాపార



బుధవారం మర్రి జనార్దన్‌రెడ్డి ఇంటి వద్ద పోలీసుల బందోబస్తు

లావాదేవీలపై అధికారులు ఆరా తీసినట్లుట్లు సమాచారం. మరోవైపు నగరంలోని వివిధ రియల్ ఎస్టేట్ సంస్థల కార్యాలయాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు జరుగుతున్నాయి.

**ఎన్నికల్లో బద్నాం చేసేందుకే... నాపై ఐటీ దాడులు**

ఎన్నికల ముందు తనను,బిఆర్ఎస్ పార్టీని బద్నాం చేసేందుకే ఐటీ దాడులు నిర్వహిస్తున్నారని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మండిపడ్డారు. తన నివాసంలోనూ కంపెనీల్లోనూ జరుగుతున్న ఐటీ సోదాలపై ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి స్పందించారు. తన ఆస్తులన్నింటికీ ఆధారాలు చూపిస్తానని ఆయన తెలిపారు. ఇప్పుడే ఎందుకు దాడులు చేస్తున్నారో ప్రజలు కూడా గమనించాలని సూచించారు. ఐటీ దాడులు కేవలం బురదజల్లే ప్రయత్నమే అని వివరించారు. 1986 నుంచి తాను వ్యాపారం చేస్తున్నానని ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. తనది పూర్తి వైట్ పేపర్ బిజినెస్ అని, ఐటీ దాడులతో కొండను తవ్వి ఎలుకను పట్టారని ఎద్దేవా చేశారు. టీవీల్లో వచ్చేది ఒక రకంగా ఉంది. ఐటీ అధికారులు తనతో మాట్లాడిన మాటలు మరొక రకంగా ఉన్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అణగదొక్కాలనే ఉద్దేశంతో మాత్రమే ఈ దాడులు చేస్తున్నట్లు బిజెపిపై మండిపడ్డారు.

**ఐటీ దాడులపై మంత్రి జగదీష్‌రెడ్డి కామెంట్స్**

ఐటీ దాడులపై మంత్రి జగదీష్‌రెడ్డి కామెంట్స్ చేశారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై జరిగే ఐటీ దాడులు బిజెపి ప్రేరేపిత దాడులేనని విమర్శించారు. విచారణ సంస్థలను అడ్డం పెట్టుకుని బిజెపి ప్రతిపక్షాలపై దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, తమ వారంతా తెరిచిన పుసకాలేనని, వైట్ పేపర్ వ్యాపారాలే చేసున్నారని,పార్టీలోకి రాక ముందే వారికి వ్యాపారాలు ఉన్నాయని మంత్రి అన్నారు. పన్నులు లెక్కప్రకారమే చెల్లిస్తున్నారని,దాడులకు భయపడేది లేదని, బిజెపిది రాజకీయ కక్షేనని వ్యాఖ్యానించారు.

# అంతర్జాతీయ అవార్డులు

>> సచివాలయానికి,యూనిక్ ఆఫీస్ కేటగిరిలో పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అవార్డులు దక్కాయి. అద్భుతమైన ఆధ్యాత్మిక నిర్మాణాల విభాగంలో యాదాద్రి దేవాలయానికి గుర్తింపు లభించింది. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ నిర్మాణాలకు గ్రీన్ యాపిల్ అవార్డులు లభించినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. లండన్‌లో జరగనున్న కార్యక్రమంలో ఈనెల 16న అవార్డులు ప్రధానం చేస్తారు. రాష్ట్రం ప్రభుత్వం తరఫున మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ అవార్డులు అందుకోనున్నారు.

రాష్ట్రం ప్రభుత్వం నిర్మించిన,పునరుద్ధరించిన ఐదు నిర్మాణాలు అంతర్జాతీయ అవార్డులను దక్కించుకోవడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయం, యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, పోలీస్ కమాండ్ కంట్రోల్ భవనం, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి,మొజంజాహీ మార్కెట్ ఇంటర్నేషనల్ బ్యూటీఫుల్ బిల్డింగ్స్ గ్రీన్ యాపిల్ అవార్డులను అందుకోవడం గొప్ప విషయమని సిఎం అన్నారు. పర్యావరణ రంగంలో ప్రపపంచంలోనే పేరొందిన లండన్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక గ్రీన్ ఆర్గనైజేషన్ ఈ అవార్డులను ప్రకటించడం తెలంగాణకు గర్వకారణమని సిఎం అన్నారు. దేశంలోనే మొదటిసారిగా ఈ గ్రీన్ అవార్డులను దక్కించుకున్న రాష్ట్రంగా తెలంగాణ నిలవడం ద్వారా, తెలంగాణతో పాటు దేశ ఖ్యాతి ఇనుమడించిందని సిఎం తెలిపారు. నూతన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని, ఎక్కడా రాజీపడకుండా అత్యున్నత ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పర్యావరణ నియమాలకు అనుగుణంగా తెలంగాణలో నూతన కట్టడాల నిర్మాణం, పునరుద్ధరణ జరుగుతున్నదని సిఎం స్పష్టం చేశారు. అందుకు ఈ అవార్డులు నిదర్శనమన్నారు. సకల జనుల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలన కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణ ఆచరిస్తున్న ప్రగతి దారులను దేశం అనుసరిస్తున్నదన్నారు. ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు ప్రశంసలు తెలంగాణకు వెల్లువెత్తుతున్న విషయాన్ని ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ గుర్తు చేసుకున్నారు. ఈనెల 16న లండన్‌లో ఈ అవార్డులను తెలంగాణ రాష్ట్రానికి అందజేయనున్న సందర్భంగా ఇందుకు కృషి చేసిన ఆయా శాఖల మంత్రులను, ఉన్నతాధికారులను, సిబ్బందిని సిఎం కెసిఆర్ అభినందించారు.

## వారం - వర్జ్యం

15-6-2023 గురువారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
ద్వాదశి ఉ.09-03; భరణి మ.03-01
వర్జ్యం రా.03-08 ల 04-45
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** ఆకస్మికంగా కోర్టు వ్యవహారాలకు హాజరు కావాల్సి వస్తుంది.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొం టారు. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**కర్కాటకం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. రుణాలు తీరుస్తారు.

**సింహం:** ఉద్యోగులకు స్థాన చలనం. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**కన్య:** వృత్తి వ్యాపారాల్లో వున్నవారికి బాగుంటుంది. స్త్రీలకు శుభ యోగం.

**తుల:** దూర ప్రాంత ప్రయాణ సూచనలు న్నాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**వృశ్చికం:** ఆర్థికంగా బాగుంటుంది. ప్రారంభించిన పనులు పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** ప్రతికూల వాతావరణం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మకరం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**కుంభం:** వ్యాపారులకు సమస్యలుంటాయి. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి.

**మీనం:** భాగస్వామ్య వ్యాపారుల మధ్య మనస్పర్థలకు అవకాశం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## పేదల భూములు గుంజుకుంటున్నారు

>> వారికి కూలీ డబ్బులు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. వీటి గురించి ఎవరినైనా అడగాలంటే భయం, కేసులు పెట్టి ఎక్కడ జైల్లో వేస్తారని భయపడే రోజులు తెచ్చారన్నారు. రాష్ట్రంలో నేడు భయంకరమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో మా బతుకులు బాగు చేసేందుఎకు తెలంగాణ ఇచ్చిన మీరే ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారన్నారు. అప్పుడే పేదలకు, రైతులకు విద్యార్థులకు మహిళలకు అందరికీ న్యాయం జరుగుతుందని చెబుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐదు రాష్ట్రాలను ఊపేస్తున్న బిపర్జాయ్

>> అతలాకుతలంచేస్తోంది. 15వ తేదీ సాయంత్రం తుఫాన్ గుజరాత్‌లోని జఖౌ సమీపంలో తీరం దాటనుంది. తీరం దాటే సమయంలో ఈ తుఫాన్ కలిగించే నష్టాన్ని వాతావరణ శాఖ అంచనా వేసింది. తీర ప్రాంత రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. కచ్ సహా పలు ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీచేశారు. భుజ్ విమానాశ్రయాన్ని జులై 16 వరకు మూసివేస్తున్నట్లు ప్రకటించారు. మాండ్వీలోని స్వామినారాయణ టెంపుల్‌లో దాదాపు 5000 ఫుడ్ ప్యాకెట్లను అవసరమైన సమయంలో ఇచ్చేందుకు సిద్ధం చేశారు. బిపర్ జోయ్ తుఫాన్ నేపథ్యంలో చేపలు పట్టేందుకు ఎవరూ సముద్రంలోకి వెళ్లడం లేదు.దీంతో కచ్ తీరంలో పెద్ద ఎత్తున పడవలు నిలిచిపోయాయి. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుక్ మాండవీయ కచ్‌లోని ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఆక్సిజన్, వెంటిలేటర్, క్రిటికల్ కేర్ బెడ్స్ తదితర వివరాలపై ఆసుపత్రి వర్గాల నుంచి ఆరా తీశారు. తుఫాన్ అనంతరం సిద్ధంగా ఉండాలని, ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉండాలని ఆదేశించారు. బిపర్ జోయ్ తుఫాన్ నేపథ్యంలో గుజరాత్ తీర ప్రాంతాల్లో 4,500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు ఎన్డీఆర్ఎఫ్ ప్రకటించింది. వీరికి ద్వారకలో షెల్టర్ హోమ్స్ సిద్ధం చేశారు. సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లోని ఏడు జిల్లాల నుంచి మొత్తం 47,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 18 ఎన్డీఆర్ఎఫ్ టీమ్స్‌ను తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సిద్ధం చేశారు. తుఫాన్ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా 69 రైళ్లను రద్దుచేశారు. పలు విమాన సర్వీసులుసైతం దెబ్బతిన్నాయి. దేశీయ విమానసర్వీసుల్లో అత్యధికశాతం రూట్లను రద్దుచేయాల్సి వస్తోంది. మరో రెండురోజులపాటు ఈ తుపాను ప్రభావం ఇలాగే కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.

# శిరీష హత్య కేసులో సొంత బావే హంతకుడు

**నిందితుడి అరెస్టు, రిమాండ్‌కు తరలింపు**

**ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుకు చర్యలు**

**ఎస్పీ ఎన్.కోటిరెడ్డి**



హత్య కేసు వివరాలను వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**పరిగి,ప్రభాతవార్త జూన్ 14:** వికారాబాద్ జిల్లాలో పరిధిలోని పరిగి మండల పరిధిలోని కాళ్లపూర్ గ్రామానికి చెందిన జుట్టు శిరీష (18)ను సొంత బావనే హత్య చేశాడని వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి అన్నారు.జిల్లాలో సంచలనం రేపిన హత్య కేసుకు సంబంధించిన వివరాలను బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మృతురాలి అన్న శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న పరిగి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు. శిరీష బావ పరిగికి చెందిన ఎర్రగడ్డ అనిల్ (25) హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకోవడం జరిగిందన్నారు. నిందితుడికి గత సంవత్సరం క్రితం నుంచి మరదలు శిరీష శారీరకంగా అనుభవించాలనే బలమైన కోరిక ఉండేదని, ఆమె నర్సింగ్ చేస్తూ వికారాబాద్‌లో ఉంటూ ఇటీవలే గ్రామానికి రావడంతో ఆమెను శారీరకంగా కలిసేందుకు వీలు పడలేదని, దీంతో సరైన అవకాశం కోసం ఎదురు చూసేవాడన్నారు. మృతురాలు వేరే అబ్బాయితో ఫోన్‌లో మాట్లాడుతుందనే అనుమానంతో 6 నెలల క్రితం నుంచి తనతో మాట్లాడకుండా వేరే వాడితో మాట్లాడుతుందా అని ఆమెపై విపరీతమైన కోపం పెంచుకున్నాడు. మృతురాలి తల్లి గత 10 రోజులుగా హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో ఉండటంతో ఆమె అన్న తల్లితో పాటే హైదరాబాద్‌లో ఉన్నాడు. అప్పటి నుంచి ఆమె ఇంట్లో వంట చేయడం లేదని, ఈ నెల 10న కూడా వంట చేయకపోవడంతో ఆమెతో తండ్రి జంగయ్య, తమ్ముడు శ్రీనివాస్‌లు గొడవపడిన విషయం ఆమె తమ్ముడు ఫోన్ ద్వారా నిందితుడి భార్య (లలిత)కు చెప్పగా ఆమె అదే విషయాన్ని నిందితుడికి చెప్పడంతో అతడు మృతురాలికి ఆమె తండ్రికి,తమ్ముడికి కూడ కాల్ చేసి తిట్టాడు. దీంతో మృతురాలు నిందితుడిని తిట్టడంతో నిందితుడు వెంటనే బైక్‌పై కాళ్లపూరం గ్రామానికి వెళ్లి మృతురాలిని ఆమె తండ్రితో పాటు చేతులతో కొట్టగా ఆమె రూంలోకి వెళ్లి తలుపులు వేసుకొని ఉరి వేసుకోబోగా నిందితుడు,అమె తండ్రి,తమ్ముడు కలిసి తలుపులను నెట్టి అమెను ఆపడం జరిగిందన్నారు.అనంతరం నిందితుడు పరిగి వెళ్ళిన అనంతరం మృతురాలు ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటి నుంచి గొళ్ళెం పెట్టి ఎక్కడికో వెళ్ళిపోయిందనే విషయం నిందితుని భార్యకు అమె తమ్ముడు శ్రీనివాస్‌కు ఫోన్‌లో చెప్పడంతో నిందితుడు అతడి భార్య ఇద్దరు కలిసి బైక్ మీద కాళ్ళపూర్‌కు వెళ్ళి భార్యను అమె తల్లిగారి ఇంటిదగ్గర దించి తిరిగి బైక్ మీద మృతురాలిని వెతుకుతూ పరిగి వరకు వెళ్ళి అక్కడి నుంచి తిరిగి కాళ్ళపూర్ వైపు వెళ్తుండగా మార్గమధ్యంలో గోసె మైసమ్మ గుడి దగ్గర మృతురాలు ఉన్నది చూసి నిందితుడు ఎక్కడికి పోతున్నావే అని అమెతో మాట్లాడగా ఇద్దరి మధ్య గొడవ జరిగిందన్నారు.ఇన్ని రోజులుగా తనలో కలవకుండా వేరే వాడితో మాట్లాతుందనే అక్కసుతో దీనిని ఎలాగైనా చంపాలని ఒంటరిగా ఉన్న అమెను చేతులతో మరియు అక్కడే ఉన్న కర్రతో అమెను ఎక్కడపడితే అక్కడ కొట్టుకుంటూ పక్కనే ఉన్న నీటి కుంట దగ్గరికి తీసుకువెళ్ళి పగిలిన ఖాళీ బీరు సీసాతో అమె కళ్ళలో పొడిచి అట్టి సీసీను అదే కుంటలో పడేసి అమెను కూడ అదే కుంటలోకి తీసుకువెళ్ళి నీళ్ళ లోపలికి నెట్టి చనిపోయిందని నిర్ధారించుకున్న అనంతరం అదే కుంటలో కాళ్ళు చేతులు కడుక్కొని తిరిగి బైక్ మీద ఒక్కడే పరిగి వచ్చినట్లు ఎస్పీ వివరించారు.శిరీష హత్య కేసు అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.నిందితుడికి తొందరగా చట్ట పరంగా కఠిన శిక్ష పడేటట్లు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్పీ వెల్లడించారు.సమావేశంలో డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి,సీఐ వెంకట్రామయ్య,ఎస్సై విఠల్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## నీట్-2023 ఫలితాల్లో రికార్డులతో కొనసాగిన నారాయణ విజయపరంపర

**ఆలిండియా 10 లోపు 4,100 లోపు 35 ర్యాంకులు నారాయణవే!**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్14:** వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్-2023 ఆల్ ఇండియా ఆల్ కేటగిరిలలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. శశాంక్ సిన్హా ఆలిండియా 4వ ర్యాంక్‌తో సంచలన విజయం అందుకున్నారు. వీటితో పాటు పాటు ఆలిండియా అన్ని కేటగిరీల్లో 4,7,8,8,12,12,15,19,19,19,20,24,25,31,35,37,38,47, 51,51,51,52,53,55,56,57,62,68,69,79,80,85,89,93,97, వంటి 100 లోపు 35 ర్యాంకులు,అలాగే 500 లోపు112,1000 లోపు 169 సాధింపజేసి సరికొత్త రికార్డు నెలకొల్పి ఆలిండియా అగ్రగామిగా నిలిచిందని నారాయణ విద్యాసంస్థ డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ,పి.శరణి నారాయణ పేర్కొన్నారు. విశిష్టమైన ప్రణాళికతో రూపొందించిన స్టార్ సిఓ బ్యాచ్,ఎన్-40 ప్రోగ్రామ్‌ల ద్వారా మాత్రమే టాప్ ర్యాంకుల సాధన నిరంతరాయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. సీబీఎస్ ఈ సిలబస్ ఆధారంగా చేసుకుని నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష కోసం అత్యంత వినూత్న విద్యాప్రణాళిక వలనే ఈ టాప్ ర్యాంకులు సాధించగలిగామని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్స్ తెలిపారు. సీబీఎస్ఈ బయాలజీ సబ్జెక్టులో తెలుగు విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి లోనుకాకుండా,ఫిజిక్స్,కెమిస్ట్రీలలో సిబీఎస్ఈ వారు తయారు చేసే ప్రశ్నాపత్రాలకు అనుగుణంగా అకడమిక్ ప్రోగ్రామ్‌ను తయారు చేసి కాన్సెప్ట్ బేస్డ్ విద్యా విధానాన్ని పరిగణలోకి తీసుకోవటం వలనే అత్యధిక సంఖ్యలో టాప్ ర్యాంకులు సాధించగలిగామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో మొట్టమొదటిసారిగా మూడు సార్లు ఎఐపీఎంటీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఘనత ఒక్క నారాయణ విద్యా సంస్థదే అని గుర్తు చేశారు. సమగ్ర విశ్లేషణతో బలహీనతలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకుపోయేలా ప్రతి విద్యార్థిని తాయరు చేస్తున్నట్లు చెప్పారు.



గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లో ఏర్పాటుచేసిన మహాజన్‌సంపర్క్ మహాసభలో ప్రసంగిస్తున్న ప్రసంగిస్తున్న బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కుమార్, చిత్రంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ తదితరులు

## తెలంగాణలో బిజెపికి పట్టం కట్టండి

**డబుల్ ఇంజన్ సర్కార్‌కు మద్దతు పలకండి : బండి సంజయ్**

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), జూన్ 14 ప్రభాతవార్త:** తెలంగాణలో అన్ని పార్టీలకు పట్టంకట్టారని రానున్న ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే అవినీతి పాలనను అంతమొందించి అభివృద్ధి చేసిచూపిస్తామని తెలంగాణ రాష్ట్ర భాయతీయ జనతాపార్టీ అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ విజ్ఞప్తిచేశారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి తరున్‌చుగ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం కుత్బుల్లాపూర్ మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ తొమ్మిదేళ్ల పాలన విజయవంతమైన సందర్భంగా తెలంగాణలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటేలక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.తొమ్మిదేళ్ల పాలనలో సుమారు 12కోట్ల మందికి ఉచితంగా టాయిలెట్స్ నిర్మించిన ఘనత తమపార్టీకే దక్కుతుందన్నారు. పార్లమెంట్ సభ్యులు డాక్టర్. లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబపాలన అంతమొందించి భారతీయ జనతాపార్టీకి అవకాశం కల్పించాలని విజ్ఞప్తిచేశారు. మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ తాను శాసనసభ్యులుగా వున్నసమయంలో సుమారు 10,000ల ఇళ్ల పట్టాలని పేదలకు ఉచితంగా పంచిపెట్టానని తెలిపారు. కార్యక్రమంలో చౌదరిగారి బుచ్చిరెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్, మాజీ శాసనసభ్యులు ఎంవివిఎస్ ప్రభాకర్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి, అధికార ప్రతినిధి కొల్లి మధవి, గిరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్.ఎస్.మల్లారెడ్డి,ఒబిసి ప్రధానకార్యదర్శి సందనం దివాకర్, బిజెపి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు కూన శ్రీనివాస్‌గౌడ్, సి.ఆర్. నటరాజ్‌గౌడ్, చెరుకుపల్లి భరత్‌సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ఇంటిపై ఐటి దాడులు

**ఎమ్మెల్యే బంధువుల సన్నిహితుల ఇళ్లలో సోదాలు**

**తీగ లాగితే ఎమ్మెల్యే బినామీ దందాల డొంక కదులుతోంది**

**భువనగిరి, ప్రభాతవార్త :** అధికార పార్టీ ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్‌రెడ్డి, మర్రి జనార్ధన్‌రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఇండ్లు వ్యాపార సంస్థలపై బంధువుల ఇండ్లు, సన్నిహితుల ఇళ్ళపై ఐటీ అధికారులు తెల్లవారుజాము 5 గంటల నుండి మెరుపు దాడులు జరిపి సోదాలు నిర్వహిస్తున్నారు. 70 బృందాలుగా విడిపోయిన ఐటీ అధికారులు అణువణువు గాలిస్తున్నారు. ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ఇంటిపై ఔటీ దాడులు జరుగుతున్నాయి అన్న వార్త భువనగిరి అనుచరులు ముఖ్య నాయకులు ఈ తనిఖీలలో టెన్షన్ పడుతూ ఏం జరుగుతుందోనని ఆందోళనకు గురువుతున్నారు. భువనగిరి హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసముంటున్న ఎమ్మెల్యే మామ రిటైర్డ్ ఎమ్మార్‌ో కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి ఇంటిపై ఐటీ అధికారులు ఉదయాన్నే దాడులు చేసి కీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకుని మోహన్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఆయన కార్యాలయం సిబ్బంది ఇళ్ళలో సైతం తనిఖీలు నిర్వహించారు. పైళ్ళ శేఖర్‌రెడ్డి తీర్ధ గ్రూప్ పేరుతో రియల్ ఎస్టేట్, మైనింగ్, సోలార్ ఎనర్జీ, లీథ్యం, వ్యాపారాలు సాగిస్తున్నారు. ఆయన నిర్వహిస్తున్న రియల్ ఎస్టేట్ కంపెనీ ద్వారా ఆదాయ పన్ను చెల్లింపులపై 12 కోట్ల తనిఖీలు చేపట్టారు. పైళ్ళ శేఖర్‌రెడ్డి సతీమణి వనిత కోమటిరెడ్డి డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. దీంతో ఐటీ అధికారులు ఆమెను వెంట తీసుకుని వెళ్ళి బ్యాంకు లాఖరులను ఓపెన్ చేశారు. ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి తీర్ధ గ్రూప్ పేరుతో రియల్ ఎస్టేట్, మైనింగ్, సోలార్, ఎనర్జీ లీథ్యం, బ్యాటరీల, వ్యాపారాలు చేస్తున్నారు. తీర్ధ గ్రూప్ హైద్రాబాద్‌తో పాటు కర్ణాటకలోను పలు రెసిడెన్షియల్ కమర్షియల్ ప్రాజెక్టులకు పూర్తి చేశారు. అదే గ్రూప్ సౌత్ ఆఫ్రికాలో వ్యాపారం కొనసాగిస్తున్నది. మెయిన్ ల్యాండ్ టెక్నాలజీ అనే సంస్థలు ఎంపీ ప్రభాకర్‌రెడ్డి సతీమణి కొత్త మంజులత డైరెక్టర్‌గా ఉన్నారు. వారితో పాటు అట్టిగాడ వెంకటేశ్వరరెడ్డి, మర్రిజనార్ధన్‌రెడ్డి కోసం చిన్న వెంకటేశ్వర్లు, ఏనుగు మంజులారెడ్డి, సోలిపురం వెంకటరెడ్డి, హిమజ్వాల భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సతీమణి వనిత డైరెక్టర్‌లుగా కొనసాగుతున్నారు. వీరంతా రాజకీయ వీరంతారాజకీయ కుటుంబాలకు చెందిన వారై సిండికేట్‌గా ఏర్పడి వ్యాపారాలు కొనసాగిస్తూ ప్రభుత్వానికి కట్టాల్సిన ఆదాయపన్నుకు గండి కొడుతున్నారని, గత ఐదేళ్ళుగా ఎమ్మెల్యే అక్రమ వ్యాపారులు రియల్‌దందా బినామీ పేర్లతో కోట్ల రూపాయల ప్రభుత్వ కాంట్రాక్ట్ పనులు చేస్తూ వందల కోట్లు రూపాయలు దండుకుకుంటున్నారని ఐటీ అధికారులకు వచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఇది ఇంట్రెస్టింగ్ సబ్జెక్ట్..మిడతల దండుపై సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్14:** నిమ్స్ దశాబ్ది బ్లాక్‌కు శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ మిడతల దండుపై ఆసక్తికరమైన కథనాన్ని చెప్పారు. ఇది చాలా ఇంట్రెస్టింగ్ సబ్జెక్ట్ అంటూ కెసిఆర్ మిడతల దండుపై ప్రసంగం చేశారు. నాకొక విచిత్రమైన అనుభవం ఉంది. మన ప్రాంతానికి సాధారణంగా మిడతల దండు రాదు. ఈ మధ్య మిడతల బెడద లేదు, వెనుకటి కాలంలో ఉండేది. మహాకవి శ్రీనాథుడు నిర్బంధంలో ఉండి చనిపోయే సమయంలో పద్యం పాడతాడు. పొలం కౌలుకు చేసుకుంటుంటే కృష్ణవేణమ్మకొంత తీసుకుని పోయింది. బిలబిలాక్షులు(మిడతలు) కూడా కొంత తీసుకుపోయిందని బాధపడుతాడు అని కెసిఆర్ వివరించారు. ఈ మధ్య కాలంలో మన దగ్గర మిడతల బెడద లేదు. మధ్య ఆసియా నుంచి అఫ్ఘనిస్తాన్,పాకిస్తాన్ మీదుగా గుజరాత్,రాజస్తాన్ రాష్ట్రానికి మిడతల దండు వస్తూ ంటుంది. నేను చాలా ఇంట్రెస్టింగ్ సబ్జెక్ట్ చెప్తున్నాను. ఈ మిడతల దండు హర్యానాలోకి వచ్చి అక్కడి నుంచి మధ్యప్రదేశ్, మహారాష్ట్రలోకి ప్రవేశించి,ఆదిలాబాద్ సరిహద్దు దాకా విస్తరిస్తూ వస్తున్నది. భారత ప్రభుత్వం హెచ్చరిక జారీ చేస్తే ఆదిలాబాద్ ఉత్తర భాగాన ఉన్న కలెక్టర్లను,ఎస్పీలను అప్రమత్తం చేసి ప్రజలను,పంటలను కాపాడుకునేందుకు ఫైరింజన్లు,స్ప్రేలతో సన్నద్ధంగా ఉన్నాం. ఆ సందర్భంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి ఒక మహిళా ఆఫీసర్,మన దగ్గర అగ్రికల్చర్ యూనివర్సిటీలోని ఇద్దరు ఎంటమాలజిస్టులు దీని పర్యవేక్షణ కోసం వచ్చారు. వారికి హెలికాప్టర్ ఇచ్చి సరిహద్దులకు పంపాం. మహారాష్ట్రలోనే మిడతల దండును చంపేయడం వల్ల, అవి మన దాకా రాలేదు. అనంతరం ఆ ఇద్దరు ఎంటమాలిస్టులు మమ్మల్ని కలిసి మాకు హెలికాప్టర్ ఇచ్చి,మమ్మల్ని గౌరవించి బాగా చూసుకున్నారని ధన్యవాదాలు తెలిపారు అని కెసిఆర్ వివరించారు. సైన్స్ ఇంతగా అభివృద్ధి చెందిన ఈ కాలంలోనూ ఈ సమస్యకు పరిష్కారం ఎందుకు కనుక్కోలేదని నేను వారిని నా అకాడమిక్ ఇంట్రస్ట్ కొద్దీ ప్రశ్నించాను. సార్ మిడతలను చంపలేము,. నిర్మూలించలేము, అది అసాధ్యమని చెప్పారు. మనిషి 4 లక్షల సంవత్సరాల క్రితం భూమి మీదకు వచ్చాడు,కానీ ఈ మిడతలు,బాక్టీరియాలు,ఇతరత్రా 8లక్షల సంవత్సరాల క్రితమే ఉద్భవించాయి. అవి నిద్రాణంగా ఉంటాయి. వాటికి వ్యతిరేక చర్యలతో ప్రకోపం చెంది ఇబ్బందులు కలిగిస్తాయని ఎంటమాలజిస్టులు చెప్పారు. కరోనా కూడా అటువంటిదేనా అంటే అటువంటిదే అని చెప్పారు అని కెసిఆర్ తెలిపారు. ఇలాం పరిస్థితుల నేపథ్యంలో ప్రజల్ని ఎలా రక్షించుకోవాలో సలహాలివ్వాలని అడిగితే,ఎక్కడైతే వైద్యారోగ్య వ్యవస్థ పకడ్బందీగా ఉంటుందో అక్కడ తక్కువ నష్టాలు జరుగుతాయని వారు చెప్పారు. లేకపోతే నష్టాలు ఎక్కుగా జరుగుతాయని, ఆరోగ్యశాఖ ప్రాధాన్యతను దీన్ని ద్వారా అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. అప్పటి నుంచి ఎలాంటి ఆరోగ్య అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేలా ఆరోగ్యశాఖను తీర్చిదిద్దాలని భావించి,ఆరోగ్యశాఖ మంత్రులను, అధికారులను పిలిచి గంటలు,రోజులు,వారాల తరబడి చర్చించి అవసరమైన ఆర్థిక ప్రేరణ ఇవ్వడానికి బడ్జెట్ కేటాయింపులు కూడా భారీగా పెంచి ఈ శాఖను మనం ముందుకు తీసుకుపోతున్నాం అని కెసిఆర్ వివరించారు.

## పత్తి సీడ్‌కు ఎండ దెబ్బ, ఎదగని మొక్కలు మరోపక్క ఎర్ర తెగులు దిగుబడిపై తీవ్ర ప్రభావం, రైతుల్లో ఆందోళన

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** పత్తి విత్తనాలకు ఎండ దెబ్బ తీవ్ర ప్రభావం చూపుతోంది. ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు, భగభగ మంటున్న ఎండల తీవ్రతకు సీడ్ పత్తి విత్తనాలు పెట్టి నెల రోజులు దాటినా మొక్కల ఎదుగుదల లేక పోవడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. సీడ్ విత్తనాలు పెట్టిన సమయం నుండి ఇప్పటి వరకూ రెండు ఫీట్ల వరకూ మొక్కలు ఎదగాల్సి ఉన్నా అరు అంగుళాలకు మించి పెరగ లేదని చెబుతున్నారు. ఎండ తీవ్రత ప్రభావంతోనే పత్తి విత్తన మొక్కలు ఆశించిన స్థాయిలో పెరుగుదల లేదని వాపోతున్నారు. ఇందువల్ల ప్రతికూల పరిస్థితులు ఏర్పడి దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని అంటున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఈ ఏడాది దాదాపు 4.50 లక్షల ఎకరాల్లో సీడ్ పత్తి పంటను సాగు చేశారు. ప్రీ రైతు తనకున్న పొలంలో అర ఎకరం నుండి 3 ఎకరాల వరకూ సీడ్ పత్తిని సాగు చేస్తుండటం సర్వసాధారణం. భూమి లేని వారు కూడా లీసుకుని తీసుకుని సీడ్ పత్తిని సాగు చేస్తున్నారు. ఏప్రిల్ మొదటి వారంలో భూములను సిద్ధం చేసుకుని కంపెనీలు ఇచ్చే సీడ్‌ను ముందస్తుగానే రైతులు నాటారు. ఇందులో భాగంగా సీడ్ పత్తి రైతులు విత్తనాలను ఏప్రిల్ నెలాఖరున విత్తారు. ఈ పంట ఎక్కవగా బోరు బావుల కింద సాగు చేస్తున్నారు. ఏప్రిల్ నెలాఖరున విత్తనాలు పెట్టడంతో ఎండ ఎక్కువగా ఉండి, ఉష్ణోగ్రతలు భారీగా నమోదు కావడం వల్ల ఆశించిన స్థాయిలో మొక్కలు పెరగలేదని పేర్కొంటున్నారు. ఎకరా సీడ్ పత్తిని సాగు చేస్తే 5 క్వింటాళ్ల నుండి 8 క్వింటాళ్ల వరకూ దిగుబడి వచ్చే అవకాశం ఉంటుంది. ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటే మొక్క భూమిలోని జింక్, సల్ఫర్, మెగ్నీషియం వంటి వాటిని గ్రహించకపోవడం వలన ఎర్రతెగులు సోకుతుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. మరొవైపు కొన్ని చోట్ల ఎర్ర తెగుళ్లతో దిగుబడి సజావుగా రాదని భావించిన కొందరు రైతులు తమ పంటను దున్నేస్తున్నారు. సీడ్ పంట సాగుకు ఎకరానికి 1.50 లక్షల రూపాయలకు పైగా పెట్టుబడి పెడుతున్నారు. విత్తనం పెట్టినప్పటి నుండి 70 రోజుల్లో మొక్క ఎదిగాక క్రాసింగ్ ప్రారంభిస్తారు. 50 నుండి 60 రోజులు క్రాసింగ్ చేసి ప్రతీ మొక్కకు 80 నుండి 100 వరకూ కాయలు పట్టేలా చూసుకుంటారు ఇలా పత్తి మొక్క పెట్టినప్పటి నుండి క్రాసింగ్ చేసి, పత్తి తీసేంత వరకూ 4 నెలల సమయం పడుతుంది. ప్రధానంగా కుటీర పరిశ్రమలా సీడ్ పత్తిని గద్వాల నియోజకవర్గంలోని రైతులు సాగు చేస్తుంటారు. ఈ ఒక్క నియోజకవర్గంలోనే దాదాపు 50 వేల ఎకరాల్లో సీడ్ పత్తి పంటను రైతులు సాగు చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ప్రతీ ఏడాదీ ఏదో ఒక విధంగా సీడ్ పత్తి రైతులు నష్టపోతుండగా, ఈసారి సీడ్ వేసినా మొక్కల ఎదుగుదల లేకపోవడంతో దిగుబడి తగ్గి రైతులు మళ్లీ నష్టపోయే పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. దీనికి తగినట్లుగా సీడ్ పత్తి తోటలకు ఎర్ర తెగులు సోకడంతో కొందరు రైతులు ఇప్పటికే పొలాల్లోని పంటను తీసేస్తున్నారు.

## భారత్ పరివర్తనతోనే ప్రజల కష్టాలు తొలగుతాయి

**కెసిఆర్ సమక్షంలో మహారాష్ట్ర నేతలు బిఆర్ఎస్‌లో చేరిక**

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్14: చిత్తశుద్ధిలేని సంప్రదాయ పార్టీల ప్రణాళికలు... మూస పరిపాలన విధానాలు ఉన్నంత వరకు దేశ అభివృద్ధి కుంటుపడుతుందని బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్‌కు చెందిన ఎన్సీపీ ఉపాధ్యక్షుడు ఘనశ్యామ్ షెలార్ సహా పలువురు నాయకులు,సామాజిక కార్యకర్తలు కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిఎం కెసిఆర్ మాట్లాడుతూ భారత్ పరివర్తనతోనే దేశంలో రైతులు,దళితులు,బహుజన, ఆదివాసీలు సహా ప్రజలందరి కష్టాలు తొలగిపోతాయన్నారు. పరివర్తన తీసుకువచ్చే ఆలోచన కేంద్రంలోని పాలకులకు లేదన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాకెట్ సైన్స్ నేర్చుకోవాల్సిన అవసరం లేదని... అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవాలనే తపన పాలకులకు ఉంటే చాలన్నారు. ప్రజల కోసం సృజనాత్మకంగా పనిచేసే ఆలోచన విధానాలు ఏడు దశాబ్దాలుగా పాలకులకు లేకపోవడం దేశ ప్రజల దురదృష్టమని వ్యాఖ్యానించారు.

# సత్యదేవుని దర్శించి యాత్ర మొదలుపెట్టిన పవన్

**అశేషంగా తరలివచ్చిన జనసైనికులు, స్వామి చిత్రపటాన్ని అందించిన ఎసి**



పవన్ కళ్యాణ్‌కు చిత్రపటాన్ని అందిస్తున్న ఎసి రమేష్‌బాబు

**అన్నవరం/శంఖవరం, జూన్ 14, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉభయ గోదావరి జిల్లాల్లో వారాహి యాత్రను పురస్కరించుకుని మంగళవారం రాత్రి అన్నవరం సత్యగిరి కొండపై గల పల్లవి అతిథి గృహంలో బస చేశారు. బుధవారం ఉదయం అతిథి గృహం నుండి వాహనం ద్వారా రత్నగిరిపై గల తూర్పు రాజగోపురం వద్దకు చేరుకుని, అక్కడ నుండి మెట్లలు మార్గం ద్వారా, దేవస్థాన అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనం తరం అనివేటి మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించారు. దేవస్థానం ఏసి రమేష్‌బాబు ఏపిఆర్ఓ లక్ష్మీ నారాయణ స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ అతిథి గృహంలోకి చేరుకున్నారు. పవన్ కళ్యాణ్ రాకతో మంగళవారం రాత్రి నుండి కార్యకర్తలు, అభిమానులు, జన సైనికులు రత్నగిరి కొండపైకి చేరుకున్నారు. ఆయన వెంట నాదెండ్ల మనోహర్ జిల్లా పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ , జిల్లా నాయకులు ఉన్నారు. పవన్ కళ్యాణ్‌ను చూసేందుకు ఉత్సాహం చూపుతూ సిఎం పవన్ అంటూ నినాదాలు చేశారు. ఏ వైపు చూసినా జన సైనికుల ప్రవాహంతో రత్నగిరి కిక్కిరిసింది. అడుగు తీసి అడుగేయడానికి ఖాళీ లేని పరిస్థితి నెలకొంది. పవన్ కళ్యాణ్ కదలికలను ఫోన్లలో చిత్రీకరించేందుకు అభిమానులు, వీర మహిళలు, జన సైనికులు పోటీ పడ్డారు.

**తొలి పావంచాల నుండి విజయయాత్రకు శ్రీకారం..**

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి విజయ యాత్ర అన్నవరం సత్యదేవుని తొలి పావంచాల వద్ద నుండి ప్రారంభించారు. జనసేన యాత్ర నిమిత్తం ప్రత్యేకంగా రూపొందించిన వారాహి వాహనం కొండ దిగువనే నిలిపివేశారు. వాహనం పెద్దదిగా ఉండటంతో రత్నగిరి పైకి తీసుకురావడం కష్టంగా ఉంటుందని భావించి కొండ దిగువన గల ప్రైవేట్ స్కూల్ ఆవరణలో నిలిపివేశారు. సాయంత్రం కొండ దిగువన గల స్వామి తొలి పావంచాల వద్ద వాహనానికి పూజలు నిర్వహించి అనంతరం వారాహి విజయ యాత్రకు శ్రీకారం చుట్టారు. వాహనాన్ని చూసేందుకు వాహనంతో ఫోటోలు తీసుకునేందుకు జన సైనికులు అభిమానులు అత్యంత ఉత్సాహం చూపారు.

**విప్లవ తార చేగువేరా:పవన్:** బానిస సంకెళ్లను తెంచి ఆలోచనలకు భౌగోళిక హద్దులు ఉండవు అని నిరూపించిన విప్లవ యోధుడు చేగువేరా జనసేనకు స్ఫూర్తి అని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. బుధవారం సత్యదేవుని దర్శనానంతరం పత్రికా ప్రకటన విడుదల చేశారు. విశ్వ మానవుడిగా నీవు మారితే సమస్త మానవాళి ఆక్రందంలో నీకు వినిపిస్తాయి అంటూ క్యూభా విప్లవ యోధుడు చేగువేరా పేర్కొన్నారని అన్నారు. అర్జెంటీనా దేశంలో పుట్టి క్యూబా దేశంలో బానిసత్వం నీడలో మగ్గిపోతున్న పీడిత ప్రజల పక్షాన గిరిల్ల పోరాటం చేసి తుదకు బొలివియా పోరాటంలో వీరమరణం పొందిన చేగువేరా స్ఫూర్తి సదా స్ఫూర్తిదాయకమని, ఆయనలోని యోధుడిని నేను ప్రత్యేకంగా అభిమానిస్తానన్నారు.



పవన్ యాత్రకు సిద్ధంగా ఉన్న వారాహి వాహనం

## నీట్ 2023 ఫలితాల్లో ఆలిండియా టాపర్ శ్రీచైతన్య

**జాతీయ స్థాయితో పాటు ఏపీ,తెలంగాణలో మొదటి స్థానం**




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్14:** దేశ వ్యాప్తంగా 20లక్షలకు పైగా విద్యార్థుల పోటీపడి నీట్-2023 ఫలితాల్లో శ్రీచైతన్య ఆలిండియా టాపర్‌గా నిలిచింది. 720కి 720 మార్కులతో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 1వ ర్యాంకు శ్రీచైతన్య విద్యార్థి బోరా వరుణ్ చక్రవర్తి కైవసం చేసుకోగా 715 మార్కులతో ఆలిండియా 9వ ర్యాంకును ఎస్.వరుణ్, 715 మార్కులతో ఆలిండియా 14వ ర్యాంకును శంశాక్‌కుమార్, 715 మార్కులతో ఆలిండియా 15వ ర్యాంక్‌ను కంచని రఘురామరెడ్డి హస్తగతం చేసుకుని శ్రీచైతన్య సత్తా చాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 15లోపు 4, టాప్ 50లోపు 10, టాప్ 100 లోపు 16 ర్యాంకులు, అలాగే వివిధ కేటగిరీల్లోనూ ఆలిండియా 1,1,1,2,3,3,5,7,7,9,10 ర్యాంకులతో టాప్ 10లోపు 11, టాప్ 100 లోపు 79 ట్యాంకులు ఒక్క శ్రీచైతన్య సాధించింది. 700 మార్కులు ఆపైన 55 మంది శ్రీచైతన్య విద్యార్థులే ఉండటం నీట్‌లో శ్రీచైతన్య అధిపత్యానికి నిదర్శనం. ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 1,,9,14,15 ర్యాంకులతోపాటు ఆల్ కేటగిరీల్లో ఆలిండియా 1,1,1,2,3,3, 5,7,9, 10 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యవే. ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 1వ ర్యాంకుతో పాటు ఎస్‌టీ కేటగిరిలో ఆలిండియా 1వ ర్యాంకులు విజయవాడ శ్రీచైతన్య విద్యార్థులవే. ఎస్టీ కేటగిరిలో 3వ ర్యాంక్,ఎస్టీ కేటగిరిలో ఆలిండియా 7వ ర్యాంకులు హైదరాబాద్ నారాయణగూడ శ్రీచైతన్యవే. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్,ఇన్ఫినిటీ లెర్న్ ఫౌండర్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ దేశంలో నిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తూ అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రోషెడ్యూల్స్,ఇంటర్నల్ ఎగ్జామ్స్,ర్యాంకింగ్ సిస్టమ్స్‌తో ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఘన విజయం సాధించిన విద్యార్థు లను,వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బిఎస్‌రావు అభినందించారు.

## సాక్షులు, బాధితులతో ట్రంప్ మాట్లాడొద్దు

**రహస్య పత్రాల కేసులో కోర్టు షరతు!**



**మయామీ, జూన్ 14:** అధికారిక రహస్య దస్త్రాలను తన ఇంట్లో దాచిన కేసులో అభియోగాలను ఎదుర్కొంటున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మియామీలోని ఫెడరల్ కోర్టులో హాజరయ్యారు. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆయన మేజిస్ట్రేట్ ఎదుట లాంఛనంగా లొంగిపోయారు. అనంతరం న్యాయమూర్తి విచారణ జరిపారు. అయితే న్యాయప్రక్రియ సమయంలో ట్రంప్ చాలా నిశ్శబ్దంగా ఉన్నట్లు అమెరికా మీడియా కథనాలు పేర్కొన్నాయి. కోర్టులో ట్రంప్ ఏమీ మాట్లాడలేదని, ఒకే ఒక్కసారి తన లాయర్‌తో చెవిలో ఏదో చెప్పినట్టు ఆ కథనాలు వెల్లడించాయి. అయితే ఈ కేసులో తన తప్పేమీ లేదని ట్రంప్ తరపు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. దాదాపు 45 నిమిషాల పాటు ఈ విచారణ సాగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ట్రంప్‌పై ప్రయాణ ఆంక్షలు విధించాలా? వద్దా? అన్నదానిపై చర్చ జరిగింది. ట్రంప్ తన పాస్‌పోర్టును సమర్పించాలా అని ప్రతివాదులను న్యాయమూర్తి అడిగారు. ఇందుకు వారు స్పందిస్తూ అవసరం లేదని చెప్పారు. దీంతో ట్రంప్‌పై ఎలాంటి ప్రయాణ ఆంక్షలు లేవని కోర్టు తెలిపింది. అయితే ఓ ప్రత్యేక షరతు విధించింది. ఈ కేసుతో సంబంధమున్న సాక్ష్యులు, బాధితులతో ట్రంప్ ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దని కోర్టు స్పష్టం చేసింది. న్యాయవాదుల ద్వారానే వారితో మాట్లాడాలని సూచించింది. జూన్ 14న ట్రంప్ పుట్టిన రోజు. దానికి ఒక రోజు ముందు జూన్ 13న ఆయన కోర్టుకు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా న్యూజెర్సీలోని తన గోల్ఫ్ కోర్టుకు వెళ్లారు అక్కడ ఆయనకు ఘన స్వాగతం లభించింది. ట్రంప్ మద్దతుదారులు హ్యాపీ బర్త్‌డే అంటూ ఆలపిస్తూ ఆయనకు మద్దతుగా నినాదాలు చేశారు. దీనికి ఆయన స్పందిస్తూ ఇది అద్భుతమైన పుట్టిన రోజు. దీన్ని మరింత గొప్పగా చేద్దాం అని అన్నారు. ఈ సందర్భంగా బైడెన్ సర్కారుపై ట్రంప్ విమర్శలు చేశారు. దేశ చరిత్రలోనే అత్యంత దుర్మార్గమైన, హేయమైన అధికార దుర్వినియోగాన్ని చూస్తున్నాం. ఓ అవినీతిపరుడు అధ్యక్ష పదవిలో కూర్చున్నారు. ఆయన ప్రధాన రాజకీయ ప్రత్యర్థి మోసపూరితంగా పెట్టిన కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్నారు అని దుయ్యబట్టారు. ఈ కేసులో ట్రంప్‌పై మొత్తం 37 అభియోగాలు నమోదయ్యాయి. అమెరికా చరిత్రలో ఇలా ఫెడరల్ అభియోగాలు ఎదుర్కొంటున్న తొలి మాజీ అధ్యక్షుడు ఈయనే కావడం విశేషం. ఇది ఆయన అధ్యక్ష పదవికి పోటీ చేయడానికి అడ్డంకిగా మారడంతో పాటు ఈ కేసులో ఆయన దోషిగా తేలితే యేళ్లపాటు శిక్షపడే అవకాశముంది.

## రాహుల్‌పై కర్ణాటకలో పరువునష్టం కేసు

### సహనిందితులుగా సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ శివకుమార్



**బెంగళూరు, జూన్ 14:** కాంగ్రెస్ నాయకులు ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ క్రిమినల్ పరువునష్టం కేసులో రెండేళ్ల జైలుశిక్ష విధించిన తీర్పుతో ఆయన లోక్‌సభ సభ్యత్వం కోల్పోవడంతోపాటు అత్యవసరంగా ఆయన ఉంటున్న భవనాన్ని సైతం ఖాళీచేయాల్సి వచ్చింది. ఈ తతంగం కొనసాగుతుండగానే మరో పరువునష్టం కేసు కర్ణాటకలో ఆయనపై దాఖలయింది. సహనిందితులుగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన డిప్యూటి డికె శివకుమార్‌లు కూడా ఉన్నారు. వీరందరికీ చీఫ్‌మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ సమన్లు జారీచేసారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేశవప్రసాద్ గతనెల 9వ తేదీ ఈ పిటిషన్ దాఖలుచేసారు. 40శాతం అవినీతి అంటూ తమ ప్రభుత్వంపైనా, పార్టీపైనా ఆరోపణలుచేసి పరువు నష్టం కలిగించారని ఆరోపించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ దినపత్రికల్లో గతనెల 5వ తేదీ ప్రకటనలు ఇస్తూ బిజెపి ప్రభుత్వం 40శాతం అవినీతిలో కూరుకుపోయిందని, గడచిన నాలుగేళ్లలో 1.5 లక్షలకోట్లను దోపిడీచేసిందని ప్రకటించిందనిబిజెపి నేత ఆరోపించారు. దీనిపై ఈముగ్గురునేతల స్పందనను కోరుతూ చీఫ్ మెట్రోపాలిటన్‌మేజిస్ట్రేట్ సమన్లుజారీచేసి విచారణను వాయిదావేసారు.

## మైనింగ్ కింగ్ గాలి జనార్దన్‌రెడ్డి ఆస్తుల జప్తు

**బెంగళూరు, జూన్14:** మైనింగ్ కింగ్, కర్ణాటక మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే, కళ్యాణ రాజ్యప్రగతి పక్ష పార్టీ అధినేత గాలి జనార్ధర్‌రెడ్డికి షాక్ తగిలింది. ఆయన, ఆయన భార్యపై ఉన్న ఆస్తులు జప్తు చేయాలని సిబిఐ ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గాలి జనార్ధన్‌రెడ్డిపై నమోదైన మైనింగ్ అక్రమాలు కేసుల విచారణలో భాగంగా కోర్టు ఈ ఉత్తర్వులు ఇచ్చింది. గాలి జనార్ధన్ రెడ్డి, ఆయన భార్య అరుణ పేరు మీద ఉన్న 124 ఆస్తుల్లో వందకు పైగా ఆస్తులను జప్తు చేసుకోవాలని ఆదేశించింది. గాలి జనార్ధన్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణ పూర్తయ్యే వరకు ఈ ఆస్తులు జప్తులోనే ఉంటాయని సిబిఐ స్పెషల్ కోర్టు స్పష్టం చేసింది. గాలి జనార్ధన్‌రెడ్డి ఆస్తులు, జప్తు చేసేందుకు ఎందుకు అనుమతులు ఇవ్వడం లేదని గతంలో కర్ణాటక ప్రభుత్వాన్ని అప్పట్లో సిబిఐ ప్రత్యేక కోర్టు ప్రశ్నించింది. అయితే దానిపై తాజాగా కర్ణాటక ప్రభుత్వం ప్రమాణ పత్రం దాఖలు చేసింది. గాలి ఆస్తుల జప్తుపై సమర్పించిన ప్రమాణ పత్రంలో కర్ణాటక ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో గాలి జనార్ధన్‌రెడ్డి ఆస్తులు జప్తు చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.



గాలి జనార్ధన్‌రెడ్డి కర్ణాటకతో పాటు తెలంగాణలోనూ ఇళ్లు, ఇంటి స్థలాలు, ప్లాట్లతో పాటు వివిధ ఆస్తులను కొనుగోలు చేసినట్లు సిబిఐ బృందం గుర్తించింది. అక్రమ గనుల తవ్వకాలలోతోనే గాలి ఈ ఆస్తులను కొనుగోలు చేసినట్లు సిబిఐ అధికారులు కోర్టుకు విన్నవించారు. గత ఎన్నికల వేళ జనార్ధన్‌రెడ్డి తన ఆస్తుల వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించారు. ఆ సందర్భంలో మాట్లాడిన గాలి జనార్ధన్‌రెడ్డి తన ఆస్తులను సీజ్ చేసినా భయపడనని తేల్చి చెప్పారు. తాను జైలులో ఉన్న సమయంలో తనకు చెందిన 1200 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేశారని, కోర్టు ద్వారా న్యాయపోరాటం చేసి వాటిని వెనక్కి తెచ్చుకున్నట్లు వెల్లడించారు.

ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో గాలి జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అక్రమ మైనింగ్ కేసులో జైలుకు వెళ్లి వచ్చిన గాలి కర్ణాటక ఎన్నికలకు ముందు కళ్యాణరాజ్యప్రగతి పక్ష పార్టీని స్థాపించారు.

ఈ పార్టీ తరఫున తాజా ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే ఈఎన్నికల్లోఆయన భార్య అరుణ మాత్రం పరాజయం పాలయ్యారు.

## ఛత్తీస్‌గఢ్‌లో వేసవి సెలవులు పొడిగింపు

### 26వరకూ మూసివేయాలని విద్యాశాఖ ఆదేశం




**నయారాయ్‌పూర్, జూన్ 14:** వేసవి ఉష్ణోగ్రతలు మరింతగాపెరుగుతూ వడగాడ్పులు విజృంభిస్తున్న కారణంగా ఛత్తీస్‌ఘర్‌ప్రభుత్వం వేసవి సెలవులను పొడిగించింది. ప్రస్తుతం ఉన్న సెలవులను ఈనెల 26వ తేదీవరకూ పొడిగించినట్లుప్రకటించింది. వాస్తవానికి ఈనెల 16వ తేదీనుంచి బడులు ప్రారంభం కావాల్సి ఉంది. వేసవి వడగాడ్పుల కారణంగానే ఈనెల 26వ తేదీవరకూ పొడిగిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. తదుపరి సమాచారం కోసం విద్యార్థుల తల్లితండ్రులు తమతమ ప్రాంతాల్లోని విద్యాసంస్థల్లో సంప్రదించాలని కోరారు. ముఖ్యమంత్రి భూపేష్‌భాగెల్ ఉత్తర్వులమేరకు ఈ సెలవులను పొడిగించినట్లు తెలిపారు. భారీ స్థాయిలో అత్యంత వేడిమి వాతావరణం కొనసాగుతోందని, ఉష్ణోగ్రతలు కూడా గణనీయంగాపెరుగుతుండటంతో విద్యార్థులకు వడదెబ్బసోకే ప్రమాదం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. రాయ్‌పూర్‌లోని వాతావరణశాఖ వచ్చే నాలుగురోజుల్లో ఉష్ణోగ్రతలు మరింతగాపెరిగే అవకాశం ఉందని ప్రకటించింది. ఛత్తీస్‌ఘర్‌తోపాటే జార్ఖండ్ రాష్ట్రంలో కూడా పాఠశాలలను ఉష్ణోగ్రతల కారణంగానే మూసివేస్తున్నారు.

## ప్రపంచ దేశాల్లో 69కోట్లు దాటేసిన బాధితులు

### 68.91 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, జూన్ 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 69,03,29,203 మందికి కరోనాసోకి వారిలో 68,91,075 మందిచనిపోయినట్లు తేలింది. బాధితుల్లో 37,571 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66,28,02,981 మంది కోలుకోగా మరో 2,06,35,147 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తెలుస్తోంది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.95 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 20.64 లక్షలమందిచనిపోయారు.



మరో 5629 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.03 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.68 కోట్లమందికిపైగాబాధితులుంటే వారిలో 16.35 లక్షలమందిచనిపోయారు. మరో 6007 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 12.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.92 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.78 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.47 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 20.15 కోట్లకుపైగానమోదుకాగా మరో 1.47 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.88 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.57 లక్షలమందిచనిపోయారు.మరో 10,103 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,43,521 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,782 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.21 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,80,559 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.45 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 28,560 మంది చనిపోయారు. రికవరీలు 1.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,36,192 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది.

## నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ శ్లాబ్ కూలి ఒకరు మృతి

**న్యూఢిల్లీ,జూన్ 14:** నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోవడంతో అక్కడే ఉన్న ఒక క్రేన్ ఆపరేటర్ దుర్మరణం పాలయ్యాడు. 48వ నెంబరు జాతీయ రహదారిపై సమల్కా వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ కూలిపోయింది. దీనితో అక్కడే ఉన్న క్రేన్‌పై ఈశకలాలు పడ్డాయి. అక్కడే ఉన్న క్రేన్ ఆపరేటర్ అక్కడికక్కడే మృతిచెందాడు. ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేను కలుపుతూ ఈ ఫ్లైఓవర్‌ను ఢిల్లీలో నిర్మిస్తున్నారు. నైరుతి ఢిల్లీ డిసిపి మనోజ్ మాట్లాడుతూ రెండు పిల్లర్ల మధ్యలో ఉన్న స్పాన్లు అకస్మాత్తుగా కూలి నేలపై పడిపోయాయయని, జెసిపి ఆ ప్రాంతం మీదుగా వెళుతున్న సమయంలో ఆపరేటర్ మహ్మద్ షకీల్ చనిపోయాడు.మృతులు రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌కు చెందినవాడని తెలిందీ. శిథిలాల కింద చిక్కుకుని నలిగిపోయాడు. తీవ్ర గాయాలపాలయిన ఆతడిని ఆసుపత్రికి తరలించడంతో చికిత్సపొందుతుండగా చనిపోయినట్లు డిసిపి తెలిపారు. ట్రాఫిక్‌లేని ప్రాంతంలో కూలడం వల్ల ప్రాణనష్టం లేదన్నారు. ఈప్రమాదంతో ఎన్‌హెచ్48పై ఉన్న ట్రాఫిక్‌ను పూర్తిగా ఇతర మార్గాలకు మళ్లించారు.



## కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి కొత్త నియామకాలు!

**న్యూఢిల్లీ, జూన్14:** కాంగ్రెస్ పార్టీలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పార్టీ అత్యున్నత నిర్ణయాధికార సంస్థ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పునర్వ్యవస్థీకరణపై పార్టీ చీఫ్ మల్లికార్జునఖర్గే దృష్టి సారించారు. ఈ యేడాది డిసెంబర్‌లోనే తెలంగాణ సహా అయిదు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతుండటం, మరో యేడాదిలో సార్వత్రిక ఎన్నికలు ఎదుర్కోవాల్సిన దృష్ట్యా సిడబ్ల్యుసి నియామకాలను పూర్తి చేసే కసరత్తులో పడ్డారు. ఈ యేడాది ఫిబ్రవరిలో చత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో జరిగిన పార్టీ మూడు రోజుల ప్లీనరీ సమావేశంలో, వర్కింగ్ కమిటీ సభ్యులందరినీ నామినేట్ చేసేందుకు పార్టీ అధ్యక్షుడికే పూర్తి అధికారం ఇవ్వాలని స్టీరింగ్ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా కుల, ప్రాంత, రిజర్వేషన్‌ల ప్రాతినిథ్యం ఆధారంగా సభ్యుల ఎంపికను మొదలుపెట్టినట్లు ఎఐసిసి వర్గాలు చెబుతున్నాయి. రాయ్‌పూర్ ప్లీనరీలో తీసుకున్న నిర్ణయం మేరకు సిడబ్ల్యుసిలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మైనారిటీలు,



మహిళలు, 50 ఏళ్లలోపు యువకులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించిన నేపథ్యంలో వీటి ఆధారంగా ఇప్పటికే కొన్ని పేర్లను షార్ట్‌లిస్టు చేసినట్లు తెలుస్తోంది. రాహుల్‌గాంధీ అమెరికా పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన తర్వాత ఈ లిస్ట్‌పై చర్చలు చేసి నెలలోగా తుది ప్రకటన చేస్తారని సమాచారం. ఇక సిడబ్ల్యుసిలోకి తెలుగు రాష్ట్రాల నుంచి ఎవరిని తీసుకుంటారనే దానిపై ఆసక్తి నెలకొంది. ఈ యేడాది చివరన జరగనున్న ఎన్నికల దృష్ట్యా తెలంగాణ నుంచి ఒకరికి అవకాశం దక్కుతుందని ఎఐసిసి వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. బిజెపి పార్టీలో అత్యున్నత పార్లమెంటరీ బోర్డుతో పాటు, కేంద్ర ఎన్నికల కమిటీలో సీనియర్ నేత కె.లక్ష్మణ్‌కు ఆ పార్టీ అవకాశం ఇచ్చింది. మరోపక్క పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా డికెఆరుణకొనసాగుతున్నారు. తెలంగాణ నేతలకు బిజెపి ఇచ్చిన ప్రాధాన్యత మాదిరే రాష్ట్ర నేతలకు రాష్ట్ర హైకమాండ్ సీడబ్ల్యుసిలో ప్రాధాన్యమిస్తుందని భావిస్తున్నారు. ఒకవేళ చోటు కల్పించాలని నిర్ణయిస్తే షార్ట్‌లిస్‌లో ఎంపి లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటి రెడ్డి, వెంకట్ రెడ్డితో పాటు మాజీ ఎంపి వి.హనుమంతరావు పేర్లు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. పదేళ్ల కింద తెలంగాణ నుంచి మాజీ పిసిసి అధ్యక్షుడు కేశవరావు సిడబ్ల్యుసిలో సభ్యునిగా ఉండగా, ఆ తర్వాత రాష్ట్రం నుంచి కొత్త సభ్యుడిగా ఎవరికి అవకాశం దక్కుతుందన్న ఆసక్తి నెలకొంది.

## మణిపూర్‌లో మళ్లీ అల్లర్లు

### కాల్పుల్లో 11 మంది మృతి 15 మందికి గాయాలు

### కర్ఫ్యూవేళలను పెంచిన బీరేన్‌సింగ్ ప్రభుత్వం

**ఇంఫాల్, జూన్ 14:** మణిపూర్‌లో జాతుల మధ్య నలుగుతున్న అంతర్యుద్ధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. శాంతి కమిటీ ఏర్పాటయినా , కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మూడురోజులపాటు పర్యటించి ఇరువర్గాలతో చర్చలుజరిపినా పరిస్థితుల్లో మార్పురాలేదు.మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లలో తాజాగా 11 మంది గ్రామస్తులు చనిపోయారు. ముందురోజురాత్రి పొద్దుపోయాక ఖేమెన్‌లోక్‌గ్రామంలో జరిగిన హింసలో తీవ్ర గాయాలపాలయిన వారిలో 11 మంది చనిపోయినట్లు అధికారులు ప్రకటించారు. అనేకమందినిఆసుపత్రుల్లోని ఐసియుల్లో చేర్చారు. చనిపోయినవారిలో ఒక మహిళకూడా ఉంది. మణిపూర్‌లో మరోసారి కర్ఫ్యూను అమలువేళలను పెంచారు. ఆంక్షలు మరింతగా కఠినంచేసారు. ఇంఫాల్ తూర్పుజిల్లాలోని ఖేమెన్‌లోక్‌గ్రామంలో తలెత్తిన ఘర్షణలు కాల్పులకు దారితీసి. 11 మంది మృతిచెందడంతోపాటు మరో 15 మంది తీవ్రగాయాలపాలయి సమీప ఆసుపత్రుల్లో ఉన్నారు. గిరిజనులు, గిరిజనేతరులమధ్యఘర్షణలు, కాల్పులతో మణిపూర్ దద్దరిల్లుతోంది. తమను ఎస్టీల్లో చేర్చాలని మైయిటీ తెగ ప్రజలు ఆందోళన చేస్తున్నారు. దీనిపై ఎస్టీలుగా ఉన్న కుకీ తెగ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ అంశమే ఇపుడు తీవ్రస్థాయి ఘర్షణలకు దారితీసింది. వందలమందికి గాయాలయ్యాయి. ఇళ్లు, వాహనాలు, దుకాణాలకు ఆందోళనకారులు నిప్పంటించారు. హింసాత్మక ప్రాంతాల్లోనివసించే ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించి తాత్కాలిక బస ఏర్పాటుచేసారు. సిబిఐ దర్యాప్తునకు ఆదేశించడంతోపాటు ప్రత్యేక విచారణ కమిటీ న్యాయవిచారణకు కూడా నియమించినప్పటికీ కుట్రకోణంపైనా, విద్రోహ చర్యలపైనా దర్యాప్తులుజరుగుతున్నాయి.



## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

### కర్ణాటక ఆర్టీసీకి రోజుకు 8.84 కోట్లు నష్టం

**బెంగళూరు, జూన్ 14:** కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం నారిశక్తి పథకం కింద మహిళలకు కర్ణాటక ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం వల్ల రోజుకు 8.84 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోంది. మొట్టమొదటిరోజే కర్ణాటక ఆర్టీసీకి 1.40 కోట్లు నష్టం వచ్చిందని, రెండురోజుల్లోనే మొత్తం వ్యయం ఈ పథకం కింద 10.24 కోట్లుగా ఉందని తేలింది. మొదటిరోజు కర్ణాటక రోడ్ రవాణా సంస్థ 3.58 కోట్లరూపాయలవరకూ నష్టం వాటిల్లింది. సిటీ బస్సుల్లో 1.75 కోట్లు, వాయవ్య కర్ణాటక ప్రాంతంలో రూ.211 కోట్లు నష్టం వచ్చినట్లు తేలింది. ఇక కల్యాణ కర్ణాటక ఆర్టీసికి 1.40 కోట్లు నష్టం భర్తీచేసుకోవాల్సి వస్తుందని తేలింది. ఇదే తీరున కొనసాగితే ఆర్టీసికి సాలీనా 3200 కోట్లనుంచి 3400 కోట్లవరకూ భారం పడుతుందని ఒకరవాణా శాఖ అధికారి వెల్లడించారు. కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్‌ప్రభుత్వం అమలులోకి వచ్చిన వెంటనేఐదు హామీలను అమలుచేస్తామని తొలి సంతకం చేసింది. ఈ మొత్తం హామీల ఖర్చు 59 వేల కోట్లు అవుతుందని కూడా ప్రకటించింది. ఇందుకోసం మిగిలి ఉన్న నెలలకుగాను ప్రభుత్వానికి 41 వేల కోట్లు వ్యయం అవుతుంది. మొత్తం హామీలన్నింటినీ పూర్తిచేయాలంటే ఎలాంటి షరతులు లేకుండా అమలుచేస్తే ఆర్థికశాఖకు 1.03 లక్షలకోట్లు వ్యయం అవుతుందని ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు.

## కాళ్లకు షూలు వేసుకుని పూజలుచేసిన సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, జూన్ 14:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. సిద్ధరామయ్య హిందూ వ్యతిరేకి అంటూ గతంలో బిజెపి నాయకులు ఆరోపణలు చేసిన విషయం విదితమే. ఇప్పుడు హిందువులు పవిత్రంగా పూజలు చేసే సమయంలో పాదరక్షలు వదిలి కాళ్ల మీద నిలబడి పూజలు చేస్తారని అందరికి తెలుసు. బెంగళూరులో సహకర సమృద్ధి సౌధ భవనానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సిఎం సిద్ధరామయ్య కాళ్లకు షూలు వేసుకుని పూజలు చేసి అడ్డంగా చిక్కిపోయారు. బెంగళూరులో సహకార శాఖ ఆధ్వర్యంలో సహకార సమృద్ధి సౌధ భవనానికి బుధవారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం సిద్ధరామయ్య కాళ్లకు షూలు వేసుకుని అలాగే పూజలు చేయడంతో మీడియా కెమెరాల కంటికి చిక్కారు. సిఎం సిద్ధరామయ్యతో పాటు కర్ణాటక సహకార శాఖ మంత్రి కెఎన్.రాజన్న, న్యాయశాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి హెచ్‌కె పాటిల్, మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సిఎం సిద్ధరామయ్యతో పాటు ఈ మంత్రులు అందరూ షూలు, పాదరక్షలు వేసుకుని పూజలు చేశారు. షూలు వేసుకునే సిద్ధరామయ్య దేవుడికి పూలు సమర్పించి పూజలు చేస్తూ కనిపించారు.



సాధారణంగా పూజలు చేసేటప్పుడు పాదరక్షలు, చెప్పులు, షూలు తీసేయడం హిందూ సాంప్రదాయం ప్రకారం ఆనవాయితీ. చెప్పులు తీసేసి పూజలు చేయడం దేవుని పట్ల చేపే గౌరవం, స్వచ్ఛమైన మనస్సుతో కూడిన భక్తితో పూజలు చేస్తారు. అయితే సిద్ధరామయ్య బూట్లు తొడుక్కోవడమే కాకుండా ఆయన వెంట ఉన్న మంత్రులు కూడా అదే బాట పట్టి పూజలు చేశారు. అందరూ పాదరక్షలు వేసుకుని భూమి పూజ చేసినట్లు వెలుగు చూసింది. కొన్ని ప్రాంతాలను మనం అత్యంత పవిత్రమైన ప్రదేశంగా భావిస్తాం. అటువంటి ప్రదేశం శుభ్రంగా మరియు ఆరోగ్యంగా ఉండాలి. అప్పుడు పాజిటివ్ ఎనర్జీ వస్తుంది. సంతోషకరమైన వాతావరణంలో స్థిరపడతారు. మన పాదాలను రక్షించుకోవడానికి పాదరక్షలను ఉపయోగిస్తాం. మనకు తోచినప్పుడల్లా ధరించి తిరుగుతున్నాం. నేలమీద చాలా మురికి, క్రిములు ఉంటాయని మనం పాదరక్షలు వేసుకుంటాం. పవిత్ర స్థలాలకు వీటిని ధరించడం వల్ల ఆ ప్రదేశం అపవిత్రం అవుతుంది. అలాగే నెగెటివ్ ఎనర్జీ ఆకర్షణ పెరుగుతుంది. కాబట్టి ఇళ్లు, దేవాలయాల లోపల బూట్లు, చెప్పులు ధరించరాదని చెబుతారు.

ఇలాంటి సున్నిత విషయాలు తెలిసి కూడా సిఎం సిద్ధరామయ్య, మంత్రులు బూట్లు వేసుకుని భూమి పూజలు చేశారని వెలుగు చూడడంతో ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. హిందూ మతం మనోభావాలను కావాలనే వీళ్ల దెబ్బ తీస్తున్నారని బిజెపి కార్యకర్తలు మండిపడుతున్నారు.



## భారత్‌నుంచి వలసలు పోతున్న బిలియనీర్లు!

**న్యూఢిల్లీ, జూన్14:** భారత్ నుంచి విదేశాలకు వెళ్లిపోయే సంపన్నుల సంఖ్య భారీగా ఉంటోంది. కేవలం 2023లోనే సుమారు 6500 మంది అత్యధిక ఆదాయం కలిగిన వ్యక్తులు దేశం విడిచి వెళ్లే అవకాశం ఉందని తాజా అధ్యయనం పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు, సంపన్నుల కదలికల తీరును విశ్లేషించే హెన్లీ ప్రైవేట్ మైగ్రేషన్ నివేదిక 2023 ఈ వివరాలను వెల్లడించింది. హెన్లీ అండ్ పార్ట్నర్స్ ప్రకారం 10 లక్షల డాలర్లు అంతకంటే ఎక్కువ పెట్టుబడులు పెట్టే వారిని మిలియనీర్లు లేదా అత్యధిక సంపద కలిగిన వ్యక్తులుగా పరిగణిస్తుంది. సంపన్నులను కోల్పోతున్న దేశాల జాబితాలో ఈ యేడాది చైనా ముందు నిలిచింది. 2023లో చైనా నుంచి దాదాపు 13,500 మంది హెచ్‌ఎన్‌డబ్ల్యుఐలు వలస వెళతారని అంచనా. తర్వాతి స్థానంలో భారత్‌ఉన్నప్పటికీ గతేదాడితో పోలిస్తే మాత్రం ఈ సంఖ్య తక్కువే. గతేదాదిలో భారత్ నుంచి 7500 మంది సంపన్నులు వలస వెళ్లారని అంచనా. ఈ యేడాది వెళ్లేవారిలో ఎక్కువగా దుబాయ్, సింగపూర్ దేశాలకు వలస వెళుతున్నట్లు తేలింది. ఇక యుకె నుంచి 3200 మంది రష్యా నుంచి 3 వేల మంది వెళ్లిపోనున్నారట. బ్రిటన్‌లో ఈ సంఖ్య గతేదాడితో పోలిస్తే రెట్టింపుగా ఉంది. ఇలా గడిచిన దశాబ్దకాలంగా మిలియనీర్ల వలసల్లో భారీ పెరుగుదల కనిపిస్తోందని హెన్లీ అండ్ పార్ట్నర్స్ సిఇఒ డాక్టర్ జెయుర్గ్ స్టెఫెన్ పేర్కొన్నారు. భారత్ నుంచి భారీ సంఖ్యలో వెళ్లిపోతున్నప్పటికీ అంతకుమించిన సంఖ్యలో మిలియనీర్లు తయారవుతున్నారని న్యూవరల్డ్ వెల్త్‌కు చెందిన పరిశోధకుడు ఆండ్రూ ఆమోయిల్స్ పేర్కొన్నారు. అందుకే ఇలా భారత్ నుంచి వలసలు ఉంటున్నప్పటికీ ప్రమాదం ఏమీ లేదని అభిప్రాయపడ్డారు. అయితే విదేశీ పన్ను చెల్లింపులకు సంబంధించి భారత్‌లో కఠిన నిబంధనలు ఉండటం వంటి సమస్యలు విదేశాల్లో పెట్టుబడుల ఆసక్తికి కారణమవుతున్నాయని మార్కెట్ నిపుణురాలు సునీతాసింగ్ పేర్కొన్నారు.

## తమిళ మంత్రి సెంథిల్ బాలాజీ అరెస్ట్

### మనీలాండరింగ్ కేసు


**చెన్నై, జూన్ 14:** ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సారథ్యంలో తమిళనాడులో అధికారంలో ఉన్న డిఎంకెకు చెందిన కీలక నాయకుల నివాసాలపై గతంలో జరిగిన ఆదాయపు పన్ను శాఖ అధికారులు మెరుపుదాడులు, అరెస్టులకు దారి తీశాయి. విద్యుత్, ఎక్సైజ్ శాఖ మంత్రి వి సెంథిల్ బాలాజీ అరెస్ట్ అయ్యారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన తమిళనాడు రాజకీయాల్లో కలకలం రేపుతోంది. సెంథిల్ బాలాజీ మనీలాండరింగ్ పాల్పడినట్లు తేలడంతో ఆయనను అరెస్టు చేశారు. వైద్య పరీక్షల కోసం చెన్నైలోని ఒమందురార్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బుధవారం ఉదయం ఆసుపత్రిలో ఆయనను తోటి మంత్రులు పొన్ముడి, అన్బిల్ మహేష్ సహా డిఎంకెకు చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఇడి, ఐటి, సిబిఐని ప్రయోగిస్తోందని, వాటిని తన రాజకీయ అవసరాల కోసం వినియోగించుకుంటోందంటూ మండి పడ్డారు. అయితే బుధవారం తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా ఒమందురార్ ఆసుపత్రికి చేరుకున్నారు. సెంథిల్ బాలాజీని పరా మర్శించారు. ఆయనకు ధైర్యం చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆసుపత్రి నుంచి బయటికి వచ్చిన అనంతరం స్టాలిన్ విలేకరులతో క్లుప్తంగా మాట్లాడారు. రాజకీయంగా తమను ఇబ్బందులకు గురి చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, మంత్రి వీ సెంథిల్ బాలాజీకి డాక్టర్లు కొరొనరీ యాంజియోగ్రామ్‌ను నిర్వహించారు. గుండె సంబంధిత ఇబ్బందులు ఉన్నట్లు గుర్తించారు. దీని కోసం వెంటనే బైపాస్ సర్జరీ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ హెల్త్ బులెటిన్‌ను విడుదల చేశారు. కాగా సెంథిల్ బాలాజీ అరెస్ట్ వ్యవహారం రాజకీయ విమర్శలకు దారి తీసింది. అధికార డిఎంకె, ప్రతిపక్ష ఎఐఎడిఎంకె- బిజెపి నాయకుల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసు కుంటోన్నారు. సెంథిల్ బాలాజీ అరెస్ట్ పట్ల డిఎంకె చేస్తోన్న విమర్శలను వారు తిప్పికొడుతున్నారు. ఇడి అధికారులు తమ పని తాము చేసుకుపోతున్నారని, ఇందులో రాజకీయ జోక్యం లేదని అంటోన్నారు. ఈ అరెస్ట్‌తో తమిళనాడులో పలు చోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డికెంకె కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్ల మీదికి వచ్చారు. నిరసన ప్రదర్శనలను చేపట్టారు. సెంథిల్ బాలాజీ సొంత అసెంబ్లీ నియోజకవర్గం కరూర్‌లో ఆయన అభిమానులు భారీ సంఖ్యలో ర్యాలీతీశారు. బిజెపి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.





## భార్య, కుమార్తెలను ముక్కలుచేసి కాల్వలో పడేసిన శాడిస్టు భర్త

**సూరత్, జూన్ 14:** కేంద్రపాలిత ప్రాంతం డయ్యూడామన్ దాద్రా నాగర్ హవేలి ప్రనాంతంలో 52 ఏళ్ల వ్యాపారి తన 43 ఏళ్ల భార్య, 15 ఏళ్లకుమార్తెలను చంపి ముక్కలుచేసి కాలువలో పడేసినట్లు పోలీసులు గుర్తించి నిందితుడిని అరెస్టుచేసారు. యోగేష్ మెహతా అనే వ్యాపారి మొదట తన కుమార్తెను హత్యచేసాడు. ముందు ఆమె తన తల్లి రేష్మాను తండ్రి ఘాతుకంనుంచి కాపాడేందుకు ప్రయత్నించడంతో మెహతా ఆమెను హత్యచేసాడు. ఆ తర్వాత భార్యను హత్యచేసి అమాయకుడిగా నటిస్తూ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్‌చేసి తన భార్య హత్యకు గురయిందని ఫిర్యాదుచేసాడు. పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించడంతో ఈ వ్యాపారి తన నేరాన్ని అంగీకరించాడు. ఈ హత్యజరిగిన సమయం ఇతర వివరాలను రాబడుతున్నారు. ఈనెల 10వ తేదీ కుమార్తె హత్యకు గురయిందని, ఆమె శం ముక్కలుచేసి కాలువలో పడేసినట్లు చెప్పాడు. ఆ తర్వాత రోజు కొన్ని మృతదేహం ముక్కలను దాద్రా గ్రామంలోని డెమ్ని కాలువలో గుర్తించినట్లుపోలీసులు తెలిపారు. సిల్వాసాలోని పోలీసులు ఈ కేసును సవాల్‌గా తీసుకుని అసలు మెమతా ఈ హత్యలు యెందుకు చేసాడన్న కోణంలో దర్యాప్తుచేస్తున్నాడు. మెహతాకు నాలువడికే వ్యాపారం ఉంది. సిల్వాసా, నవ్‌సారిలో ఆస్తులున్నాయి. ఆతనికి ఆర్థికబాధలేమీ లేవని, సంపన్నుడుగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. హత్యకోసం మెహతా ఒక సుత్తిని ఉపయోగించాడు. ఆ తర్వాత వారిని ముక్కలుగాచేసేందుకు ఒక పొడవాటి కత్తిని ఉపయోగించాడు. వికలాంగురాలైన 18 ఏళ్ల కుమార్తెముందే ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు పోలీసులు సుత్తి, కత్తిని స్వాధీనంచేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.



## టోరీబోవీ మృతిపై వీడిన సస్పెన్స్

**ఫ్లోరిడా:** అమెరికన్‌స్ప్రింటర్, లాంగ్ జంపర్, ఒలింపిక్ పతకాల విజేత టోరీ బోవీ మృతిపై అనుమానాలు పెరుగుతున్నాయి. గత మేనెలలో తన ఇంట్లోనే విగతజీవిగా పడి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆమె మృతికి సంబంధించిన పోస్టుమార్టంనివేదికలో విస్తుపోయే నిజాలు వెల్లడి అయ్యాయి. ఆసమయానికి ఆమె ఎనిమిది నెలల గర్భవతి అని ప్రసవ వేదన సమస్యలతోనే మృతిచెందినట్లు తేలింది. ఒక్కసారిగా బిపి పెరగడంతోనే ప్రాణాలు కోల్పోయినట్లు నివేదిక వెల్లడించింది. గర్భధారణ సమయంలో తలెత్తే శ్వాసకోశ సమస్యలు పురిటినొప్పులు, అధిక రక్తపోటు వల్ల టోరీ బోవీ మృతిచెందిందని అధికారులు తెలిపారు. టోరీబోవీ తనకు తానుగా ఏదో చేసుకుందున్న ప్రచారం హోరెత్తింది. ఇపుడు నిజం తెలిసిందని, ప్రచారంచేసినవారు క్షమాపణలు చెపుతారని ఆశిస్తున్నట్లు ఆమెప్రతినిధి కింబర్లే హోలాండ్ తెలిపింది.

ఫ్లోరిడాలోని ఒర్లాండోలో నివసించే 32 ఏళ్ల టోరీ బోవీ కొన్నిరోజులుగా కనిపించడంలేదు. దీనితో అధికారులు అథ్లెట్ ఇంటికి వెళ్లగా ఆమె విగతజీవిగా కనిపించింది. ఆమెది సహజమరణమే అయి ఉండచ్చని అధికారులుసైతం ఏకీభవించారు. టోరీ మృతిపట్ల ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడు థామస్ బాచ్, తోటిఒలింపిక్ చాంపియన్లు అథ్లెట్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. 2016లో జరిగిన రియో ఒలింపిక్‌గేమ్స్‌లో టోరీ బోవీ మూడు పతకాలు గెలిచింది.

## అథ్లెటిక్స్ సెలక్షన్ కమిటీ చీఫ్ రాజీనామా

**న్యూఢిల్లీ:** భారత్ అథ్లెటిక్స్ సమాఖ్య సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌పదవికి గుర్‌బచన్‌సింగ్ రణ్‌ధావా రాజీనామాచేసారు. 18 ఏళ్లుగా ఈపదవిలో ఉన్న ఆయన వయసు భారం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. 84 ఏళ్ల రణధావా 1962 ఆసియా క్రీడల్లో డెక్లాథ్లాన్‌లో స్వర్ణపతకం నెగ్గారు. 1964 టోక్యోఒలింపిక్స్‌లో 110 మీటర్ల హర్డిల్స్‌లో ఐదోస్థానంలో నిలిచాడు. వయసు పైబడటంతో వందశాతం నాబాధ్యతలునిర్వహించలేకపోతున్నట్లు చెప్పారు. అందుకే తన పదవికి రాజీనామాచేస్తున్నట్లు తెలిపారు. భారత అథ్లెటిక్స్‌కు మంచిరోజులు వచ్చాయి. నీరజ్‌చోప్రారూపంలో మనకు ఒక ఒలింపిక్ ఛాంపియన్ లభించాడని రణ్‌ధావా అన్నాడు. 1964 టోక్యోఒలింపిక్స్‌లో భారత బృందానికి పతాకధారిగా వ్యవహరించిన రణ్‌ధావాకు 1961లో అర్జున అవార్డు 2015లో పద్మశ్రీ పురస్కారం లభించాయి.

# హెడ్‌కోచ్ ద్రావిడ్‌కు గండం?

### పరిశీలనలో ఐదుగురి పేర్లు



**న్యూఢిల్లీ:** డబ్ల్యుటిసి ఫైనల్‌లో టీమిండియా ఘోరపరాజయం తర్వాత జట్టులోమార్పులు తప్పవన్న అంచనాలు పెరిగాయి. ఆటగాళ్లతోపాటు సహా యక సిబ్బందిని కూడా బిసిసిఐ మార్చే అవకాశం ఉంది. ముఖ్యంగా హెడ్‌కోచ్‌పదవినుంచి రాహుల్‌ద్రవిడ్‌ను తప్పిస్తారన్న ప్రచారం పెరిగింది. అండర్19 కోచ్‌గా రెండుప్రపంచకప్‌లు అందించిన రాహుల్ ద్రవిడ్‌పై బిసిసిఐ భారీ ఆశలు పెట్టుకుంది. కానీ 2021 నవంబరులో టీమిండియా హెడ్‌కోచ్‌గాబాధ్యతలుచేపట్టిన ద్రావిడ్ అంచనాలు అందుకోవడంలో విఫలం అయ్యాడు. గత ఏడాది ఆసియాకప్ ఫైనల్‌చేరలేకపోయిన భారత్ ఆ తర్వాత టి20 వరల్డ్‌కప్‌లో సెమీస్‌లోనే నిరాశపరిచింది. డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో 209 పరుగుల తేడాతో ఘోర ఓటమిని చవిచూసింది. దీనితోద్రావిడ్‌పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. అక్టోబరు నవంబరు వరకూ జరిగే వరల్డ్‌కప్ వరకూ ఆతడే హెడ్‌కోచ్‌గా కొనసాగుతాడు. కానీ టీమిండియా హెడ్‌కోచ్‌రేసులో ఈ ఐదుగురు మాజీ క్రికెటర్లు ఇప్పటినుంచే తమవంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఐపిఎల్ గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్‌గా ఉన్న ఆశిష్‌నెహ్రా పేరు ముందు వినిపిస్తోంది. ఈసీజన్‌లో గుజరాతను ఫైనల్స్‌కు చేర్చాడు. ఇంగ్లండ్ తరహాలో పార్మాట్ల వారీగాకోచ్ లను నియమించాలని బిసిసిఐ భావిస్తే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో నెహ్రాకే ఓటు వేస్తుంది. ఆస్ట్రేలియా హెడ్‌కోచ్‌గా వ్యవహరించిన జస్టిన్ లాంగర్‌కూడ ఆమంచి ఆప్షనే. ఆతడి శిఽణలోనే ఆసీస్ జట్టు 2021 టి20 ప్రపంచకప్ గెలిచింది. 2021:22 యాషెస్ సిరీస్‌ను కూడా గెలిచింది. అందుకే టీమిండియా ఓటమి తర్వాత ద్రావిడ్‌ను తప్పించి ఆతడి స్థానంలో లాంగర్ లేదా ధోనీకి బాధ్యతలు ఇవ్వాలని కూడా బిసిసిఐకి డిమాండ్లువచ్చాయి. ఇక కివీస్‌జట్టు మాజీ కెప్టెన్ ఓపెనర్ అయిన స్టీఫెన్ ఫ్లెమింగ్ పదేళ్లనుంచిచెన్నై సూపర్‌కింగ్స్ హెడ్‌కోచ్‌గా ఉన్నాడు. ఐపిఎల్‌లో ఐదు టైటిళ్లు గెలిచిన హెడ్‌కోచ్ ఆతడు మాత్రమే. టీమిండియా హెడ్‌కోచ్ స్థానంపైనా ఆయనపేరు పరి శీలనలో ఉంది. ఇక మాజీ ఓపెనర్, లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా వ్యవహరించిన గౌతమ్ గంభీర్‌కూడా ఒకరు. రెండుసీజన్లలో లక్నోజట్టు ప్లేఆఫ్స్ చేరింది. కలిసికట్టుగా జట్టునుగెలిపించడం ముఖ్యం అని నమ్మేవాళ్లలో గంభీర్ ముందుంటాడు. ఇక పరిస్థితులను అంచనావేయడంలో అందెవేసిన చేయిగా ఉన్న రికీపాంటింగ్‌పేరుకూడా వినిపిస్తోంది. 2015లో ఆతడి నేతృత్వంలోనే ముంబయి జట్టు ఐపిఎల్ టైటిల్ సాధించింది. 2020లో ఢిల్లీకేపిటల్స్‌ను ఫైనల్స్‌కు చేర్చడంలో పాంటింగ్ కీలకంగా ఉన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌లోనూ ఆతడి అంచనాలు నిజం అయ్యాయి. అందువల్లన ఆతడినే జట్టుకోచ్‌కు నియమించవచ్చన్న భావన కూడా వ్యక్తం అవుతోంది.

## చికిత్సలతో పంత్ హైస్పీడ్ రికవరీ

**న్యూఢిల్లీ:** టీమిండియా క్రికెటర్ వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ శరవేగంగా కోలుకుంటూన్నడు. మొన్నటివరకూ ఊతకర్ర సాయంతో నడిచిన పంత్ ఇపుడు ఎవరిసాయం లేకుండా నడుస్తున్నాడు. జిమ్‌లో వర్కౌట్లు కూడా చేస్తున్నాడు. ఎవరిసాయం లేకుండానే మెట్లు ఎక్కుతున్నాడు. అతి తొందరలోనే పంత్ నెట్స్‌లోప్రాక్టీస్‌కూడా మొదలుపెట్టే సూచనలున్నాయని తెలుస్తోంది. ఐపిఎల్ 2024 వరకూ రిషబ్‌పంత్ పూర్తిగా కోలుకునే అవకాశం ఉంది.

పంత్ వేగంగా కోలుకోవడంపై ఫ్యాన్స్ సంబరపడుతున్నారు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీతోపాటు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో రిషబ్‌పంత్ లేని లోటు స్పష్టంగా కనిపించిందని కామెంట్స్‌చేస్తున్నారు. పంత్‌ను భర్తీచేసే వికెట్‌కీపర్‌లేడని, టెస్టుల్లో వికెట్‌కీపర్ బ్యాటర్‌గా పంత్‌కు ఎవ్వరూ సాటిరారని పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం బిసిసిఐ మెడికల్ టీమ్ పర్యవేక్షణలో రిషబ్‌పంత్ చికిత్సతీసుకుంటున్నాడు. మైదానంలో బరిలోకి దిగేందుకు పంత్ ఎంతో ఉత్సాహంతో ఉన్నాడు.

## వచ్చే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌కు టీమిండియా షెడ్యూలు విడుదల



**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ 2024:25కు సంబంధించి టీమి4ండియా మ్యాచ్‌ల షెడ్యూలు విడుదలయింది. జులైలో విండీస్‌తోజరిగే రెండు టెస్టుల సిరీస్‌తోభారత్‌మ్యాచ్‌లు మొదలవుతాయి. రెండుసార్లు టెస్టు ఛాంపియన్‌షిప్‌కు ఫైనల్‌వరకూ వెళ్లిన టీమిండియా మరికొన్ని రోజుల్లోనే 2023:25 షెడ్యూలుప్రారంభిస్తోంది.వచ్చే ప్రపంచటెస్టుఛాంపియన్‌షిప్‌లో టీమిండియా మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూలు విడుదలచేసారు. ఈసారి టీమిండియా మొత్తం 19 టెస్టులు ఆడుతుంది. స్వదేశంలో ఇంగ్లండ్‌తో ఐదు, బంగ్లాదేశ్‌తోరెండు, న్యూజిలాండ్‌తోమూడు టెస్టులు ఆడనుంది. భారత్ వెలుపల విండీస్‌తో రెండు, దక్షిణాఫ్రికాతో రెండు, ఆస్ట్రేలియాతో ఐదు టెస్టులు ఆడుతుంది. టీమిండియా పరంగా విండీస్‌లో జులై 12నుంచి 16వరకూ ఆ తర్వాత అదేనెల 20 నుంచి 24 వరకూ రెండు వేదికల్లో మ్యాచ్‌లు ఆడుతుంది. దక్షిణాఫ్రికాలో డిసెంబరు 2023లతోను, జనవరి 2024లోను రెండుటెస్టులు ఆడుతుంది. ఇక 2024 భారత్‌లో ఇంగ్లండ్‌తో ఐదు టెస్టులు ఆడాల్సి ఉంది. ఇక 2024 సెప్టెంబరు అక్టోబరులో బంగ్లాదేశ్‌తో స్వదేశంలోజరిగే రెండు టెస్టుల్లో పాల్గొంటుంది. అలాగే 2024 నవంబరు, అక్టోబరునెలల్లో భారత్‌లోపర్యటించే న్యూజిలాండ్‌తో మూడు టెస్టులు ఆడుతుంది. అదేవిధంగా 2024 నవంబరు, 2025 జనవరి నెలలమధ్యలో ఆస్ట్రేలియాలో భారత్ పర్యటించి బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ కింద ఐదు టెస్టులు ఆడుతుంది.



# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆసీస్ క్రికెటర్లదే హవా

### భారత్‌నుంచి అజింక్యారహానె ఒకే ఒక్కడు..


**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్ మండలితాజాగా టెస్ట్‌ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. భారత మిడిలార్డర్ బ్యాటర్ అజింక్యరహానె దూసుకొచ్చాడు. టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆసీస్‌పై కీలక ఇన్నింగ్స్ ఆడటంతో ఏకంగా 37వ స్థానంలోకి వచ్చాడు. అలాగే అర్థసెంచరీ సాధించిన శార్దూల్ ఠాకూర్ ఆరుస్థానాలు మెరుగయ్యాడు. 94వ ర్యాంకులో ఉన్నాడు. టాప్ పదిలో తొలిమూడు స్థానాలు ఆసీస్ బ్యాటర్లవే కావడం విశేషం.

మార్నస్ లబుషేన్ 903 పాయింట్లు, స్టీవ్ స్మిత్ 885 పాయింట్లు, ట్రావిస్ హెడ్ 884 పాయింట్లతో వరుసగా తొలి మూడు ర్యాంకులు సాధించారు. భారత్ తరపున రిషబ్‌పంత్ 758పాయింట్లతో పదోస్థానంలో టాప్‌పదిలో ఉన్నాడు. రోహిత్‌శర్మ 12వ ర్యాంకు, విరాట్‌కోహ్లి 13వ ర్యాంకులో ఉన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్ ఆడకపోయినా బౌలర్ల విభాగంలో రవిచంద్రన్ అశ్విన్ 860 పాయింట్లతో తన మొదటిస్థానం నిలుపుకున్నాడు. జేమ్స్ అండర్సన్ 850 పాయింట్లతోను, పాట్ కమిన్స్ 829 పాయింట్లతో తర్వాత స్థానాల్లో నిలిచారు. డబ్ల్యుయటిసి ఫైనల్ రెండో ఇన్నింగ్స్‌లో కీలకమైన నాలుగు వికెట్లు తీసిన ఆసీస్ బౌలర్ నాథన్ లయన్ 777 పాయింట్లతో ఒక ర్యాంకును మెరుగుపరుచుకుని ఒలి రాబిన్‌సన్‌తో కలిసి సంయుక్తంగా ఆరోస్థానంలో నిలిచాడు. ఈ విభాగంలో జస్‌ప్రీత్‌బుమ్రా 772 పాయింట్లతో రెండుస్థానాలు కోల్పోయి ఎనిమిదవ ర్యాంకులోకి వెళ్లాడు. రవీంద్రజడేజా యధావిధిగా 765 పాయింట్లతో తొమ్మిదవ స్థానంలోనే ఉన్నాడు.

టెస్టు ర్యాంకింగ్స్‌లో పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ 862 పాయింట్లతో ఒక ర్యాంక్ కిదికి దిగజారి ఐదోస్థానంలో ఉన్నాడు. అయితే టెస్టుల్లో విరాట్‌కోహ్లి, స్టీవ్‌స్మిత్‌ను అధిగమించాడు. గత 20 ఇన్నింగ్స్‌లో అత్యధిక సగటు సాధించిన బ్యాటర్‌గా రికార్డు సాధించాడు. బాబర్ 69.10 సగటుతోపరుగులుసాధించాడు. ఇందులో నాలుగు సెంచరీలు, ఎనిమిది హాఫ్‌సెంచరీలున్నాయి. ఇక స్టీవ్‌స్మిత్ గత 30 ఇన్నింగ్స్‌లో 55.40 సగటుతో పరుగులు రాబట్టాడు. అదే ఇంగ్లండ్ ఆటగాడు జోరూట్ గత 34 ఇన్నింగ్స్‌లో 54.20 సగటుతోను, ఏంజెలో మాథ్యూస్ 16 ఇన్నింగ్స్‌లో 489.40 సగటుతోను విరాట్‌కోహ్లి 27 ఇన్నింగ్స్‌లో 34.65 సాగుతోనూ పరుగులుసాధించారు.

# మైక్రోసాఫ్ట్‌కు ఫెడరల్ కోర్టు షాక్!

**వాషింగ్టన్, జూన్ 14:** ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌కు అమెరికా ఫెడరల్ కోర్టు భారీ షాకిచ్చింది. 69 బిలియన్ డాలర్లకు గేమింగ్ దిగ్గజం యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను మైక్రోసాఫ్ట్ కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. ఈ తరుణంలో అమెరికా ఫెడరల్ కోర్టు బిలియన్ డాలర్ల భారీ కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆదేశాలు జారీచేసింది. బ్లిజార్డ్‌ను మైక్రోసాఫ్ట్ కొనుగోలు చేయడాన్ని దీర్ఘకాలిక నిషేధం విధించాలని ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) ఫెడరల్‌కోర్టును కోరింది. ఆ మరుసటి రోజు జరిగిన విచారణలో అమెరికా ఫెడరల్ జడ్జ్ ఎడ్వర్డ్ దవిలా గేమింగ్ సంస్థ క్రయ, విక్రయాలు లేకుండా ఆదేశాలు జారీచేసినట్లు తీర్పులో తెలిపారు. ఇదే అంశంపై శాన్‌ఫ్రాన్సిస్కో ఫెడరల్ కోర్టు జూన్ 22, 23న విచారణ జరపనుంది. ఇక బ్లిజార్డ్ కొనుగోలు దేశ (యుఎస్) యాంటీట్రస్ట్ చట్టనిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? లేదంటే విరుద్ధంగా ఉన్నాయ అని నిర్ధారించనుంది. అప్పటి వరకు కంపెనీకొనుగోలుతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాత్కాలిక కొనుగోళ్ల వాయిదా వేస్తున్నట్లు రెగ్యులేటర్ ఫైలింగ్‌లో పేర్కొంది. చైనా టెన్సెంట్, జపాన్ ప్లేస్టేషన్ తయారీదారు సోనీ తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద గేమింగ్ సంస్థగా అవతరించేలా మైక్రోసాఫ్ట్ గత యేడాది ప్రారంభంలో బ్లిజార్డ్ కొనుగోలు కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ కొనుగోళ్లపై యూరోపియన్ యూనియన్ అంగీకరించింది. కానీ ఈ విక్రయం క్లౌడ్ గేమింగ్‌లో పోటీని నిరోధిస్తుందని భావించిన బ్రిటన్ కాంపిటీషన్ అండ్ మార్కెట్స్ అథారిటీ వ్యతిరేకించింది. ఈ తరుణంలో 'కాల్ ఆఫ్ డ్యూటీ' విడియో గేమ్ సిరీస్‌ను విడుదల చేసేలా యాక్టివిజన్ పేరెంట్ కంపెనీ యాక్టివిజన్ బ్లిజార్డ్‌తో లావాదేవీలు జరగకుండా ఆపాలని, ఈ లావాదేవీలు విడియో గేమ్ సంస్థల నుంచి ఎదురవుతున్న పోటీని అణచివేస్తుందనే ఆందోళనపై ఫెడరల్ ట్రేడ్ కమిషన్‌లో దావా నమోదైంది. తాజాగా ఫెడరల్ కోర్టు కూడా యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను మైక్రోసాఫ్ట్ కొనుగోలు చేయడానికి తాత్కాలికంగా నిషేధిస్తూ నిర్ణయం తీసుకోవడం గేమింగ్ పరిశ్రమలో చర్చాంశనీయంగా మారింది. ఎఫ్‌టిసి నిబంధనలకు అనుగుణంగా యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను కొనుగోలు చేస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ తెలిపింది. అంతేకాకుండా కాల్ ఆఫ్ డ్యూటీ తరహా విడియో గేమ్ సిరీస్‌లను రాబోయే 10 యేళ్లలో సోనీతో పాటు ఇతర ప్రత్యర్థి సంస్థలకు అందిస్తామని హామీ ఇచ్చింది.




## అప్పుల కోసం అదానీ తిప్పలు..

**ముంబై, జూన్ 14:** గత యేడాది గౌతమ్ అదానీ తన వ్యాపారాలను విస్తరించడంలో వేగంగా అడుగులు వేసిన విషయం విదితమే. ఈ క్రమంలోనే అంబుజా సిమెంట్స్, ఏసిసి కంపెనీలను సొంతం చేసుకున్నారు. ఈ మెగా డీల్ కోసం భారీ మొత్తంలో రుణాలను అదానీ గ్రూప్ తీసుకుంది. అయితే ప్రస్తుతం 3.8 బిలియన్ డాలర్లు లేదా రూ.30,100 కోట్ల అప్పు రీ-ఫైనాన్సింగ్ కోసం అంతర్జాతీయ బ్యాంకులతో చర్చలు జరుపుతోందని సమాచారం. ఈ రుణం అంబుజా సిమెంట్స్ కొనుగోలుతో ముడిపడి ఉంది. అంబుజా సిమెంట్స్, ఎసిసిలో హోల్‌సిమ్ గ్రూప్ మొత్తం వాటాను గతేడాది సెప్టెంబర్‌లో అదానీ గ్రూప్ కొనుగోలు చేసిన విషయం విదితమే. బార్క్లేస్, డాయిష్ బ్యాంకు ఏజీ, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, మిస్తుబిషి యుఎఫ్‌జె ఫైనాన్షియల్ గ్రూప్ వంటి బ్యాంకులతో చర్చలు జరుగుతున్నాయి. ఈ ప్రక్రియ దాదాపు 3-4 నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై ప్రస్తుతం ఇటు అదానీ గ్రూప్ కానీ అటు ఫైనాన్స్ సంస్థలు



కానీ ఎలాంటి ప్రకటన చేయలేదు. జనవరిలో హిండెన్‌బర్గ్ ఆరోపణల తర్వాత తొలిసారిగా అదానీ గ్రూప్ డెట్ రీఫైనాన్సింగ్ కోసం వెళుతోంది. దీనికి ముందు గ్రూప్ అనేక రుణాలను గడువు కంటే ముందే చెల్లించి ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని నింపింది. ప్రస్తుతం అదానీ గ్రూప్ చేస్తున్న కొత్త ప్రయత్నం విజయవంతమైతే హిండెన్‌బర్గ్ షాక్ తర్వాత గ్రూప్ యధావిధిగా తిరిగి వ్యాపారంలోకి రావడానికి ఇది బలమైన సంకేతంగా నిలవనుంది. అయితే షాకింగ్ రిపోర్ట్ వల్ల అదానీ కంపెనీల విలువ ఏకంగా 150 బిలియన్ డాలర్ల మేర పతనమైంది. అయితే ఇప్పుడు కేసును సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల బృందం దర్యాప్తు చేస్తోంది. అదే సమయంలో అదానీ గ్రూప్‌కు సంబంధించిన కేసు దర్యాప్తు నివేదికను కూడా ఆగస్టులో సెబి సుప్రీంకోర్టుకు అందచేయనుంది.

## రికార్డుస్థాయిలో వేర్ హౌస్ డిమాండ్

**న్యూఢిల్లీ, జూన్ 14:** దేశంలో లాజిస్టిక్స్, రిటైల్ రంగాల నుంచి గోదాములకు డిమాండ్ భారీగా పెరుగుతోంది. ఫలితంగా గడచిన ఆర్థిక సంవత్సరంలో ఎనిమిది ప్రధాన పట్టణాల్లో రికార్డుస్థాయిలో గోదాముల లీజు పరిమాణం 51.32 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైనట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఎనిమిది పట్టణాలకు గాను ఏడు పట్టణాల్లో గోదాముల అద్దె 3-8శాతం మధ్య పెరిగింది. తయారీ/అసెంబ్లింగ్ కోసం పారిశ్రామిక రంగం నుంచి కూడా గిడ్డంగులకు డిమాండ్‌ను పెంచుతోంది. ఈ నివేదిక ప్రకారం 2022-23లో గోదాముల మొత్తం లీజు పరిమాణం 5,13,24,201 మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. 2021-22లో ఇది 5,12,94,933 చదరపు అడుగులుగానే ఉండడం విశేషం. ప్రధానంగా ముంబై, బెంగళూరు, కోల్‌కతాలో గోదాముల లీజు డిమాండ్ పెరగ్గా, హైదరాబాద్, ఢిల్లీ ఎన్‌సిఆర్, పుణె, చెన్నై, అహ్మదాబాద్ మార్కెట్లలో తగ్గింది. హైదరాబాద్‌లో గోదాముల లీజు పరిమాణం 2022-23లో 7శాతం తగ్గి 5.1 మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. బెంగళూరులో అత్యధికంగా 25శాతం మేర లీజు పరిమాణం పెరిగింది. 7.4 మిలియణ్ చదరపు అడుగులకు చేరింది. ఆ తర్వాత కోల్‌కతాలో 18శాతం పెరిగి 5.1మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో 5శాతం తగ్గి 8.6 మిలియన్ చదరపు అడుగులుగా, పుణెలో 2శాతం తక్కువగా 74మిలియన్ చదరపు అడుగులుగా, చెన్నైలో 11శాతం క్షీణించి 4.5మిలియన్ చదరపు అడుగులుగా, అహ్మదాబాద్‌లో 29శాతం పడిపోయి 3.8మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. అత్యధికంగా లాజిస్టిక్స్ రంగం 39శాతం లీజుకు తీసుకుంది. రిటైల్ రంగం వాటా 13శాతంగా ఉంటే, తయారీ, ఇతర రంగాల వాటా 30శాతంగా ఉంది. ఇ-కామర్స్ సంస్థల వేర్‌హౌసింగ్ లీజు పరిమాణం గత ఆర్థిక సంవత్సరంలో తగ్గింది. కరోనా సంక్షోభ సమయంలో ఎక్కువ సామర్థ్యాలను నిర్మించడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. 2021-22లో గోదాముల్లో ఇ-కామర్స్ రంగం లీజు వాటా 23శాతంగా ఉంటే, 2022-23లో 7శాతానికి పరిమితమైంది.

## ఐపిఒకు ఆస్క్ ఆటోమోటివ్

**న్యూఢిల్లీ, జూన్ 14:** బ్రేక్-షూ, అడ్వాన్స్‌డ్ బ్రేకింగ్ సిస్టమ్స్ తయారీ సంస్థ ఆస్క్ ఆటోమోటివ్, పబ్లిక్ ఇష్యూ ద్వారా నిధులను సమీకరించనుంది. దీనికి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా పత్రాలను సమర్పించింది. వీటి ప్రకారం ఈ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ విధానంలో ఉండనుంది. ప్రమోటర్లు కుల్‌దీప్ సింగ్ రాఠీ, విజయ్ రాఠీ 2,95,71,390 షేర్లను విక్రయించనున్నారు. ప్రస్తుతం కుల్‌దీప్‌నకు 41.33 శాతం, విజయ్‌కి 32.3 శాతం వాటాలున్నాయి. ఇష్యూ పూర్తిగా ఒఎఫ్‌ఎస్ విధానంలోనే ఉంటుంది కాబట్టి ఐపిఒ నిధులన్నీ ప్రమోటర్లకే లభించనున్నాయి. కంపెనీకి చెందవు. ఆస్క్ ఆటోమోటివ్‌కి టివిఎస్ మోటార్ కంపెనీ, హీరోమోటోకార్ప్, గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ, బజాజ్ ఆటో వంటివి క్లయింట్లుగా ఉన్నాయి. 2022 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ వాటా దాదాపు 50శాతంగా నమోదైంది. గురుగావ్‌కు చెందిన ఆస్క్ ఆటోమోటివ్ 2022 ఆర్థిక సంవత్సరంలో సుమారు 50 శాతం మార్కెట్ వాటాతో భారత దేశంలో ద్విచక్ర వాహనాల కోసం బ్రేక్-షూ, అధునాతన బ్రేకింగ్ సిస్టమ్‌ల అతిపెద్ద తయారీదారులలో ఒకటిగా ఉంది.




## వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయం వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, తర్వాత కోలుకున్నప్పటికీ స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 85 పాయింట్లు పెరిగి 63,228 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 39.70 పాయింట్లు పెరిగి 18,755.90 పాయింట్ల వద్ద నిలిచింది. టాటాస్టీల్, టాటామోటార్స్, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్‌సిమెంట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.10గా ఉంది.




## తగ్గిన టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, జూన్ 14:** కొన్ని నెలలుగా భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను, ప్రభుత్వాలను ద్రవ్యోల్బణం ఆందోళనకు గురిచేస్తోంది. దీనిని అదుపుచేసేందుకు సెంట్రల్ బ్యాంకులు విపరీతంగా వడ్డీరేట్లను పెంచాయి. సెంట్రల్ బ్యాంకుల కఠిన మానిటరీ చర్యలు ప్రస్తుతం ఫలితాలను ఇస్తున్నట్లు కనిపిస్తోంది. తాజాగా మే 2023కు సంబంధించిన టోకు ధరల సూచి ఆధారిత ద్రవ్యోల్బణం (డబ్ల్యూపిఐ) 3.48 శాతం తగ్గిందని వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇది ఏప్రిల్ నెలలో స్వల్పంగా 0.98శాతం మాత్రమే తగ్గింది. మే 2023లో ద్రవ్యోల్బణం రేటు తగ్గుదలకు ప్రధానంగా ఖనిజ నూనెలు, ప్రాథమిక లోహాలు, ఆహార ఉత్పత్తులు, వస్త్రాలు, ఆహారేతర వస్తువులు, ముడి పెట్రోలియం, సహజ వాయువు, రసాయన అండ్ రసాయన ఉత్పత్తుల ధరలు తగ్గడం ద్రవ్యోల్బణం రేటు తగ్గుదలకు కారణమని ప్రభుత్వంపేర్కొంది. మే నెలలో ఆహార సూచి ద్రవ్యోల్బణం 1.59 శాతం తగ్గింది. మే నెలలో ఇంధనం అండ్ విద్యుత్ ద్రవ్యోల్బణం 9.17 శాతం తగ్గగా, డబ్ల్యూపిఐలో ప్రధాన భాగాన్ని కలిగి ఉన్న ఉత్పాదక ఉత్పత్తుల ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 2.42శాతం క్షీణతకు వ్యతిరేకంగా 2.97శాతం క్షీణించింది. దేశంలో రిటైల్ (సిపిఐ) ద్రవ్యోల్బణం కూడా మే నెలలో మరింతగా తగ్గుముఖం పట్టి గత నెలలో 4.7శాతం నుంచి రెండేళ్ల కనిష్టానికి 4.25శాతానికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంకు కూడా 2024 ద్రవ్యోల్బణం అంచనాను తగ్గించింది. సిపిఐ ఆధారిత ద్రవ్యోల్బణం వరుసగా మూడు త్రైమాసికాల్లో 2-6శాతం మధ్య పరిమితిలో ఉంది.



## డాయిష్ బ్యాంకు పెట్టుబడి విధానాలపై నిరసన..

**వాషింగ్టన్, జూన్ 14:** డాయిష్ బ్యాంకు, దాని అనుబంధ సంస్థ డిడబ్ల్యూఎస్ పెట్టుబడి విధానాలపై పర్యావరణ ఉద్యమకారులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఫ్రాంక్‌ఫర్ట్‌లోని ఆ బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్దకు ఉద్యమకారులు చేరి నిరసన తెలిపారు. పర్యావరణ వ్యతిరేక పెట్టుబడి విధానాలపై వారు ఆందోళన వ్యక్తంచేశారు. డాయిష్ బ్యాంకు పెట్టుబడిదారుల వార్షిక సమావేశానికి మరో 24 గంటల సమయం ఉండగా ఈ ఆందోళనలు మొదలు కావడం విశేషం. నిరసనకారులు 'ఫోర్స్ డిడబ్ల్యూఎస్, ప్రొటెక్ట్ ది క్లైమెట్' అనే బ్యానర్లను ప్రదర్శించారు. ఈ బ్యాంకు ట్విన్ ఆఫీస్ టవర్లపై ఉదయానికి ఈ నినాదాలతో ఓ బ్యానర్ వెలిసింది. దీంతో భారీ ఎత్తున పోలీసు బలగాలను ఆ బ్యాంకు వద్దకు తరలించారు. గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్స్ విషయంలో బ్యాంకు పెట్టుబడిదారులను తప్పుదోవ పట్టిస్తోందని ఆందోళన వ్యక్తమవుతోంది. డాయిష్ బ్యాంకు దీనిపై స్పందిస్తూ సుస్థిరత, పర్యావరణ పరిరక్షణ తమ వ్యూహాత్మక ప్రాధాన్యత అని పేర్కొంది. అంతేకాకుండా డిడబ్ల్యూఎస్ స్థిరత్వ విధానాలు, ప్రమాణాలకు తాము మద్దతు తెలుపుతామని వెల్లడించింది. సంస్థ ఎటువంటి పర్యావరణ సంరక్షణను




నిర్వహించకపోయినా, చేసినట్లు చూపడంతో గతేడాది డిడబ్ల్యూఎస్ సిఇఒ రాజీనామా చేయాల్సి వచ్చింది. దీనికి సంబంధించిన దర్యాప్తునకు సహకరిస్తామని కొత్త సిఇఒ స్టెఫాన్ హూప్స్ నేడు జరగబోయే షేర్ హోల్డర్స్ సమావేశంలో వెల్లడించే అవకాశం ఉంది. మరోవైపు పర్యావరణ ఉద్యమకారులు మాత్రం శాంతించే పరిస్థితి లేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.